
ఆంధ్ర సచిత్ర వారపత్రిక



11-5-79
75 పైసలు


మరుగుజ్జులు మహాకాయులు...!
పద్నాలుగేళ్ల అమ్మాయి అనుకోకుండా పదిగజాల ఎత్తున్న అంగారక గ్రహవాసుల్నీ, ఆరంగుళాల ఎత్తే ఉన్న లిల్లిపుట్ జాతీయుల వారసుల్నీ చూస్తే...వారి మధ్య మసులుకోవలసి వస్తే...ఏం జరుగుతుంది
అంతర్జాతీయ బాలల సంవత్సరానికి ప్రత్యేక కానుకగా 'చతుర' మే నెల సంచికలో ప్రచురిస్తున్న ఫాంటసీ నవల 'హంస ద్వీపం' మిమ్మల్ని అద్భుతావహంగా ఉండే ఊహా ప్రపంచంలో విహరింపజేస్తుంది.
132 పేజీల పత్రికలో నెల నెలా ఒక సమగ్ర నవలతోపాటు 'చతుర మినీ కతలు' అద్భుతమైన 'చతుర ప్రపంచం' ఫొటో ఫీచర్లు అందజేస్తోంది చతుర రంగుల ఆఫ్‌సెట్ ముద్రణలో అత్యంతాకర్షణీయంగా వెలువడే 'చతుర' కేవలం 125 పైసలకే అందరికీ అందుబాటులో ఉంది.
చతుర
ప్రతి నెలా 1వ తేదీకి వెలువడే నవనవలా వేదిక



కొత్తది
నల్లది
శక్తిగలది సూపర్
అమోఘమైన
టాప్-సీల్-వాడని
శక్తికి రుజువు.
'అందరికన్న
నేనే గొప్ప'!
NIPPO
SUPER
Leak Proof
National
An INDO NATIONAL
MADE IN INDIA
కొత్త
నిప్పో
సూపర్ బ్యాటరీ
20% అధిక శక్తి
అయినప్పటికీ, మార్కెట్‌లో పేరెన్నికగన్న
బ్రాండు బ్యాటరీల ధరలోనే దొరుకుతుంది.
తీవ్రమైన వాతావరణ పరిస్థితుల్లో గూడా
లీక్ కాకుండా, తడి తగిలినా పాడవకుండా,
వుండేందుకు గాను లోహపు కవచం.
ఎలక్ట్రానిక్ యంత్రంతో, ఫ్యాక్టరీనుంచి
బయటకు వచ్చే ముందే పరీక్షించబడినది.
మీ టేప్ రికార్డర్, రికార్డ్ ప్లేయర్,
మల్టీ బ్యాండ్ ట్రాన్సిస్టర్ కోసం.
National
సాంకేతిక నైపుణ్యం, జపాన్ దేశపు నేషనల్ వారిది.
నిర్మాత : ఇండో నేషనల్.
everest/78/INL/25



ఆంధ్ర సచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
[1938–1972]
శుక్రవారం 11-5-'79
సిద్ధార్థి నామ సం. వైశాఖ శు చతుర్దశి
సంపుటము 72, సంచిక 35

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*

పోస్టులో ఏడాది చందా రు. 41-60
ఆరు మాసాల చందా రు. 20-80
విడి ప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

బ్రూ-కమ్మని రుచికి, సువాసనకి మొదటి రకము

దక్షిణ-భారత దేశంలోని కాఫీ అభిమానులను అడగండి. మీ పొరుగు వారిని అడగండి.



సుశీలా రవీంద్రనాథ్, ఇల్లాలు.
మా కుటుంబం బ్రూ కు అలవాటుపడింది. అందుకే గాక నా బడ్జెట్ కు కూడా సహకరిస్తుంది



విజయ కుమార్ రావు, క్రికెట్ ఆటగాడు.
గ్రౌండు కాఫీ సువాసనను మరేదీ ఎదిరించ లేదు, అందుకే బ్రూను కోరుకుంటాను.



శ్రీ మరియు శ్రీమతి హరిశంకర్,
నూతన దంపతులు. మేము ఇష్టపడేది సారమైన కాఫీ అయితేనే — బ్రూ అనుకూలమైనది కూడా.



శ్రీ. కృష్ణమూర్తి, ప్రిన్సిపాల్.
దబరాలో పొగలుకక్కే రుచికరమైన, సారవంతమైన కాఫీనే ఇష్టపడతాను.



బ్రూ—దాని వెల ఎంతో ఆకర్షణీయమైనది
ఏ కాఫీ అభిమానిని అయినా అడగండి

ఉత్తరాలు

ముఖచిత్రం

"స్నిగ్ధసుకుమారి శ్రీదేవి ముఖచిత్రంతో 20–4 79వ తేదీ ఆంధ్రసచిత్రవారపత్రిక చూడముచ్చటగా ఉండినది

డి వెంకటరామారెడ్డి, (సి కె పల్లి)

* * *

ది. 27–4–79 వ తేదీ సంచికపై వో "ముగ్ధమోహన సౌందర్యలావణ్యతిలక చూడామణి గా భాసిల్లిన నటి "దీప" చిత్రం, హృదయాలలో హత్తుకుపోయి, పత్రికకే ఎనలేని శోభను చేకూర్చింది

బచ్చు వీర్రాజు, రాజమండ్రి

సీరియల్

20 4 79 తేది శ్రీదేవి ముఖచిత్రంతో వెలువడిన పత్రిక చూడముచ్చటగా నుండి మా మనస్సులకు ఆనందము కల్గించినది

"కోటిగాడు" సీరియల్ ముగింపు చాలా బాగున్నది. సీరియల్ అయిపోయిందా అనిపించింది 'ప్రెసిడెంటుగారి అబ్బాయి' కథ చాలా ఇంటరెస్టింగ్‌గా ఉన్నది ఉన్న రెండుకథలు ఆణిముత్యాలలాగా ఉన్నాయి

యు యు ఉరుకుందు, యు యు ఆనందబాబు, యు యు తిప్పణ్ణ (కర్నూలు)

* * *

20–4–79వ తేదీ మీ (మా) ఆంధ్రసచిత్ర వారపత్రికపై శ్రీదేవి ముఖచిత్రం అప్పుడప్పుడే వికసించిన గులాబిపువ్వులా వుంది.

'కోటిగాడు సీరియల్ ముగింపు అసంతృప్తిగా వుంది

వై ప్రేమలత, వై లావణ్యలత, వై అన్నపూర్ణాదేవి, (పెండేకల్)

* * *

"కోటిగాడు" సీరియల్ చాల ఆసక్తికరంగా సాగి చివరికి ముగింపు మేమూహించిన విధంగానే ఉన్నది

దామెర్ల లలితాకుమారి (నెల్లూరు)

* * *

20–4–79 రాజకీయాలకు అద్దం పడతుంది. కోటిగాడు సీరియల్ ముగింపు నాకు బాగా నచ్చింది

జి నర్సయ్య, (నవీపేట)

కథలు

'దీప ముఖచిత్రంతో మాముందు వికసించిన ఆంధ్రసచిత్రవారపత్రిక వానా మన పల్లి ఇట్టే లాగేసిందంటే నమ్మండి!

సీరియల్స్ ఎంతో ఉత్తేజకరంగా ముందుకు సాగిపోతున్నాయి

ఈవారం మీరు ప్రచురించిన కథల ఎంతో ఇంటరెస్టింగ్‌గా ఉన్నాయి

సామెతల కథలు

రామబాణం

శ్రీరామ చంద్రుడు, తన పినతల్లి కైకేయికి, తన తండ్రి దశరథమహారాజా యిచ్చిన మాటను నిలబెట టానికి, సీతా, లక్ష్మణులతో అరణ్యవాసానికెళ్లాడు. అరణ్యాలలో, పర్ణశాలలో, నాథదుస్తులతో కందమూలఫలాలను తింటూ మందాకినీ తీరమున నివసిస్తున్నారు

కాకాసురుడనే రాక్షసుడు, సీతాదేవి అందచందాలకు ముగ్ధుడై, ఆమెని మోహించాడు. మోహావేశంలో కాకిరూపంలోవచ్చి, నిద్రిస్తున్న సీతాదేవి పమిటను తొలగించి స్తనాలను గోళ్ళతో గీకుతుండగా, అది చూసిన రాముడు గడ్డిపరకను మంత్రించి కాకాసురునిపై వేసాడు. (కొందరు బాణంతో కొట్టాడంటారు)

అది తెల్సిన కాకాసురుడు, తనకి చావు తప్పదని, బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల వద్దకు పరుగెత్తాడు వాళ్ళు, తామేమీ చేయలేమనీ, శ్రీరామచంద్రుని పాదాలపైనే పడమనీ సలహాయిచ్చారు.

కాకాసురుడు, వెళ్ళి శ్రీరామచంద్రుని పాదాలపై బడి, తప్పుని మన్నించి, తనను క్షమించి, రక్షించమని ప్రార్థించాడు. శరణాగత రక్షకుడైన శ్రీరామచంద్రుడు, అతడ్ని క్షమించాడు కాని, తన భాణం[రామభాణం]. తిరుగులేనిదీ, అమోఘమైనదీ కాబట్టి, ఏదొక అంగమైనా యిచ్చేవరకూ దానిబలం ఆగదని చెప్పాడు. అప్పుడు కాకాసురుడు, తన నేత్రాన్ని యిచ్చాడు. ఆ తిరుగులేని రామభాణంపై వచ్చినదే ఈ పలుకుబడి. తిరుగులేనిదని చెప్పటానికి మనం దాన్ని ఉపయోగిస్తుంటాం: నీ మాట రామ భాణంలాంటిదిరా, అంటుంటం మనం వింటూనే ఉంటాం

- పద్మావతీ గంగాధర్.


ప్రతీవారం జి. వి. జి. పేజీలో మాకు తెలియని సినిమా విషయాలు ఎన్నో తెలుసుకొంటున్నాము

కార్టూన్స్ మరీ తగ్గించేస్తున్నారు.

కొండూతాపురం ఉపేందర రెడ్డి, పొట్లు శ్రీనివాస రావు, జె. రాజేశ్వరి, సావిత్రి (జనగాన్)

'కడిగిన ముత్యమా! రాపడని వజ్రమా!' అన్నట్లు 27–4–79 నాటి ఆంధ్ర వారపత్రికను ఎటి దీపమంచి చిత్రంతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది మాకందించిన సంపాదకులకు కృతజ్ఞతలు "రోగి —భోగి" కథ చాలా బాగుంది

కృష్ణలీల, వై. చంద్రశేఖరన్, రవి(విజ్ఞాన్)



సీరియల్

ఇది ఒక పాంధశాల

కోమల

అంతవరకు నిర్మలంగా ఉన్న ఆకాశం అకస్మాత్తుగా మేఘావృతమై వాన మొదలయింది.

బజారుకి వెళ్ళివస్తున్న సంధ్య, దగ్గర్లో నున్న ఓ యింటి చూరు క్రిందికి పరుగెత్తింది.

చూస్తూండగానే వాన పెద్దదయింది. చూరు క్రింద నున్న సంధ్య ఎంతగా ఒదిగి నిల్చున్నా తడిసిపోతున్నది

ఒక్క రిక్షా కాని, ఆటో కాని కనబడటంలేదు

చల్లటి గాలి రివ్వున వీస్తున్నది తడి ఒంటికి తగిలినప్పుడల్లా సన్నగా వణుకు వస్తున్నది.

హఠాత్తుగా వెనకాల తలుపు తెరుచుకుంది "లోపలికి రండి తడిసిపోతున్నారు" మర్యాదగా అన్నారెవరో

లోపలికి అడుగు పెట్టింది సంధ్య అదొక బ్రహ్మచారుల గది అని తెలుస్తూనే ఉంది. రెండు కుర్చీలు, ఓ బల్ల, ఓ మంచం, అడ్డదిడ్డంగా పడిఉన్న పుస్తకాలు చూస్తూ నిల్చుంది

"అరె, మీరా!" ఉలిక్కిపడి ప్రక్కకు చూసింది.

"మీరా!" ఆశ్చర్యంగా అంది.

"వ్హాట్ యె ప్లెజంట్ సర్‌ప్రైజ్" ముఖం విప్పారింది విజయ కుమార్‌కి. 'కూర్చోండి"

"ఫర్వాదు వాన తగ్గగానే వెళిపోతాను" ఇబ్బందిగా అంది.

"అంతవరకూ కూర్చోండి...ప్లీజ్"

సంధ్య కూర్చోగానే అలమారలోనించి ఓ ప్లేటు తీసి, దాంట్లో బిస్కెట్లు క్రుమ్మరించి ఆమె ముందు పెట్టాడు "కాదనకూడదు, తీసుకోవాలి" గాసులో మంచినీళ్ళు తెచ్చాడు "వాన కాస్త తగ్గితే టీ తీసుకు వస్తాను" అన్నాడు ఫ్లాస్క్ ప్రక్కన పెడుతూ.

(గత సంచిక తరువాయి)

సంధ్యకి నవ్వొచ్చింది. "ఏమిటండీ ఈ హడావిడి, నేనేదో గెస్ట్ అయినట్లు?"

"ఇంతకు మించిన అపురూపమైన గెస్ట్ నాకెవరూ లేరు." సడెన్‌గా సీరియస్‌గా అయిపోయి అన్నాడు.

అతని ఉద్దేశ్యం ఏమిటా అన్నట్లు సూటిగా చూసింది సంధ్య.

అతను కిటికీలోనుంచి వానను చూస్తున్నాడు.

ప్లేట్లోని బిస్కెట్ చిన్నగా కొరుకుతూ కూర్చుంది.

ఉన్నట్టుండి వెనక్కి తిరిగి అన్నాడు. "సంధ్యా, మనమేం పసిపిల్లలం కాము. ఫ్రాంకుగా మాట్లాడుకుందాం! నేను మీకు నచ్చలేదా? లేక మీ పేరెంట్స్‌కి నచ్చలేదా? లేక మీ అక్కకు చేయకుండా మీకు పెళ్ళేమిటనుకొని విరమించుకున్నారా? అసలు సంగతేమిటో చెప్పండి!"

సంధ్య సహజ స్వభావమైన బెరుకుతో మాట్లాడలేక పోయింది.

"అలా మవునంగా కూర్చొని తప్పించుకుందామనుకోవద్దు నాకు జవాబు కావాలి!" గొంతు హార్ష్‌గా వుంది.

సంధ్యకు భయంతో కళ్ళలో నీళ్ళు తిరిగాయి. ఏమిటతని ఉద్దేశ్యం?

జరిగినకథ. అక్క నిర్మల, బావ రవిల సంరక్షణలో ఉంటున్న సంధ్యకు 'అట్కా'లో ఉద్యోగం రాగా విజయ్‌కి తనకు జరిగిన వివాహ పూర్వాపరాలు గుర్తుకు వస్తాయి.

ఆమెనే చూస్తున్న అతను చటుక్కున దగ్గిరకు వచ్చి ఎదురుగా ఉన్న కుర్చీలో కూర్చున్నాడు.

"సంధ్యా, ఏడుస్తున్నా వెందుకు?" విస్మయంగా అడిగాడు.

"... ... ..."

"నేనంటే నీకు ఇష్టం లేకపోతే పోనీలె. ప్లీజ్, ఏడవకు" మృదువుగా అన్నాడు. "గట్టిగా అడిగానని కోపం వచ్చిందా? నీకు తెలీదు సంధ్యా, నీ ఆలోచనలతో నేన పిచ్చివాడి నవుతున్నాను అనుకోకుండా నీవు కనిపించేసరికి ఏం మాట్లాడాలో, ఎలా మాట్లాడాలో కూడా మరిచి పోయాను... ప్లీజ్, ఊరుకో."

తనకు యెందుకు ఏడ పొస్తున్నదో కూడా అర్థం కాలేదు సంధ్యకి అర్థమయిందల్లా ఒక్కటే— అతను బాధపడుతున్నాడు! అందులోనూ తన మూలంగా!

"అయామ్ సారీ.." కళ్ళు తుడుచుకుంటూ మెల్లిగా అంది. "ఏమిటో ఏడ్చేను చిన్నపిల్లలాగా" సిగ్గుపడుతూ అంది

"నువ్వు చిన్నపిల్లవే సంధ్యా! నా కళ్ళకు పసిపాపలా కన్పిస్తావు" ఆప్యాయంగా అన్నాడు. "నాకేమని పిస్తుందో తెలుసా? నిన్ను దగ్గరకు తీసుకొని లాలిస్తూ పెట్ చేయాలనిపిస్తుంది ... నువ్వు నాకు కావాలి సంధ్యా! ఏమిటీ నీ అభ్యంతరం?"

సంధ్య ఏమీ మాట్లాడలేదు.

"మరెవరినైనా ప్రేమించావా?" అడగలేక అడుగుతున్నట్లు ఉంది స్వరం.

గబగబా తల అడ్డంగా త్రిప్పింది సంధ్య

"చూడు, సంధ్యా", ఆమె చేతిని తన చేతిలోకి తీసుకొని వివరిస్తున్నట్లు అన్నాడు "మీ అక్కయ్య పెళ్ళి కాకుండా మన పెళ్ళి చేయటం మీ పెద్దలకు ఇష్టం లేకపోతే నేనర్థం చేసుకోగలను. మనం జస్ట్ ప్రధానం చేసుకుందాం. మీ అక్కయ్యది కుదిరాకే, పెళ్ళి చేసుకుందాం... కాని యిప్పటికయినా మనం పెళ్ళి చేసుకోవాలి! అదే నా కోరిక."

తల దించుకొని అతని చేతిలోని తన చేతిని చూస్తూ ఉండిపోయింది.

"నేనంటే నీకు యిష్టమేనా? సిగ్గుపడకు మరి"

"... ..."

"నువ్వు యిష్టం లేదన్నా నేనేమనుకోను. ఫ్రాంక్‌గా చెప్పేయి. ప్లీజ్!"

అప్పటికీ మాటాడలేదు సంధ్య.

"సరే నా అదృష్టం ఇంతేకాబోలు!" ఆమె చేతిని వదిలేసి నిరాశగా నిట్టూరుస్తూ లేచాడు.

"వాన తగ్గినట్టున్నది ... 'టీ' తీసుకు వస్తాను" చెప్పులు వేసుకుంటూ అన్నాడు.

"ఒద్దొద్దు. నేను వెళ్ళిపోతాను" కంగారుగా లేచి నిల్చుంది.

పోతున్న ఆటోని కేకేసి పిలిచాడతను. ప్చ్, మెరుపులాగా వచ్చి వెళ్ళిపోతున్నది! అనుకున్నాడు.

ఆటోలోకి ఎక్కుతూ చటుక్కున తలెత్తి అతనివైపు చూసింది. అరక్షణం ఇద్దరి కళ్ళు కలిశాయి. అంతలోనే మొహం తిప్పేసుకుంటూ "మీరు ... నాకిష్టమే" అనేసి లోపల కూర్చుంది.

తన చెవులను తానే నమ్మలేనట్టు విభ్రాంతుడైపోయాడతను. ఆటో కదలబోయేప్పుడు "ఉండండి!" అని హడావిడిగా గదికి తాళం పెట్టేసి ఆటో ఎక్కి ఆమె ప్రక్కనే కూర్చున్నాడు. "మళ్ళీ చెప్పు సంధ్యా!"

తడిసిన రోడ్డు పైన ఆటో నింపాదిగా వెళ్తున్నది.

"మీరెక్కడికి?" అంది సంధ్య

"నీతోపాటే నేనూ" అన్నాడు విజయ్.

"నీకు నేనూ, నాకు నువ్వు నచ్చితే, మన పెళ్ళి ఎందుకు జరుగకూడదు?" నిలదీశాడు.

"జరగకూడదని నేనన్నానా?" ఎదురు ప్రశ్నించింది.

"అయితే ఈ ఆటోలోనే తిన్నగా రిజిస్ట్రార్ ఆఫీసుకి పోదాం రా. అప్లికేషను పడేసి వద్దాం."

"ఇంత రాత్రివేళ రిజిస్ట్రార్ ఆఫీసు తెరిచి ఉంటుందా?" నవ్వుకుంటూ అడిగింది.

"అవును సుమా! రేపు వెళ్దాం."

"లేడికి లేచిందే పరుగట. ఆ తొందర ఏమిటి? మా పెద్దవాళ్ళకి ఇష్టం లేదు... మీ పెద్ద వాళ్ళు నన్ను చూడనయినా లేదు..."

"పెళ్ళి చేసుకునేది నువ్వూ, నేనూ. మనం యిష్టపడ్డాం—"

ఆటో అంతలోనే సంధ్య యింటిముందు ఆగింది.

"నువ్వు వెళ్ళిపోతున్నావా? మనం చాలా మాట్లాడుకోవాలి" నిరాశగా అన్నాడు దిగి వెళ్ళిపోతున్న సంధ్యతో.

"రేపు సాయంకాలం రండి... ఇప్పుడు కాదు... గుడ్ నైట్!"

ఆ రాత్రికి తీరికగా నిర్మలతో మాట్లాడింది సంధ్య విజయ్‌కు, తనకు ఒకరిపట్ల ఒకరికి కల అనురాగం వివరించింది. 'అమ్మా, నాన్నలను ఒప్పించటం ఎట్లా?' అన్న సమస్యను అక్కముందు ఉంచింది.

"ఎంత పెద్దదానివయ్యావే!" ఆశ్చర్యం ప్రకటించింది నిర్మల "నాకు పెళ్ళి చేసుకోవాలని కోరిక లేదు కానీ, నీ పెళ్ళికి అడ్డుగా నిలవను సంధ్యా! అన్నీ నేను చూసుకుంటానుగా—నీవేం దిగులు పడకు" అంది.

నిశ్చింతగా నిద్రపోయింది సంధ్య.

నిర్మల తల్లిదండ్రులతో వింతగా వాదించినా ప్రయోజనం లేకపోయింది

"ఇప్పుడు సంధ్య పెళ్ళికేం తొందర? నీది కానివ్వు ముందర" — ఒకటే మాట పట్టింది.

"నా కూతుళ్ళిద్దరూ చక్కనివాళ్ళు ... చక్కని అల్లుళ్ళని తీసుకురావాలి ... ఇతను కాదులే నిర్మలా"— అన్నారు నాన్న.

"సంధ్యకి ఇష్టమయింది నాన్నా! ఆ పాయింటు అర్థం చేసుకోరేం?"

"చిన్నపిల్ల, దానికి తెలీదు. అసలే నోట్లో నాలుక లేదు... ఎవరిని చూపించినా ఇష్టమే అంటుంది." నచ్చేవారు కాని అర్థం చేసుకోలేదు.

కాని ఆ 'నోట్లో నాలుకలేని పిల్ల'ను



విజయ్, అతని ప్రేమ వింతగా కదిలించాయంటే— పెంచి పెద్దచేసిన తల్లితండ్రుల కంటే మిన్నగా విజయ్ కావాలనిపించింది ఆమె మనస్సు.

'అమ్మా, నాన్నా మించి నా మంచికోరేవారెవరుంటారు?' అనే భావంతో తల్లి తండ్రులను ఎప్పుడూ ఎదిరించని సంధ్య, 'వాళ్ళకంటే నాకే ఎక్కువ తెలుసు' అనుకో సాగింది విజయ్ విషయంలో.

ఆమె మనసులో ఎప్పుడూ విజయ్ రూపం.

ఆలోచనల్లో ఎప్పుడూ విజయ్ మాటలు.

ఆమె ఊహల్లో ఎప్పుడూ ఏవేవో రంగుల కలలు.

"నిర్మలా, మేమిద్దరం రిజిష్టర్డ్ మ్యారేజి చేసుకోవాలని డిసైడ్ చేసుకున్నామండీ! మీ పేరెంట్స్‌కి నేను నచ్చలేదు... మీ పేరెంట్స్ ద్వారా వస్తేకాని మా వాళ్ళు ఒప్పుకోరు... పెళ్ళి చేసేసుకుంటే అన్ని ప్రాబ్లమ్స్ సాల్వవుతాయి" అని విజయ్ అంటుంటే విస్మయంగా చూసింది నిర్మల.

"మా సంధ్య ఒప్పుకోదండీ! దానికసలు ధైర్యం లేదు."

"ధైర్యం లేనట్టు కనిపించే వాళ్ళకే ఎంతో ధైర్యం ఉంటుంది మేడమ్. తనే తొందర చేస్తోంది నిజానికి" కొంటెగా సంధ్యవేపు చూశాడు విజయ్.

"ఏంకాదు" మూతి ముడుచుకుంది సంధ్య.

"ఇకటే బతిమలాడుతుంటే పోనీకదా అని జాలిపడి ఒప్పుకున్నాను. అంతే!"

"అయితే ఒప్పుకున్నావన్న మాట— బ్రేవో!" అభినందించింది నిర్మల.

సరిగ్గా నెలకి రిజిస్ట్రార్ ఆఫీసుకి చేరుకున్నారు. ఉదయం 10 గంటలకల్లా సంధ్య, నిర్మల, మరోక స్నేహితురాలు అరుణ. అప్పటికే వెయిట్ చేస్తున్నాడు విజయ్ ఇద్దరు స్నేహితులతో.

గులాబిపూల వాయిల్ చీరలో సాదాగా ఉంది సంధ్య.

నేవీబ్లూ ప్యాంట్‌లో తెల్లని షర్ట్ టక్ చేసుకున్నాడు విజయ్. సంధ్యకు ఎదురు వచ్చి "ఇంత ఆలస్యమా?" అన్నాడు.

"ఇంకా పెళ్ళి కాలేదు.. అప్పుడే ఇంత అధార్టీయా?" అంది నిర్మల.

"అధార్టీ కాదండీ బాబూ, రారేమోనని

ఇది ఒక పాంథశాల

భయపడుతున్నాను" అన్నాడు విజయ్ నవ్వుతూ

అక్కడి ఉద్యోగి రెండు కాగితాలు ఇచ్చి ఇద్దరినీ చదవమన్నాడు. తర్వాత సంతకాలు చేయమన్నాడు అప్పైన వచ్చిన వాళ్ళంతా కూడా సాక్షి సంతకాలు చేసారు.

"విష్‌యూ ఆల్, గుడ్‌లక్" అంటూ విజయ్‌తో కరచాలనం చేశాడా ఉద్యోగి.

అంతా ఏదేదో మాట్లాడి నిల్చున్నారు. సంధ్యకి అయోమయంగా ఉంది.

"అయిపోయిందా పెళ్ళి?" నిర్మల చెవిలో అంది.

గట్టిగా నవ్వేసింది నిర్మల. "ఇంకా నమ్మకం లేదా? ఇప్పుడు నీవు శ్రీమతివయినావు... ఎలా ఉంది ఫీలింగ్?"

"నవ్వకు!" కోపంగా నిర్మల చేయి గిల్లింది సంధ్య.

"ఏయ్, ఇది నా చేయి... మీ ఆయన చేయి అనుకున్నావా?!"

సిగ్గుతో ఎర్రబడింది సంధ్య ముఖం.

"అంతా మా యింటికి వెళ్దాం" అంటూ తను కొత్తగా తీసుకున్న యింటికి తీసుకు వెళ్ళాడు విజయ్

అందమైన మేడలో మూడు గదుల పోర్షన్ అది. తలుపు తీస్తూనే అడుగు పెట్టిన గది డ్రాయింగ్ రూమ్. దానికి ఒకవైపు బెడ్-రూం, మరోవైపు కిచెన్. ఆ గదిలో నాలుగు పేము కుర్చీలు, ఓ గుండ్రని బల్ల ఉన్నాయి. కిచెన్‌లో గ్యాస్ స్టౌ, కొద్ది సామాన్లు ఉన్నాయి. బెడ్-రూంలో తెల్లని దుప్పటిపరచిన పెద్ద బెడ్.

"ఈ సామానంతా ఎప్పుడు కొన్నారు?" ఆశ్చర్యంగా అడిగింది సంధ్య.

"నీవంటి భార్యని ఖాళీ యింటోకి ఎలా ఆహ్వానించను? అన్నీ హైర్ పర్చేజి మీద ఓ ఫ్రెండ్ ద్వారా కొన్నాను."

"నాకు చెప్పలేదేం?"

"సంధ్యా! అతన్ని సాధిస్తున్నావే అప్పుడే" నవ్వింది అరుణ.

"నిన్ను సర్‌ప్రైజ్ చేయాలనుకున్నాను సంధ్యా" ప్రేమగా చూస్తూ అన్నాడు విజయ్.

ఇంతలో హోటల్‌నుంచి కాఫీ, టిఫిన్లు తీసుకువచ్చాడు ఒక ఫ్రెండు.

కాస్సేపు కబుర్లు కూడా ఆరగించాక ఇక వెళ్తామంటూ లేచారు అంతా. సంధ్య కూడా లేచింది

"నువ్వెక్కడికి ?" అంది నిర్మల.

"నేను వచ్చేస్తా అమ్మా, నాన్న అడిగితే నువ్వేం చెప్తావు ?"అంది సంధ్య.

'నీకు బుద్ధిలేదే! ఇద్దరూ కలిసి సాయంకాలం రండి ఈలోగా నేనుకొద్దిగా చెప్పి ప్రిపేర్ చేస్తాను వాళ్ళని"

"నాకు భయమేస్తుంది అక్కా ?"

"అంతా అయిపోయాక ఇప్పుడు భయమేమిటి ?" చిన్నగా కసిరి అరణాని లాక్కొని వెళ్ళిపోయింది నిర్మల.

విజయ్ తలుపేసి వచ్చాడు.

"సంధ్యా!" పిలిచాడు చేతులు జాస్తూ. అప్రయత్నంగానే ఆ చేతుల్లో వాలిపోయింది సంధ్య

"సంధ్యా! నాకోసం నీవాళ్ళందరినీ కాదనుకొని వచ్చేశావు ఇది నేనెప్పుడూ మరచిపోను. నాకోసం దిగివచ్చిన దేవతవి నీవు. నిన్నెప్పుడూ నొప్పించను. ఎప్పుడయినా పొరపాటున నొప్పిస్తే ఈ రోజు చేస్తున్న ప్రామిస్‌ని గుర్తుచేయి... నా సంధ్యా! నేనెంతటి అదృష్టవంతుడిని" వళ్ళని కురులను పదే పదే ముద్దు పెట్టుకుంటూ అన్నాడు విజయ్.

"నేను మిమ్మల్నెప్పుడూ కాదనను విజయ్! మన ప్రేమ ఎప్పటికీ నిత్యనూతనంగానే ఉండాలి... మన దాంపత్యం ఎప్పటికీ మధురంగనే ఉండాలి..."

ఏవేవో వాగ్దానాలు! ఒకరి కోసమే మరొకరు బ్రతుకుతున్న అనుభూతి! ప్రపంచమంతా ఓ అందమైన, అద్భుతమైన ప్రదేశం! జీవితమంటే ఓ కమ్మని కల! మనస్సు పెళ్ళి రోజున ఉన్నంత తీయగా, హాయిగా మరెన్నడూ ఉండదేమో, ఎవరికయినా ?!

అమ్మ, నాన్నగారు బాధపడ్డారేమో కాని, కోపగించలేదు. నిర్మల మధ్యాహ్నమే జరిగినది చెప్పింది. సంధ్య విజయ్‌ని తీసుకొని సాయంత్రం వెళ్ళేసరికి సాదరంగానే ఆహ్వానం లభించింది. కాని తమ చిన్నారి కూతురు— తమ ముగ్ధ బాలిక— ఇలా ప్రవర్తించిందంటే వాళ్ళకు నమ్మశక్యంగా లేదు ఇంకా!

ఆ రాత్రే రైలెక్కి విజయ్ స్వంత ఊరు విజయవాడ వెళ్ళారు అతని తల్లితండ్రులు కోపగించుకున్నారు కాని బాధ పడలేదు. కులమత భేదాలేమీ లేవు, సాటి కుటుంబంలోని పిల్ల— మంచి సంబంధమే అనుకున్నారు కాని పెళ్ళి జరిగిన తీరే వాళ్ళకు నచ్చలేదు!

రెండు రోజులు అక్కడ గడిపాక తిరిగి హైదరాబాదు వచ్చేశారు.

"రేపటి నించి నాకు తిరిగి ఆఫీస్! నీకు కాలేజి" అన్నాడు విజయ్

సంధ్య పీటలు వాల్చి కంచాలు పెడుతున్నది. సమయం రాత్రి ఏడుగంటలు. తను మొదటిసారిగా వండి భర్తకు పెట్టటం అది!

ప్లేటులోని వేడి అన్నములో, బంగాళదుంపల వేపుడు కలుపుకొని తింటున్నాడు విజయ్

"బాగుందా ?" సందేహంగా అడిగింది.

"చాలా బాగుంది సంధ్యా! నీవు హోమ్ సైన్సు స్టూడెంట్‌వి కదా! నీకు వంట కూడా కాలేజిలో నేర్పిస్తారా ?"

"అవునండీ! కాలేజిలో నేర్చుకున్న ప్రకారమే చేశాను" అతనికి నచ్చినందుకు సంతోషిస్తూ మరిన్ని ముక్కలు వేసింది.

"నువ్వుకూడా తిను. అంతా నాకేవేస్తే ఎలా ?"

ముద్ద నోట్లో పెట్టుకుంది సంధ్య "ఉప్పు వేయనే లేదండీ !" అంది.

అప్పటికే అతను ఓపికగా కూరంతా తినేసి పులుసన్నం తింటున్నాడు.

"ఫర్వాలేదులే పులుసులో ఉప్పెక్కువయింది. రెండూ కడుపులో కలుసుకుంటాయి."

సంధ్య నవ్వేసింది.

భోజనాలయినాక షాపింగ్‌కి వెళ్దామన్నాడు విజయ్ "రేపు ఫస్టు కదా సంధ్యా! నాకు జీతం వస్తుంది. ఈలోగా ఉన్న డబ్బు ఖర్చు పెట్టేద్దాం" అన్నాడు.

"నేను మొదటి సారిగా నీకోసం కొనబోయే వస్తువు— అపురూపమైనది నువ్వు కోవాలి" అన్నాడు బజార్లో.

అలా విజయ్ ప్రక్కన నడుస్తుంటే సంధ్యకి కాస్త సిగ్గుగా, ఎంతో ఆనందంగా, మరెంతో సంభ్రమంగా అనిపిస్తున్నది.

"మంచి చీర కొంటాను !"

"ఊహుఁ"

"ఓ ఉంగరం కొనుక్కుంటావా ?"

"ఊహూఁ"

పుస్తకాల షాపులోకి నడిచింది. అడవి బాపిరాజుగారి నవలలు రెండు "గాన్ విత్ ది విండ్", 'క్రైమ్ అండ్ పనిష్‌మెంట్' తీసుకుంది. బయటకు నడుస్తూ ఉంటే కనిపించిన 'ఎంకిపాటలు' కూడా తీసుకుంది.

"బిల్ చెల్లించినాక ఇంకా డబ్బు మిగిలి పోయిందోయ్! ఏవేదయినా కొని పెట్టు నాకు" అంటూ పర్స్ భార్య చేతిలో పెట్టాడు విజయ్.

ఇద్దరూ ఫాన్సీ షాపుకి వెళ్ళారు. ఆఫ్టర్ షేవ్ బాటిల్ కొంటా నంది సంధ్య. "ఊహూఁ. అటు చూడు" అన్నాడు.

ఒక మూలగా ఉన్న ఎత్తయిన విగ్రహం గౌతమ బుద్ధునిది. రావిచెట్టు క్రింద ధ్యాన ముద్రలో ఉన్న ఆ తథాగతుని ముఖం చూస్తేనే 'పాపాలన్నీ కడుక్కు పోతాయా' అనిపించేటంతటి ప్రశాంతత, ప్రేమ ఉట్టి పడుతున్నాయి ఆ ముఖంలో. ఆ తెల్లని పాలరాతి బొమ్మను చూపిస్తూ "ధర ఎంత?" అని అడిగాడు విజయ్.

ఇది ఒక పాంథశాల

"అయిదు వందల రూపాయలు"

"వద్దులే సంధ్యా" అంటూ బయటకు నడిచాడు. పర్స్‌లో అంత డబ్బు లేదు మరి!

ఇంటికి వచ్చాక బెడ్‌మీద కూర్చొని కొన్న పుస్తకాలు తిరగేయ సాగింది సంధ్య.

"పుస్తకాలంటే నాకు ప్రాణం" అంది.

"నాకూ అంతే" అన్నాడు విజయ్. "కాని నేను ఫిక్షన్ అంతగా చదవను. నా ఆసక్తి ఎక్కువ ఫిలాసఫీలో."

"ఇంజనీర్‌కి సాహిత్యాభిలాష ఉండ వచ్చునేమో కాని, వేదాంతాభిలాష ఉండటం ఆశ్చర్యమే!"

"నిజం సంధ్యా" అలమార తీసి చూపించాడు. వివేకానందుడు, అరవిందుడు, పరమహంస, రసెల్ మొదలగు వారి రచనలు బారులు తీర్చియున్నాయి.

"ఎక్కడినించో వచ్చాం. ఎక్కడికో పోతున్నాం ఎందుకు? ఎక్కడికి? ఏమిటి? దీనికంతా అర్థమేమయినా ఉందా? కేవలం ఓ సెన్స్‌లెస్ గేమా? ఇటువంటి ప్రశ్నలు నన్ను సదా చుట్టుముడుతూనే ఉంటాయి. వాటికి సమాధానం దొరకు తుందేమోనని ప్రయత్నంలో ఓ భాగం ఈ పుస్తకపఠనం.

"గౌతమ బుద్ధుడికి ఇటువంటి ప్రశ్నలే ఎదురయ్యాయని చెప్తారు. అన్వేషణ కోసమేగా సంసారం త్యజించి వెళ్ళిపోయింది ఆయన!"

"నాకు ఫేవరెట్ ఫ్యారెక్టరు బుద్ధుడు. ఆయన గురించి చాలా బుక్కు చదివాను. ఇందాక ఆ బొమ్మ చూస్తుంటే ఏదో సందేశం దొరుకుతున్నట్లు అనిపించింది."

విజయ్ స్వరంలో మృదుత్వం, గాంభీర్యం రెండూ ఉన్నాయి. దిక్కట్లో కూర్చొని ఆ స్వరం వింటూ అతని మాటలు అర్థం చేసుకుంటుంటే ఏదో క్రొత్త వెలుగు కనిపించినట్లు అయింది సంధ్యకి.

3


రోజులు సరదాగా గడిచిపోతున్నాయి. ప్రొద్దున్నలేచి వంట చేస్తుంది సంధ్య. తొమ్మిదిన్నర కల్లా భోజనాలు చేసేసి సంధ్య కాలేజికీ, విజయ్ ఆఫీసుకి వెళ్ళి

నాన్నారి కారు నేనే రిపేర్ చేసేశా



టింకూ లాంటి బాబు మీకూ వుంటే
రీగల్ **కావలసిందేమరి! ఇండియాలో అత్యధిక శక్తి గల డిటర్జెంట్ బట్టల సబ్బు.**

టింకూ లాంటి పిల్లలు ఉంటే బట్టలు ఉతికే పని అధికం. అందుకు 'రీగల్' మాత్రమే సరయిన డిటర్జెంట్ సబ్బు. 'రీగల్'కుగల అధిక తెల్లదనాన్నిచ్చే శక్తి ఎంతటి మురికినైనా తొలగించి, మీ బట్టలను తళతళలాడే తెలుపుతోను, వెలుగుతోను మెరిసేలా చేస్తుంది. లోనికి చొచ్చుకొనిపోయి మురికిని తరిమివేయగల-శక్తివంతమైన-నురుగునిచ్చేది 'రీగల్' ఇతర డిటర్జెంట్ సబ్బులన్నిటికన్న ఎక్కువ ఉతుకులు ఇచ్చే 'రీగల్' మీకు ఎంతో పొదుపుచేస్తుంది. 'రీగల్'ను మీ కుటుంబపు డిటర్జెంట్ సబ్బుగా చేసుకోండి.



Rediffusion D/768e/TL

పోతారు. సాయంత్రం సంధ్య ముందుగా ఇంటికివచ్చి కాఫీ, టిఫిన్లు తయారు చేసే సరికి విజయ్ వస్తాడు. ఇద్దరూ కలిసి అలా సినిమాకో, షికారుకో, స్నేహితుల యిళ్ళకో వెళ్ళివస్తారు. రాత్రి పెందలాడే భోజనం చేసి సంధ్య కాలేజి పుస్తకాలు, విజయ్ వేదాంత గ్రంథాలో, నవలలో, ఒక్కోసారి ఆఫీసు కాగితాలో పట్టుకు కూర్చుంటే, ఇక నిద్రపోయేది రాత్రి 12 గంటల తర్వాతే. ఆదివారాలు సాధారణంగా సంధ్య అమ్మగారింటికి వెళ్ళటం అలవాటు యుంది.

ఆరోజు సంధ్య పుట్టినరోజు. కాలేజికి సెలవ ఆఫీసుకో, ఏదో నాటకంలో వేస్తున్నాడు విజయ్, రిహార్సల్స్‌కని త్వరగా వెళ్ళాడు. తలంటి పోసుకున్న జుట్టు ఆర బెట్టుకుంటుంటే, నాన్నగారు వచ్చారు.

''మెనీహేపీ రిటర్న్స్ ఆఫ్ ది డే సంధ్యా'' అంటూ చేతిలోని కవరు అందించారు.

''థ్యాంక్యూ డాడీ, కూర్చోండి'' అంటూ కవరు తీసి చూసింది.

లోపల వంద రూపాయల నోట్లు పది వున్నాయి.

''ఇదేమిటి?'' అంది ముఖం చిట్లించి.

ఆయన ఇబ్బందిగా ముఖం పెట్టారు. ''ఏదో చిన్న గిఫ్ట్'' నసుగుతున్నట్లు అన్నారు.

''వెయ్యి రూపాయలు ఇచ్చి, చిన్న గిఫ్ట్ అంటారేమిటి నాన్నా? బర్త్ డే అంటే ఏదో, పాతికో పెట్టి ఓ వస్తువు కొని

ఇది ఒక పాంథశాల

యిస్తారు కాని ఇదేమిటి? నాకు వద్దు, ప్లీజ్, ఆయనకి యిష్టం వుండదు!''

''నువ్వు అట్లాగంటే నేను, మీ అమ్మ చాలా బాధపడ్డాం. నీ పెళ్ళికి కట్నం ఇవ్వ లేదు. ఏమీ ఖర్చు పెట్టలేదు అని నాకెంత చిన్నతనంగా ఉందో నీకేం తెలుసు? నీవు తీసుకుంటే మాకు తృప్తి'' బలవంత పెట్టారాయన. ''విజయ్‌కి నువ్వే చెప్పు'' అంటూ వెళ్ళిపోయారాయన.

చిన్నప్పటి నుంచి ప్రేమగా పెంచి పెద్ద జేసి చదువు చెప్పించారు. అయినా పెళ్ళికి కట్నం ఇవ్వలేదని చిన్నతనంగా ఫీలవు తున్నారు? ఈ ఆలోచనా రీతులు ఇప్పటి కయినా మారుతాయా? కట్నాల సమస్య తీరాలంటే దృక్పథంలోనే మార్పు రావాలి. 'కట్నం తీసుకోవటం మా హక్కు' అని అబ్బాయి తరపు వాళ్ళు అనుకోవటం ఎంత తప్పో 'కట్నం ఇవ్వటం మా బాధ్యత' అని అమ్మాయి వైపు వాళ్ళు అనుకోవటమూ అంతే తప్పు! ఆలోచిస్తూ ఉండిపోయింది సంధ్య చాలాసేపు.

ఆ డబ్బు బలవంతంగా తిరిగి యిస్తే అమ్మా, నాన్న చాలా నొచ్చుకుంటారు. అందువలన తీసుకోవటానికే నిశ్చయించు కుంది ఇప్పుడయినా వీలైతే మరేదైనా రూపేణా వాళ్ళకు ఇచ్చేద్దామని కూడా అనుకుంది.

జూనియర్ ఇంజనీర్‌గా విజయ్ జీతం తను యిద్దరికీ హాయిగానే సరిపోతుంది. విజయ్ తండ్రికి ఉన్న ఆస్తిపాస్తుల దృష్ట్యా వాళ్ళకి పంపించవలసిన అవసరం ఏమీలేదు. కాని విస్తారంగా, జల్సాగా ఖర్చు పెట్టేందుకు సరిపోదు ఆ జీతం. సరదా లకు ఖర్చు పెట్టేముందు ఒకటికి, రెండు సార్లు ఆలోచించుకోవాలి.

ఫస్ట్‌కి, ఇంటి అద్దె, పాలు, పనిమనిషి, సరుకులు వగైరాలకు చెల్లించాక మిగిలిన దాంట్లో పెద్ద ఖర్చు విజయ్ పుస్తకాలది. పచారీ కొట్లో, బట్టల కొట్లో తమకు ఖాతా లేదుకాని, పుస్తకాల కొట్లో మాత్రం ఉంది. ఎవరో అన్నట్లు; 'నవ్ అడ్మైర్ లుక్స్, ఐ అడ్మైర్ బుక్స్' అంటాడు విజయ్

''నా సంగతో?'' అంటుంది తను చిలిపిగా.

''యూ ఆర్ మై ఫస్ట్ లవ్, ఆఫ్ కోర్స్'' అని ముద్దు పెట్టేసుకుంటాడు చటుక్కున.

సిగ్గుతో కందిపోతుంది సంధ్య ముఖం.

కోరుకున్న వ్యక్తితో సహజీవనం ఎంత మధురం!

ఏ నాటి పుణ్యఫలమో విజయ్ భార్య కావటం!

''విజయుడంటే అర్జునుడు. అర్జునుడికి ఎంతమంది భార్యలో — ద్రౌపది, సుభద్ర, చిత్రాంగద మొదలైన వాళ్ళందర్నీ కూడా వెతుక్కోవాలి ఇప్పుడో'' అన్నాడు ఒక్కసారి.

''నేనేం పతివ్రతను కాను. ఇంకో అమ్మాయి పై మీ దృష్టి ఉన్నది అని తెలిసిన మరుక్షణము మిమ్మల్ని వదిలేసి వెళ్ళిపోతాను'' అంటుంది సంధ్య ఉడుకుగా.

''నువ్వలాటకి అంటే అంత కోపం తెందుకోయ్? అయినా నిజం చెప్పనా? నా మనసు నా మాట వినదు. ఇప్పుడూ ఓ అమ్మాయి గురించే ఆలోచిస్తూ ఉంటుంది!''

''ఎవరామె?'' గుండె వేగం హెచ్చింది.

''నువ్వేగా!'' రెండు చేతులతో సంధ్యని చుట్టేశాడు.

ఎంత చిలిపివాడు! డబ్బు విస్తారంగా లేకపోతేనేమి? అందంలో మన్మధుడు కాకపోతేనేమి-తన్ను మెచ్చిన వాడు... తనకు వచ్చిన వాడు... విజయ్! తీయని ఆ పేరును అప్రయత్నంగానే పైకి ఉచ్చరించింది.

రచయితలా?

రైటర్సా మీరంతా
క్యూలో నిలవండి
గడపవతల వుండే
చెప్పేది వినిపొండి!
రంకు బొంకు మునుగుల్లో
అభూత కల్పనలు
వేలవిడిచి నింగినేలే
నాయికా నాయకులు!
కల్లబొల్లి కథలల్లే
కథకులే ఉండండి!
కాఫీ రేటుకి కథలు
టిఫిను రేటుకి నవలలు!
పైసాకి రెండు మూడు
కవితా సంపుటాలు!
యుగాంతం దాకా
టోకుగా కొందామనే
ముద్రాపకులం మేమున్నాం;
మావి తిరుగులేని నిర్ణయాలు!
పైరేటుకి రాసే
కథకులుండి పొండి
కాదూ కూడదంటే
నోరు మూసుకు పొండి!
మా జోలికి రాకండి!

— ఎమ్. డి. సౌజన్య

సాయంత్రం యింటికి వస్తూనే కుర్చీలో కూలబడ్డాడు విజయ్ తీవ్రంగా ఏదో ఆలోచిస్తూ.

"ఏమండీ, అలిగారా?" అడిగింది సంధ్య

"ఊఁ" కళ్ళు మూసుకొని తల వెనక్కి వాల్చాడు.

"ప్చ్, పాపం!" అంటూ దగ్గరకు వెళ్ళి కూర్చుని అతని సాక్స్ షూస్ విప్పి, ప్రక్కగా పెట్టింది అతనేమీ మాట్లాడలేదు

"వేడి కాఫీ త్రాగితే అలక మాయమవుతుందిట" అంటూ లోనికి వెళ్ళబోయింది

చటుక్కున కొంగుపట్టుకొని ఆపేశాడు.

"అలిగితే బతిమాలవా? అదేనా ప్రతివ్రతా లక్షణం? నీకు పుణ్యం అక్కరలేదా?"

"ఇప్పుడే మీ పాద పద్మాలనుండి పాదరక్షలు తీశాను కదండీ! బోలెడు పుణ్యం వచ్చేసి ఉంటుంది ఇంకా ఏమికావాలనుకోను?" కొంగు విడిపించుకొని పారిపోయింది.

అయిదు నిమిషాల్లో కాఫీ కప్పుతో తిరిగి వచ్చింది "కాఫీ" అంటూ చేతికి అందించబోయింది.

"నాకేం అక్కరలేదు"

"ఆల్‌రైట్, నేనే త్రాగేస్తా!" పెదిమల దగ్గర ఉంచుకుంది

"ప్లీజ్ సంధ్యా, ఇవ్వవూ?" కళ్ళు తెరిచి బతిమాలాడుకున్నాడు.

"ఎట్లా, ఎంగిలి చేసేశాను" ఇవ్వరన్నట్లు చూసింది

"ఫర్వాలేదులే; నీ అధరామృతము కలిపిన కాఫీ అతి మధురము కాదా" కప్ లాక్కొని త్రాగేశాడు

కిలకిలా నవ్వింది సంధ్య

"అవునూ, నీ వెందుకు క్రొత్తగా కనిపిస్తున్నావు?" తెల్లని జార్జెట్ చీర తెల్లని బ్లౌజు, జడలో మల్లెలు కడిగిన ముత్యంలా ఉంది సంధ్య.

"ఇప్పుడు నేను అలగబోతున్నాను— ఇదియే నా అలక గృహము" మరో కుర్చీలో కూలబడింది

"ఎందుకమ్మా?"

ఆరుద్రగారి కూనలమ్మ పదాలలో ఒకటి చెప్పింది సంధ్య

"భార్య పుట్టిన రోజు
భర్త మరచిన రోజు
తీరనమ్మా మోజు
ఓ కూనలమ్మా!"

"మరచి పోవటానికి, అసలు తెలిస్తే కదా రాణీ?"

"మెనీ హాపీ రిటర్న్స్ ఆఫ్ ద డే! ఇంకలే ఏదయినా గిఫ్ట్ కొని పెడ్తాను. హోటల్‌లో భోజనం చేసి వద్దాం"

"ఓయస్!" ఉత్సాహంగా లేచి నిల్చుంది.

"మర్యాదకయినా, 'ఇప్పుడు గిఫ్ట్ ఎందుకు? వద్దులెండి' అనవేం?" కోపగించుకున్నాడు విజయ్

"మొగుడిని తన్నయినా సరే, కావలసినది సాధించుకున్న సత్యభామయే నా ఆదర్శం."

"ఇంతకీ నేనెందుకు అలిగానో అడిగవా?" తల దువ్వుకుంటూ అన్నాడు.

"పొద్దుటి నుంచి నాకు దూరంగా ఉండటం వలన కలిగిన విరహం, అలకలోకి మారిందనుకున్నా, అది కాదా?"

"నేను చెప్పేది కాస్త సీరియస్‌గా విను సంధ్యా" బెడ్ మీద కూర్చొని అన్నా .

"చెప్పండి" అతన్ని ఆనుకొని కూర్చుంటూ అంది.

"నువ్విలా చేస్తే అసలు చెప్పదలుచుకున్నదంతా ఎగిరిపోతుంది నా మనసులోంచి" ఆమెని ఒకోకి లాక్కుంటూ అన్నాడు. "నేను బి. ఇ. ఫస్ట్ క్లాస్‌లో పాసయ్యానా లేదా?"

"అఫ్‌కోర్స్"

"నాకు మంచి ఒడ్డు, పొడుగు ఉన్నాయి కదా?"

"అవును"

"నాది మిలటరీ పర్సనాలిటీ అంటారు అంతా."

"నిజమే" బుద్ధిగా ఒప్పేసుకుంది

"మరి నేను మిలటరీలో ఇంజనీర్ జాబ్‌కి అప్లై చేస్తే, నాకు కనీసం ఇంటర్వ్యూకయినా పిలుపు రాకపోవటానికి కారణం?" పొడుపుకథ అడిగినట్లు అడిగాడు.

"మీరు మిలటరీకి అప్లై చేశారా?" విస్మయంగా అడిగింది

"అవును, ఆరు నెలల క్రితం చేశాను. నాతోటే అప్లై చేసిన మూర్తికి నిన్న ఇంటర్వ్యూకి పిలుస్తూ లెటర్ వచ్చిందట నాకు రాలేదు అన్యాయం కదా?"

(ఇంకా వుంది)

పందెంలో పైచేయి

"అన్నపూర్ణ"



ప్రద్యుమ్నరావుకు వాళ్ళ ఆఫీసు వాళ్ళు ఇచ్చిన బిరుదులు రెండు. ఒకటి పతీదాసుడు, రెండు కూపస్థ మండూకం.

ఏనాడూ ఆఫీసుకు ఓ అరగంట ముందు రాడు కొలీగ్స్‌తో బాతాఖానీ కొట్టటానికి. టయిం అయిన తర్వాత ఎవరితో మాట్లాడడు, బజారు పట్టుకు తిరగటానికి. ఆఫీసునుంచీ డైరెక్ట్‌గా ఇంటికే వెళ్తాడు.

షికారు చేసినా, సినిమాలు చూసినా తోడు భార్య వుండి-తీరుతుంది... నిజానికి లలిత అంటే అతనికి తగని 'ఇది'. కారణం విద్యార్థిదశలో తాను కన్న కలలకు ప్రతి రూపంగా భావిస్తాడు ఆమెను.

లలిత అందమైనదే కాకుండా చదువుకున్నది కూడా. పైగా ప్రద్యుమ్నరావు అంటే ఇష్టపడుతుంది.

రోజూ సాయంత్రం అయిదయ్యేసరికి వెళ్ళి వీధిగేటు దగ్గర నిలబడుతుంది లలిత, భర్త కోసం ఎదురుచూస్తూ. కొన్ని నిమిషాలు యుగాలుగా గడిచిన తర్వాత వీధి చివరన చేతులు వూపుతూ కనిపిస్తాడు. దాంతో ఆమె ముఖం వికసిస్తుంది.

ఇద్దరూ చేతిలో చెయ్యి వేసుకొని ఆనందంగా లోపలికి వస్తారు

"ఈపూట టిఫిన్ ఏం చేశావ్ లల్లీ?" అనడుగుతాడు ప్ర. రావు

చేసిన పదార్థం గురించి చెబుతుంది లలిత.

ఏది చేశానని చెప్పినా 'వెరీగుడ్' అని మెప్పుకోలు విసిరి "వేడి చల్లారిపోయి వుంటుంది... నువ్వు తినెయ్యకపోయావా?" అంటాడు.

"కాస్తలో ఏం మునుకుపోయింది లెండి. మీరు వచ్చారుగా?... అదేమిటోగాని మిమ్మల్ని వదిలిపెట్టి నాకు ఒక్కదానికే తినబుద్ధి కాదండీ" అంటుంది.

లలితకు తనంటే వింత ప్రేమ!- అటువంటప్పుడు వింతగానో పొంగిపోతాడు ప్ర. రావు.

"నాకూ అంతే లల్లీ... ఆఫీసు వదలగానే సరాసరి ఇంటికివచ్చి నిన్ను చూడందే వుండలేను..." అంటాడు.

ఇద్దరూ కలిసి సంతోషంగా టిఫిన్ ముగిస్తారు.

రోజూ వేళకే మామూలుగా తను ఎక్కే సిటీబస్‌లోనే ఎక్కాడు ప్రద్యుమ్నరావు. ఇంటి దగ్గిరేదో నక్క తొక్కివచ్చినట్లు రోజూ బస్‌లో నిలబడి ప్రయాణం చేసే అతడికి ఆ రోజు ఆడవాళ్ళు కూర్చునే సీటుకు దగ్గిరిగా చోటు దొరికింది.

మరో స్టేజీ వచ్చింది కొంతమంది దిగారు మరికొందరు ఎక్కారు.

ప్రద్యుమ్నరావుకు ఎదురు సీటులో ఓ యువతి వచ్చి కూర్చొంది

ఏదో ఆలోచిస్తున్న అతడు తలయెత్తి చూసేసరికి ఆమె ఈ మధ్య కొన్ని రోజులుగా అదే స్టేజీ దగ్గిర, ఇదే బస్ ఎక్కటం గమనిస్తూనే వున్నాడు ... అయితే ఆ యువతిని మరీ దగ్గిరిగా చూడటం మాత్రం ఇదే మొదటిసారి.

తనవైపు చూసిన ప్రద్యుమ్నరావుకు సమాధానంగా చిరునవ్వు విసిరింది ఆమె


ఆ యువతి అందమంతా ఆ నవ్వులోనే వున్నట్లు తోచింది అతడికి ఆ క్షణంలో... అయినా ఏ మాత్రం పరిచయం లేని తనవైపే చూసి ముసి ముసి నవ్వులు విసురుతుందేమిటి, బస్‌లో ఇంతమంది వుండగా? ...ఇదేదో ముదురు కేసు కాదు కదా? ... ఏమైతేనేం, తను మగవాడు

... తన దృష్టినంతా ఆమె మీదికే కేంద్రీకరించాడు. అయినా అతడి చూపులకు ఏమాత్రం చిరాకు పడినట్లు కనిపించలేదు ఆ యువతి. 'మీరలా చూడటమే నాకు యిష్టం' అన్నట్టు వూరుకుండి పోయింది.

ప్రద్యుమ్నరావు ఆలోచనలు ఏటో పయనించబోతున్నయ్ .. అంతలోనే అతడి స్టేజీ వచ్చింది. దిగేశాడు తప్పదన్నట్టే... తర్వాత అక్కడే నిలబడ్డాడు బస్ కదిలి పోయేవరకు ... కదిలి పోతున్న బస్ లోంచీ ఆ యువతి చేతులు వూపటం కనిపిస్తోంది.


ఆ ఒక్కరోజునే కాదు — అలా కొన్ని రోజులు జరిగాయి.


ట్రూ నిర్వహించే అత్యద్భుత పోటీ!



ఆకర్షణీయమైన బహుమతులు గెలుపొందండి!

పోటీలో పాల్గొనే విధానము:
"మాండే ఎంపిక"లో పతకాలను పొందిన ట్రూ బిస్కెట్స్ యొక్క ప్రతిఉత్పత్తి ఈదిగువ "ఎ. బి." అనే బొమ్మలుగా ఇవ్వబడినవి. దిగువచూపబడిన నమూనాలో చూపబడినవిధంగా రెండు బొమ్మలకు మధ్య 6 విధాలుగా తేడాలను "బి" బొమ్మమీద మార్కు చేయండి.





యూరప్‌లో మాండేఎంపికలో ట్రూబిస్కెట్స్‌వారు తమ ప్రతిఉత్పత్తిలో పతకాలను ఎందుకు గెల్చుకున్నారో అనేదానిపై ఈ క్రిందినివ్వబడిన ఖాళీలో పదిహేను మాటలకు మించని ఒక స్లోగన్ వ్రాయండి.

స్లోగన్: ______________________________

____

____

దిగువనీయబడిన ఖాళీలనునింపి ఈప్రకటనలోని ఎంట్రీని కత్తిరించి ఈ క్రింది చిరునామాకు పంపండి.

పేరు: ______________________________

చిరునామా: ______________________________

పంపవలసిన చిరునామా
ట్రూ బిజిన్ కాంటెస్ట్, ఆరోపుడ్ ప్రైవేట్ లిమిటెడ్.
ఆరోవిల్లి 605 101 (వయా) పాండిచ్చేరి.

ఆకర్షణీయమైన అతిసులభమైన ఈపోటీలో పాల్గొనండి. మీరేవిజేతగా బహుమతి నందుకోగలరేమో. ఎవరికి తెలుసు: మరువకండి ఇది అతిసులభమైన పోటీ:

ఒకటి-మొదటి బహుమతి-విజయ్‌స్కూటర్
ఒకటి-రెండవ బహుమతి-రూ. 2,500/-లు విలువజేసే మద్రాస్ శారదాస్‌వారి బట్టలు

మరియు, విజేత మద్రాసు నివాసి కాని పక్షంలో మద్రాస్ వచ్చుటకు విమానంద్వారా ఖాళ కాక ఫస్ట్‌క్లాస రైలుప్రయాణంద్వారావచ్చి వెళ్ళుటకు ఇద్దరికి అవకాశము. మూడు-మూడవ బహుమతి-ఓవిడ ఎలక్ట్రానిక్ రిస్టువాచీలు. కన్సొలేషన్ బహుమతులు-20 యు.ఎమ్.ఎస్ కెలిక్యులేటర్స్. బహుమతులు స్వీకరించుటకు యిష్టపడనివారికి నగదు రూపంలో యివ్వబడును.

నిబంధనలు-నియమావళి.
1) భారతదేశంలోవుంటున్న ప్రతి ఒక్కరూ ఈ పోటీలో పాల్గొనవచ్చును. ఆరోపుడ్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ఉద్యోగస్థులు, వారి ప్రచారపు ఏజంట్లు మెస్సర్ హెడ్‌ష్ఠార్డ్స్ ఇంకా ఉద్యోగులు పోటీలో పాల్గొనుటకు అనర్హులు.
2) మీరు ఎన్ని ఎంట్రీలయిన పంపొచ్చు అయితే ప్రతి ఎంట్రీతోబాటు ట్రూ బిస్కెట్‌వారి ఉత్పత్తులకు చెందిన ఏ రేపర్ అయినను ఒక దానిని జతపర్చవలెను.
3) మీరు పంపిన ఎంట్రీలకు సంబంధించిన తని ఖర్చులు యింకను వగైరాలన్నీ ఆరోపుడ్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి మాత్రము చెందుతాయి. సకాలానికిచేరని మిస్ అయిన ఎంట్రీలకు మేము ఎలాంటి బాధ్యులం కాము.
4) తపాలాలోఆలస్యంకాగపోయిన, మిస్ అయిన ఎంట్రీలకు మేము ఎలాంటి బాధ్యులంకాము. పూర్తిచేసిన ఎంట్రీలు 5 జూన్ 79 తేదికిగాని అంతకు ముందుగానయినా చేరాలి.
5) ఉత్తమ ఎంట్రీని ఎంపిక చేయుటలో న్యాయ మూర్తులదే తుదినిర్ణయము. ఈ విషయమై ఉత్తరప్రత్యుత్తరాలకు అవకాశంలేదు.
6) విజేతలకు పోస్టుద్వారాగాని, పత్రికలద్వారాగాని తెలియజేయబడును.

ప్రధానాంశము
ట్రూ బిస్కెట్స్‌వారి ఉత్పత్తులకు చెందిన ఏఒక్క రేపర్ అయినను తప్పనిసరిగా ఎంట్రీఫారంతో జతపర్చిపంపాలి. నియమావళి నిబంధనలు సక్రమముగాపాటించి మెరిట్ చూపిన ఎంట్రీలకు పూర్తిన్యాయంజరుగును.

పూర్తి చేయబడిన ఎంట్రీఫారంలు 5-6-1979లోగా ఆరోపుడ్ ప్రైవేట్ లిమిటెడ్ వారి కార్యాలయము చేరవలయును.

ట్రూ బిస్కెట్లు అమ్మే ఏషాపులోనైనా ఎంట్రీఫారంలు లభించును. మరియు ఈ ప్రకటనను ఎంట్రీఫారముగా పొందవచ్చును.

TRUE బిస్కెట్స్

ఆఫీసులో పని చేస్తున్నా, ఇంటి దగ్గిర లలితతో మాట్లాడుతున్నా ఆ యువతి రూపమే కనిపిస్తోంది.

రాను రాను అదివరకటిలా ఆఫీసయి పోగానే సరాసరి ఇంటికి రాబుద్ధి కావటం లేదు అతడికి. లలితతో ఎప్పటిలా మనసు విప్పి మాట్లాడలేక పోతున్నాడు... కారణం ఆ యువతి కలుపుగోలుగా మాట్లాడటం కూడా మొదలు పెట్టింది ప్ర. రావుతో.

* * *

ఆ రోజు ఆమె మీరు కరెక్ట్‌గా సాయంత్రం అయిదున్నరయ్యేసరికి మా యింటికి రావాలి నా మాటకు మీరిచ్చే విలువేమిటో తెలిసిపోతుంది ఈవేళ' అంది ఆ ప్రకారమే మాట యిచ్చాడు వస్తానని. అందుకోసం మధ్యాహ్నం సెలవు పెడదామని చూశాడు. కానీ, వీలుపడక పోయింది...అయినా మాట నిలుపుకోవటం కోసం — ఆఫీసు పోగానే ఇంటికి వెళ్ళి కాస్త ముస్తాబు కూడా కాకుండా సరాసరి ఆ యువతి చెప్పిన అడ్రసు యింటిని వెతుక్కుంటూ శ్రమపడి వెళ్ళాడు.

వరండాలో కవ్వించే కళ్ళతో, ఆకర్షించే చిరునవ్వుతో ఎదురైంది వాసంతి.

"అన్న మాట ప్రకారమే వచ్చారే!... రండి .." అంటూ సాదరంగా లోపలికి ఆహ్వానించింది ప్రద్యుమ్నరావును.

చాలా అందంగా నీటుగా వుంది ముందు గది... ఓ కుర్చీ చూపించి కూర్చోమని ఎంతో హడావిడి పడుతూ లోపలికి వెళ్ళి ప్లేటుతో టిఫిన్ తెచ్చింది.

చెయ్యి ప్లేటులో ఫలహారం మీద వున్నా, చూపులన్నీ ఆమెమీదే కేంద్రీకృతమయ్యాయి.

"మీరూ కూర్చోండి ..." మాటలు కలపటం కోసం అన్నాడు ప్ర. రావు.

సందేహించకుండానే మరో కుర్చీలో కూర్చుంది వాసంతి

"ఫిఫ్టీ... ఫిఫ్టీ...మీరూ తీసుకోండి." అంటూ పకోడీల ప్లేటును బల మీద ముందుకు జరిపాడు. అభ్యంతరం పెట్టకుండానే అతడు చెప్పినట్లు చేసిందామె

"మీరంటే నాకు ఎంతో ఇష్టం..." అన్నాడు కొంచెం జంకు తగ్గించుకొని.

"నాకూ అంతే..." అంది అలంకార భూషితమైన చిరునవ్వుతో.

పందెంలో పైచేయి

"అయితే మిమ్మల్ని గురించి నా గుండె ఎంత కొట్టుకులాడుతోందో చూడండి.." అంటూ ముందుకు వంగి అప్రయత్నంగా ఆమె చేతిని పట్టుకొని తన ఛాతీకి ఆనించుకున్నాడు.

ఈసారి కొంచెం వెనకాడినట్టు లేచి నిలబడి తన చేతిని వెనక్కి తీసుకొంది వాసంతి.

"మీరు తొందరపడుతున్నారు... ఇటువంటి విషయాల్లో పెద్దల అంగీకారం అవసరం" అంది.

అయితే ఇది గట్టికేసే... పెద్దలు, అంగీకారాలు అంటోంది- చివరికి పరిస్థితి ఎలా మారుతుందో?... ఏమీ జరగకముందే తను తోక ముడించటం ఉత్తమమేమో?...

కానీ... ఈమెను విడిచి ఎలా వెళ్ళటం. తనను రెచ్చగొట్టింది, ఇంత దూరం తీసుకు వచ్చింది. తనూ ధైర్యం చేసి వచ్చాడు... ఇంతా జరిగాక అధైర్యపడటమేమిటి? ఏం జరిగితే అది జరుగుతుంది.. తనకు వాసంతి కావాలి ఆమె నవ్వు కావాలి.

"మీ పెద్దలతో మాట్లాడటానికి నాకేం అభ్యంతరం లేదు" అన్నాడు ధైర్యం కూడబలుక్కొని.

"అయితే మా అమ్మను పంపిస్తాను. మాట్లాడండి" అంటూ లోపలికి వెళ్ళింది వాసంతి.

ఆమె అలా వెళ్ళిన కొద్ది క్షణాలకే ఓ ఆకారం వచ్చింది లోపల్నుంచి.

"ఏం మాట్లాడవలసి వస్తుందో, ఏమో?"— దిగాలు పడుతూనే తల తిప్పి చూశాడు.

ఆ ఆకారం ఎవరో కాదు— అతడి భార్య లలిత!

భూమ్యాకాశాలు తల్లక్రిందులౌతున్నట్లు ఫీలవుతూ, "లల్లీ!...నువ్...నువ్... ఇక్కడికి ఎప్పుడు వచ్చావ్!! ఎలా వచ్చావ్!!!" అన్నాడు.

"మీరు రాకముందే వచ్చాను... ఏమండీ ...అయితే నామీది ప్రేమ, ఆ తీయని మాటలు అన్నీ బూటకమేనా?... నేను మీకు ఏంతక్కువ చేశానండీ పరాయివాళ్ళ కోసం ఆశపడుతున్నారు?... ఈవేళ మీరు కోరి వచ్చింది నా స్నేహితురాలు వాసంతి కాబట్టి సరిపోయింది అదే మరొకరైతే? ...జీవితంలో ఎప్పుడో అప్పుడు నాకిలా అన్యాయం చేసేవాళ్ళేగా?" కన్నీటి పర్యంతమై నిలదీసినట్లు అడిగింది లలిత.

అంతా అయోమయంగా వుంది ప్రద్యుమ్నరావుకు

"ఈ వాసంతి నీ స్నేహితురాలా లల్లీ?" అడిగాడు సగం చచ్చినట్లు కృంగిపోతూ.

"అవునండీ రావుగారూ! లలితదీ, మాదీ ఒకేవూరు స్నేహితురాళ్ళం కూడా ... కొద్దిరోజుల క్రితమే వుద్యోగరీత్యా ఈ వూరు వచ్చాను... ఆ మధ్య లలితను చూడటానికని మీ యింటికి రావటం జరిగింది. అప్పుడు మీరు యింట్లో లేరు ... ఆ నాడు తన భర్తగా మిమ్మల్ని ఘనంగా పొగుడుతూ మాట్లాడింది లలిత దానిమాటకు నేను అడ్డు చెప్పాను, మగబుద్ధిని నమ్మటానికి వీలు లేదంటూ ... కానీ, విన్నది కాదు. 'నా భర్త అందరిలాంటి వారు కారు' అని వాదించింది. దాంతో నేను పందెం వేశాను ... మీరు దంపతయుతంగా దిగిన ఫోటో చూశాను కనుక మిమ్మల్ని తేలిగ్గానే గుర్తు పట్టాను. పందెం నెగ్గించుకోవటం కోసం గాలం విసిరాను చేపలా వచ్చి పడ్డారు మీరు ..." అంటూ వాసంతి విరగబడి నవ్వింది, లోపలి నుంచీ వచ్చి.

చిత్తయిపోయాడు ప్రద్యుమ్నరావు. 'నా బుద్ధిలా వక్రించిందంటే అందుకు బాధ్యులు ఎవరు? మీరు కదూ?' అంటూ వాదించాలనుకున్నాడు కానీ, అలా చేయలేక పోయాడు.

"ఇప్పుడేమంటావే లలితా?" విజయ గర్వంతో అడిగింది వాసంతి.

"ఇది మహిళా సంవత్సరం కదండీ. ఏ విషయంతీసుకున్నా— అందులో గెలుపు ఆడవాళ్ళదే!" అప్రయత్నంగా అనేశాడు ప్రద్యుమ్నరావు.

"కరెక్ట్ అన్నయ్యగారూ!... ఇకనైనా మీరు మగబుద్ధిని కొంచెం అదుపులో వుంచుకోవటం అలవాటు చేసుకోండి. లేకపోతే—ఇది మహిళాసంవత్సరం!" అంది వాసంతి జోక్ చేస్తున్నట్లు.


లలిత అమాయకంగా నిలబడిన ప్రద్యుమ్నరావు వైపు చూస్తోంది.

అతడు తన కళ్ళతో ఏమో సంభాషించటానికి ప్రయత్నిస్తున్నాడు.


(గత సంచిక తరువాయి)
మునీంద్రా శాంతింపుడు నా ప్రార్థన మన్నించి మీ శాపమును ఉపసంహరించండి. నా కుమారుని క్షమించి కాపాడండి .... మునీంద్రా
మహారాజా! నీ కుమారుడు మంచి బుద్ధి కలిగించుకొని యుంటే నా శాపము విముక్తమౌను. కాని బుద్ధిహీనుడై గర్వముతో వ్యవహరించిన యెడల నా ఘోర శాపాగ్నికి గురికాక తప్పదు.
అదియే మహాప్రసాదము స్వామి.. ఇందాక భీముడు కిమ్మీరుని చంపెనని యంటిరే. ఎక్కడ వివరముగ చెప్ప ప్రార్థన.
నా పలుకులు నీ కుమారునకు ములుకులుగ నున్నప్పుడు నేనెందుకు చెప్పవలెను?.. ఆ వృత్తాంతము విదురుడు కూడ వినియున్నాడు.. వాని నడిగి తెలిసికొనుము.
2-17 231
మైత్రేయ మహర్షి మరల తీర్థయాత్రకు సాగించెను.
విదురా! భీముడు కిమ్మీరుడను రాక్షసుని జంపెనట్లుగా చెప్పలేదేమి?
మీరు అడుగలేదు... అయినా పాండవ పక్షపాతిని అని పేరు పడ్డాను. మనవారు అది విని వారిని పొగడుచున్నానను కొని వాపోవగలరు అందుకు చెప్పలేదు. అడిగినారు గనుక చెప్పెద వినుడు
2-18 232
పాండవులు ఆనాడు తమ సర్వస్వము జూదమున పోగొట్టుకొని హస్తినాపురము నుండి బయలుదేరి మూడహోరాత్రములు నిరంతర ప్రయాణము చేసి ఒక నాటి అర్ధరాత్రమునకు కామ్యక వనము చేరిరి
రాక్షస సంచార వేళ, భయంకరమైన గర్జనలతో రాక్షస మాయలతో అరణ్యము అంతయు కడు భీతావహమైనది. అది చూచి ధౌమ్యమహర్షి రక్షోఘ్న మంత్రముల చే, రాక్షస మాయను పటాపంచలు చేయగా వారి ఎదుట పర్వతాకారుడైన రాక్షసుడు
నీవు ఎవ్వడవు? ఈ వనమున ఎందుకు ఉన్నవాడవు?
2-19 233
నేను బకాసురుని అనుజుడను. కిమ్మీరుడను. ఇది నా ప్రాంతము. ఇచ్చటకు వచ్చిన మానవులను చంపి తినుట నా పని. మీరు ఎవ్వరు?
2-20 234
మేము పాండవులము. నా పేరు యుధిష్ఠిరుడు వీరు నా సహోదరులు. భీమ, అర్జున, నకుల, సహదేవులు. మేము వనవాసమునకై ఈ కామ్యక వనము ప్రవేశించితిమి.

[ఇంకా వుంది]

జీవిత మాధుర్యం



సీరియల్

యర్రగుంట్ల వరలక్ష్మీదేవి

(గత సంచిక తరువాయి)

అరుణ ఆశ్చర్యానికి అంతులేదు

"నాన్నా! మీరేనా అట్లాంటి మాటల్ని వినోద్‌బావను, అత్తయ్యను అన్నది!! ఛీ! ఛీ! అవేంమాటలు నాన్నా? బావ, లావణ్యను ప్రేమించేడు, పెండ్లాడుతానన్నాడు నన్ను ప్రేమించలేకపోయేడు, అందుకే పెండ్లాడలేనన్నాడు అంతమాత్రంచేత ఆ కుటుంబాన్ని సర్వనాశనం చేస్తాననడం ఎంత తప్పు! ఒద్దు నాన్నా అట్లాంటి పాడుమాటల్ని కలలోకూడా తలవకూడదు ఇంతకీ నాకేం అన్యాయం జరిగిపోయిందని మీరంత ఆగ్రహాన్ని తెచ్చుకున్నారు? నేనేమి దానిగురించి బాధపడడంలేదే! మీకిందాక చెప్పేనుగా"

ఎదురుగా దీనంగా చూస్తూ కూర్చున్న చెల్లెలు కమలాదేవిని చూడగానే నందనరావు మనస్సు కలుక్కుమంది

"లేదమ్మా చెల్లీ — ఇప్పుడు నాకు నీమీదగాని, వినోద్‌మీద గాని ఎట్టికోపం లేదమ్మా ఏదో అప్పుడు ఆగ్రహావేశంలో ఏమేమో అనేసేనుగాని ఇప్పుడు నాకు అట్లాంటి ఉద్దేశమే లేదమ్మా - మరోలాగనుకోకు. మనస్సును కష్టబెట్టుకోకు చెల్లెమ్మా! నీకో శుభవార్త చెప్పాలి — మన అశోక్ అరుణను వివాహం చేసుకోబోతున్నాడు అరుణ ఈ పెండ్లికి అంగీకరించింది" అన్నాడు

అరుణ సిగ్గుతో తల వంచుకుంది

"ఏమమ్మా అరుణా — నిజమేనా?"

అరుణ అవునని తల ఆడించింది

"చాలా సంతోషం అన్నయ్యా — నాగుండెల్లో నుండి పెద్ద బరువు దిగినట్లయింది ఈ సమస్యకు పరిష్కారం ఏర్పడింది," అని తన సంతృప్తిని కమలాదేవి వ్యక్తపరిచింది

* * *

ఆ మరునాడు నందనరావు కేశవరావు ఇంటికి చాలా ఉల్లాసంతో వచ్చేడు అశోక్ ఆ సమయానికి ఇంటివద్దే వున్నాడు

"కేశవరావు బావా — అరుణతో ఆమె పెండ్లి గురించి మాట్లాడేను అశోక్‌ని వివాహం చేసుకుందుకు తన అంగీకారం తెల్పింది ఏమోయ్ అల్లుడూ నీకు నా కృతజ్ఞతల్ని ఎలా చెప్పాలో తెలియడంలేదు"

"దానికేం — ఒకేమార్గం ఓ అయిదులక్షలు నాకు కట్నంగా ఇచ్చేస్తే సరిపోతుంది"

"అయిదు లక్షలకేం ఖర్మ — నా ఆస్తంతా నీకు రాసిస్తాను నా ఒక్కగానొక్క కూతుర్ని నీ చల్లని చేతులలో పెడుతున్నప్పుడు నాకు నా ఆస్తితో మరి పనేముంటుంది?"

"నాకేమి వద్దు మామయ్య - ఊరకే పరిహాసానికి అన్నానుగాని, నేనేం బీదవాడినా నిన్ను కట్నమడగడానికి విలువ కట్టలేని రత్నంలాంటి నీ కూతుర్ని నాకిచ్చి పెండ్లి చేయడానికి నువ్వు అంగీకరించినప్పుడు నాకింకేం కావాలి మామయ్యా — నాకీ అదృష్టం చాలు"

"ఎంత చక్కని మాటను అన్నావు బాబూ," అని ఆనందంతో నందనరావు అశోక్‌ని కౌగలించుకున్నాడు

"ఏం కేశవరావు బావా నువ్వేమి అనడంలేదేమి?"

"బావా — నీ ఆనందం, నా కొడుకు ఆనందం నాదికాదూ! బావా నాదో కోరిక ఉంది తీరుస్తానంటే అడుగుతా," కేశవరావు చిరునవ్వుతో అన్నాడు

"అదెంత మాట - అదేమిటో చెప్పు"

"నువ్వు మన వినోద్ ఇన్‌డస్ట్రీస్‌లోనే భాగస్వామిగా ఉండి, మునుపటిలానే డెప్యూటీ జనరల్ మేనేజరుగా వ్యవహరించాలి మరేవిధమైన కోపతాపాలూ వైషమ్యాలూ ఉంచుకోకూడదు"

నందనరావు అరనిముషం ఆలోచించి, ఓ నిశ్చయానికి వచ్చి —

"సరే నీ మాటే కానియ్యి, అలాగే ఉంటా ఈ ఆనందాన్ని ఏ విధంగా పాడుచేయడం నాకిష్టంలేదు"

కొన్నాళ్ళ తరువాత వినోద్ తన కంపెనీ ఆఫీసుకు వెళ్ళి తన గదిలో కూర్చోగానే సీనియర్ మేనేజర్ విశ్వనాథం చిరునవ్వుతో వచ్చి —

"కంగ్రాచ్యులేషన్స్ సార్!" అన్నాడు

"దేనికని?"

"మిమ్మల్ని అమెరికాలోని న్యూయార్కు పట్టణంలో వచ్చే నెల జరగబోవు ఫౌండ్రీ యజమానుల కాన్ఫరెన్సుకు డెలిగేటుగా ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు మిమ్మల్ని ఎన్నుకుంది ప్రొద్దున్న పోస్టులో ఈ ఉత్తరం వచ్చింది గవర్నమెంటునుండి," అని ఆ లేఖను అందించేడు

జరిగిన కథ - 15. బ్రతికిచెడ్డ భూషణం కుటుంబం చేసుకోబోయిన ఆత్మహత్యా ప్రయత్నం వినోదమూర్తి రాకవల్ల విఫలమవుతుంది వాళ్లను ఆదుకొనటానికి తోటను కౌలుకు తీసుకొని కొన్నాళ్ళు అక్కడే వుండాలనుకుంటాడు వినోదమూర్తి లోగడ ఆస్తిలో తన వాటా తీసుకొని దుర్వ్యసనాలకు లోనై, సినీతార తిలోత్తమ వ్యామోహంలో పడతాడు భూషణం తమ్ముడు చక్రవర్తి ఆస్తి అంతా హరించగా భార్య నిరాదరణతో కృశించి మరణిస్తాడు వ్యాపారంలో కలిసిరాక భూషణం అప్పులపాలవుతాడు కౌలుకి తీసుకున్న స్థలంలో కొంతమేర కూరగాయలకు కేటాయించి, మిగిలిన స్థలంలో ఫౌండ్రీ పెట్టడానికి ప్రయత్నాలు చేస్తుంటాడు వినోదమూర్తి. 'విశాలా వెజిటబుల్ ఫారం', 'సుకుమార్ ఇండస్ట్రీస్'ల ప్రారంభోత్సవ సన్నాహాలతోపాటు, వినోదమూర్తి, లావణ్యల మధ్య ప్రేమ వికసిస్తుంటుంది వారి ప్రేమ ఏ విధంగా పరిణమిస్తుందోనని భూషణం దంపతులు ఆందోళన చెందుతారు ఇరువురి కుటుంబ విషయాలూ పరస్పరం తెలుసుకున్న అనంతరం వినోద్ లావణ్యను పెండ్లి చేసుకుంటానని మాట యిస్తాడు ఈలోగా ఇంటినుండి వచ్చిన ఉత్తరాలను అందుకుంటాడు లోగడ ఇచ్చిన అప్పును తనద్వారా వసూలుచేయ ప్రయత్నించిన మదన్‌లాల్‌ను అతను మందలిస్తాడు అప్పు తీర్చి తనఖా దస్తావేజులు తీసుకొని, మేనమామ కూతురు అరుణ వ్రాసిన ఉత్తరం చూచిన లావణ్య తనని నిందించగా వినోద్ తన యింటికి వెళ్ళిపోతాడు తమ్ముడు అశోక్‌పట్ల అరుణ విముఖముగా ఉన్నదని తెలుసుకొని, పాత స్నేహితులను కలవటానికి క్లబ్బుకు వెళ్తాడు వినోద్ భూషణం మనస్సులో వినోద్‌పై రామలింగం నాటిన విషబీజాన్ని విశాల, సుకుమార్‌లు తుంచేస్తారు. లావణ్యపై గల ప్రేమ కారణంగా అరుణను వివాహమాడలేనని తల్లి కమలాదేవికి, అశోక్‌కి వినోద్ ఖండితంగా చెప్పిన విషయాన్నే అరుణకు చెప్తూ తానామెను ప్రేమిస్తున్నానని తెలియజేస్తాడు అశోక్ వినోద్ లావణ్యను తప్ప వివాహమాడడని తెలుసుకున్న మేనమామ నందనరావు కక్షకడతాడు. మనస్సు బాగోక త్రాగి మత్తులోనున్న వినోద్‌ను తన కోర్కె తీర్చుకునే ఉద్దేశ్యంతో తనని యింటికి తీసుకువెళ్లమంటుంది అరుంధతి కమలాదేవి, కేశవరావుల ప్రార్థనలవల్ల మనస్సు మార్చుకున్న నందనరావు, అరుణ అశోక్ యెడల సుముఖంగా ఉన్నదని తెలుసుకొని ఆనందిస్తాడు

వినోద్ చాలా సంతోషించేడు ఈ మధ్యన జరిగిన పరిణామాలదృష్ట్యా వినోదంటే అందరు పెడముఖంగా తిరుగుతున్నారు వినోద్ మనస్సు కలతచెందింది అతడి మనస్సుకు సాంత్వనము చేకూర్చగల ప్రేమమూర్తి లావణ్య అతడి విరోధిఅయి దూరంగా వుంటూంది ముఖ్యంగా అందుకే అతడి మనస్సు పాడయింది అట్లాంటి సమయంలో ఆ ప్రయాణం రావడం మంచికే పరిణమించిందనుకున్నాడు

ఆ శుభవార్తను తన తల్లికి చెప్పడానికని త్వరగా ఆఫీసు పని ముగించుకుని ఇంటికి వచ్చేడు హాలులో కూర్చునివున్న తల్లి ప్రక్కన సోఫాలో కూర్చుని —

"అమ్మా! నేను వచ్చే నెల అయిదవ తారీఖున అమెరికాకు వెళ్ళాలి గవర్నమెంటు అక్కడ జరగనున్న ఫౌండ్రీ యజమానుల సమావేశానికి, ఆంధ్రప్రదేశ్‌కి ప్రతినిధిగా నన్ను పంపిస్తూంది," అని చెప్పేడు

వినోద్ ఆశించినట్లుగా తల్లి కమలాదేవి ముఖంలో సంతోషం స్ఫురించలేదు ఆమె అరనిముషం ఏమో ఆలోచించి మెల్లగా —

"ఎన్నాళ్ళలో మళ్ళీ తిరిగొస్తావు నాయనా," అని అడిగింది

"ఎలాగూ నేను అమెరికా వెళ్తున్నాను గనుక ఈ సందర్భంగా ఇంగ్లండు, యూరపు వెళ్ళి అక్కడ ఈ ఫౌండ్రీ ఇంజనీరింగు విధానాన్ని గమనించి కొత్త పద్ధతులేమైనా వుంటే తెల్సుకుని నాలుగు వారాల్లో తిరిగివస్తా"

"ఏమిటో నాయనా! నువ్వింట్లో లేకపోతే నాకు తోచదు సరికదా ఏదో భీతిగానో వుంటుంది."

"నాలుగువారాలే కదమ్మా — ఇట్టే గడచిపోతాయి అశోక్ తరుచు ఇంటికివచ్చి మీ క్షేమ సమాచారాలు కనుక్కునివెళ్తుంటాడు."

"నా బాధ నీ కర్థంకావడంలేదు బాబూ — నీ వివాహం అయి, నువ్వెక్కడకు వెళ్ళినా, నాకు తోడుగా కోడలుంటే నాకు కష్టంగావుండదు కదా"

"సరేగాని అమ్మా — నిల్చున్నపాళంగా కోడలు కావాలంటే ఎలా వస్తుంది చెప్పు — నేను అమెరికా నుండి తిరిగి వచ్చింతరువాత నీకు మంచి కోడల్ని తప్పక తెస్తాను — సరేనా ?" అని తల్లిని ఊరడించి మేడమీద తన గదికి పోయేడు

"గుడ్‌మార్నింగ్ వినోద్!"

"వెరీ గుడ్‌మార్నింగు — రావోయ్ పెండ్లికొడకా," అని ఆప్యాయంగా అశోక్‌ని ఆహ్వానించేడు వినోద్

అశోక్ నవ్వుతూ వచ్చి వినోద్ ప్రక్కన సోఫాలో కూర్చున్నాడు

"అన్నయ్యా — నా పెండ్లికి శుభలేఖలు కొట్టించేం నీకు స్వయంగా ఇద్దామని యిలా వచ్చాం"

"వచ్చాం! — అంటే నీతో యింకెవరు వచ్చేరు ?"

"అరుణాదేవి—క్రింద హాల్లో మీ అమ్మగారితో మాట్లాడుతూంది"

"అరుణకు ఇప్పుడు నామీద కోపం పోయిందా? మరి అరుంధతి వ్యవహారం చెప్పి నామీద కల్గిన అపోహ తొలగించేవా ?"

"ఆ — అరుణకు అన్నివిషయాలను చెప్పేను అరుణ యిప్పుడు నిన్ను సరిగా అర్థంచేసుకుంది నిన్ను అపార్థం చేసుకున్నందుకు బాధపడింది అందుకే నిన్ను కలియడానికి సిగ్గుపడుతూంది నువ్వు స్వీటు హార్ట్సు క్లబ్బు సభ్యత్వానికి రాజీనామా ఇచ్చేవని తెల్సి మన స్నేహితులందరూ చాలా ఆశ్చర్యపోయేరు అరుంధతి వ్యవహారం విన్నతరువాత అరుణ ఏమందో తెలుసా 'ఐ పిటీ ది పూర్ లేడీ!' అంది"

"అలాగా — అయితే నాకే చింతలేదు నా మనస్సిపుడు తేలికపడింది"

"ఇంద శుభలేఖ," అని అశోక్ తన పెండ్లిపిలుపు శుభలేఖను అందించేడు వినోద్ పరిశీలించి చూసి —

"చాలా బాగుంది తమ్ముడూ — మీ ఇద్దరి ఫోటోలు చక్కగా పడ్డాయి కంగ్రాచ్యులేషన్సు పెండ్లికొడుకా," అని కుల్హాసాగా అశోక్ భుజం తట్టేడు

అశోక్ వచ్చినప్పటికి వినోద్ సోఫాలో కూర్చుని ముందున్న చిన్న టేబిలుపైన ఏవో కాగితాలను పెట్టుకుని ఉత్తరం వ్రాసి కవరుమీద యడ్రసు వ్రాస్తున్నాడు అశోక్ ఆ విషయాన్ని గమనించేడు


"వినోద్ — ఏమిటన్ని కాగితాలు ? ఎవరికి ఉత్తరం వ్రాస్తున్నావు ?"

"ఆనందనిలయం యజమాని రాజభూషణం గారికి అతనికి, ఫౌండ్రీకి సంబంధించిన కొన్ని కాగితాలు నాదగ్గరుండిపోయేయి అవిప్పుడు పంపించివేస్తున్నాను"

"లావణ్యకు ఏమేనా వ్రాస్తున్నావా లావణ్య పెండ్లి సంగతేమిటి ?"

వినోద్ నవ్వేసేడు అశోక్ నిదానంగా వినోద్ ముఖంలోకి చూసేడు

"ఆమె పెండ్లి గురించి ఆమె తండ్రి వ్రాయాలిగాని నేను వ్రాయడమేమిటి ఆడదానికి



అంత విరుద్ధ భావమున్నప్పుడు, మొగవాణ్ణి నాకు ఆపాటి బెట్టు వుండదూ!'' అని నవ్వుతూ వినోద్ జవాబిచ్చేడు

ఇంతలో గదిలోని టెలిఫోను మ్రోగింది. వినోద్ లేచి గదిలో మరో మూలనున్న టెలిఫోను దగ్గరకు వెళ్ళి ఫోను అందుకుని విజయవాడ ఫ్యాక్టరీ మేనేజరు నుండి ట్రంకుకాల్ వస్తే మాట్లాడుతున్నాడు

అశోక్ మెదడులో ఏదో ఆలోచన మెదలింది. వెంటనే టేబిలుమీదనున్న కవర్ను తీసి దానిపైనున్న అడ్రసును చూసేడు అది ఆనందనిలయం అడ్రసే అశోక్ వెంటనే తన పాకెట్ డైరీ తీసి అందులో రాజభూషణం అడ్రసును నోట్ చేసుకున్నాడు మళ్ళీ ఆ కవరును యథాస్థానంలో వుంచేసేడు

ఫోనులో మాట్లాడడం పూర్తవగానే వినోద్ వచ్చి కూర్చున్నాడు ఇంతలో అరుణ, వాసంతి ఆ గదిలోకి వచ్చేరు

''హలో బావా — క్షేమమా?'' అని నవ్వుతూ అరుణ ఏ అరమరికలు లేకుండా వినోద్‌ని ఎలుకరించింది

వినోద్ లేచి వెళ్ళి ఆప్యాయంగా అరుణ చేతిని అందుకుని తీసుకునివచ్చి ఎదురుగానున్న సోఫాలో కూర్చుండబెట్టేడు

''అరుణా! నువ్విలా వచ్చి నన్ను పలుకరించడం

జీవిత మాధుర్యం

వల్ల నాకు ఎంత సంతోషంగావుందో నువ్వు ఊహించలేవు ''

''అలాగా అయితే నేను రోజూ వచ్చి నీతో మాట్లాడివెళ్తుంటాలే బావా ''

''చాలా థాంక్సు అరుణా! అన్నట్లు మరచా పెండ్లికూతురికి కంగ్రాచ్యులేషన్సు ''

''థాంక్‌యూ బావా ''

''అవునుగాని వినోద్ నువ్వు అమెరికా ఎప్పుడు వెళ్తున్నావు?''

''కాన్ఫరెన్సు అయిదవతారీఖున అందుకే నేను హైదరాబాదునుండి విమానంలో బొంబాయికి రెండవ తారీఖున ఈవెనింగ్ ఫ్లైట్‌లో వెళ్తున్నాను. బొంబాయి నుండి మూడవతారీఖున ప్రొద్దున్న అయిదుగంటలకున్న ఫ్లయిట్‌లో న్యూయార్క్‌కి వెళ్తున్నా ఆవిధంగా ప్లేను టిక్కెట్టు బుక్‌చేసేను ''

''బతికించేవు — మా పెండ్లికి వుంటావో లేదో అని జంకిపోయేను ''

''మీ పెండ్లి ఈ నెలాఖరున ముప్పై తారీఖున కదా — తప్పక మీ వివాహం చూసే వెళ్తాను ''

''చాలా థాంక్సు బావా విదేశాలలో ఏఏ పట్టణాలు చూసివద్దామనుకుంటున్నావు?''

''మొదట అమెరికాలో న్యూయార్కు, శాన్‌ఫ్రాన్సిస్కో, వాషింగ్టన్, ఇంగ్లాండులో లండన్ తరువాత యూరప్ వచ్చి బెర్లిన్, పారిస్, నేపిల్సు, వెన్నిస్ చూసివస్తాను ''

''వినోద్ మళ్ళీ ఎప్పటికి తిరిగివస్తావు?''

''బహుశా వచ్చేనెల ఆఖరుకు వచ్చేస్తాను అరుణా, అశోక్ మీరిరువురు రోజూ ఒకసారైనా మా అమ్మను చూసివెళ్ళమని రిక్వెస్టు అమ్మ ఒంటరితనం ఫీలవకూడదు ''

''తప్పకుండా వస్తాము — నువ్వా చింతేమీ పెట్టుకోకు,'' అన్నాడు అశోక్

అందరూ సరదాగా మునుపటిరోజులకుమల్లే మంచి స్నేహితులులా మాట్లాడుకున్నారు మధ్య మధ్యన హాయిగా నవ్వుకోడం క్రింద హాలులో కూర్చున్న కమలాదేవికి వినిపించి ఆమె హృదయంకు కొంత ఊరట కల్గింది

21

''పోస్ట్ ''

రాజభూషణం వచ్చి తన పేరున వచ్చిన ఒక పెద్ద రిజిస్టరు కవరుని సంతకం చేసి తీసుకున్నాడు హాలులోకి వచ్చి టేబిలువద్ద కూర్చుని ఉత్తరాన్ని చించకుండా ఆ కవరుని చేతిలో వుంచుకునే కాస్త ఆలోచనలో పడ్డాడు ఆ కవరు బరువుగానే వుంది దాంట్లో ఎన్నో కాగితాలున్నట్లున్నాయి పంపినవారు వినోదమూర్తి, హైదరాబాదు నుండి అని కవరుపైన వుంది ఏమయివుంటుందో కాస్త ఊహలో రాజభూషణం పడ్డాడు

వినోదమూర్తి తమ ఇంటి నుండి హైదరాబాదు వెళ్ళిపోయి అయిదునెలలు పైనే అయింది ఇంతవరకు వినోద్ లావణ్యకు ఒక్క ఉత్తరమైనా వ్రాయలేదు నెలకో ఉత్తరం ఒక్కొక్కప్పుడు రెండేసి ఉత్తరాలు తనకో, సుకుమార్‌కో జవాబుగా వినోద్ వ్రాస్తుండేవాడు కాని ఏ ఉత్తరంలోనూ లావణ్య ప్రసక్తి వినోద్ తేలేదు ''మీరు మీ భార్య పిల్లలంతా క్షేమమని తలుస్తాను మీ అందరి క్షేమసమాచారములతో తరచు ఉత్తరాన్ని వ్రాస్తుండండి,'' అన్న మాటలుతప్ప మరేమి కుటుంబ విషయమై వ్రాసేవాడుకాదు ఎక్కువభాగం ఫారమ్ గురించి, ఫ్యాక్టరీ వ్యవహారాలు గురించి వినోద్ వ్రాసేవాడు


రాజభూషణం, భార్య విశాలాక్షి ప్రోద్బలంవల్ల ఒకసారిమట్టుకు లావణ్య గురించి వినోద్‌కి ఓ ఉత్తరం వ్రాసేడు —

''అమ్మాయి లావణ్య కాస్త తొందరపాటు మనిషి, ఆవేశంపాలు కాస్త ఎక్కువే అందువల్ల వివేకాన్ని కోల్పోయి మిమ్మల్ని ఏమేమో మాటలని మా ఇంటి నుండి పొమ్మని కోపంగా అన్నదని తెల్సింది మేమెంతో విచారించేం ఇప్పుడు ఆవేశం తగ్గేక తన దురుసుతనానికి పశ్చాత్తాపపడి పరితపిస్తోంది మీరు లావణ్యను క్షమించి మనస్సులో మరే క్రోధాన్ని పెంచుకోవద్దని నేను, నా భార్య విశాల మిమ్మల్ని బతిమాలుతున్నాము ఈ విషయమై మీరో చల్లని మాటను వ్రాస్తే

కలతచెందిన అందరి మనస్సులకు ఎంతో ఉపశాంతి కల్గుతుంది,'' అని వేడుకున్నాడు వినోద్‌కి లేఖలో 'నువ్వు' అని పిలవలేకపోయేవాడు భూషణం

కాని వినోద్ తన జవాబులో ఆ విషయమై ఏమీ వ్రాయలేదు. ఎంతసేపు ఆ ఫౌండ్రీ గురించి, ఆ ఫారమ్ గురించి వాటి అభివృద్ధి గురించి సలహాలు మాత్రమే ఇచ్చేడు డబ్బుకు ఏమైనా ఇబ్బందివస్తే తనకు వ్రాయమని మాత్రం వ్రాసేడు. దానితో రాజభూషణం మరింత అశాంతికి గురైనాడు

[ఇంకా వుంది]



జి. వి. జి. పేజీ

రిజిష్టర్ చేయబడిన చిత్రాల పేర్లు


జయకృష్ణా మూవీస్ "త్రిమూర్తులు", అనిత ఆర్ట్ ఫిలిమ్స్ "తారాచంద్రులు", శ్రీ జె. ఎస్. వి. పిక్చర్స్ "సుడితరంగాలు", శ్రీ లక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ "మ్రరిసీడ – మల్లెతీగ", శ్రీ విఘ్నేశ్వర ఆర్ట్ క్రియేషన్స్ "జగద్గురు ఆదిశంకరాచార్య", శ్రీ క్రాంతి ప్రొడక్షన్స్ "గోదారి పొంగింది", గోపీకృష్ణా మూవీస్ "ధైర్య సాహస లక్ష్మి", స్నేహ చిత్రవారి "పిడపురుగులు", "అనుపమ", అంజా ఆర్ట్స్ "ఆమె చరిత్ర", ఉమాదేవి పిక్చర్స్ "వెయ్యిళ్ళ పూజారి", శ్రీ శివకామేశ్వరి పిక్చర్స్ "రత్నాల జల్లు", అజయ్ ఆర్ట్స్ "రైతన్నా మేలుకో", "ఇనుప తెరలు", అమృతా ఫిలిమ్స్ "పేదవాని కోపం", జనరంజని మూవీస్ "హరివిల్లు" జయశ్రీ చిత్ర "తెలుగు తల్లి"

పాఠ్యపుస్తకంలో శివాజీగణేశన్ ఫోటో

తమిళనాడు ప్రభుత్వం ప్రచురించిన 3 వ తరగతి తమిళ వాచకంలో 'రాజరాజచోళుని' గురించి పాఠమొకటుంది. అందులో "రాజరాజచోళన్" తమిళ సినిమాస్కోప్ చిత్రంలోని నాయకుడు శివాజీగణేశన్ ఫోటోను ప్రచురించారు.

'గంధర్వకన్య'లో ప్రభ.





లక్మే వ్యానిషింగ్ క్రీమ్‌తో 'నిన్ను ప్రేమిస్తున్నాను' అని గుసగుసలాడే చర్మం

లక్మే వ్యానిషింగ్ క్రీమ్. ఇది మేకప్‌కు, పౌడర్ చేసేకు ఎంతో చక్కనిది. మీ ముఖంపై సున్నితంగా... రక్షణనిచ్చే అనురాగ స్పర్శలా...ఏ వాతావరణంలో నైన సరే...ఎప్పుడైనా సరే...మీ రూపం అందంగా, తాజాగా, దోషరహితంగా రూపొందేందుకు.



లక్మే వ్యానిషింగ్ క్రీమ్

చర్మ రక్షణ గురించి
తెలిసినవారు

లక్మే

daCunha/L-VC/LT/5 TL



'కొత్త అల్లుడు'లో ఒక దృశ్యం.

కొంగొత్త కథను కవనంగా మార్చి కెమెరాద్వారా గానం చేయిస్తున్న బాపు

ఏదో కొత్తది కళాత్మకంగా చెప్పాలనే కాంక్ష డైరెక్టర్ బాపులో మొదట్నించీ ఉంది. అదే రాగవిపంచి. రసజ్ఞులను సంపూర్ణంగా తృప్తి పరచాలనే లక్ష్యం నిర్మాత పి. పేర్రాజులో ఉంది. అదే హృదయవీణ. అచ్చ తెలుగు వాతావరణంలో పులిదిండి, వసంతవాడ, ఉప్పిలి, దేవీపట్నం, కడియం, పాపికొండలు వగైరా రాజమండ్రి పరిసరాలలో షూటింగ్ జరుగుతున్న "తూర్పు వెళ్ళే రైలు" వర్ణ చిత్రం షూటింగ్‌ను తిలకించ డానికి రాజమండ్రికి ప్రత్యేకంగా ఆహ్వానింపబడిన పాత్రికేయులు నిర్మాత ఆతిథ్యాన్ని, ఆదరాన్ని, త్రివేణీ ఆర్ట్ పిక్చర్స్ యూనిట్‌లోని ప్రతి ఒక్కరి కృషిని మనసులో దాచుకుంటారు. దాదాపు 300 ఏళ్ళ క్రితం డచ్‌వారినుంచి ఈస్ట్ ఇండియా కంపెనీవారికి చేతులుమారి, చివరికి తెలుగువారికి సంక్రమించిన పురాతన భవనంలో ఆనాడు దుర్గా సినీటోన్ వెలసింది. విడమర్తివారు "సంపూర్ణ రామాయణం" వగైరా చిత్రాలను అలనాడు ఆ భవనంలోనే నిర్మించారు. ఇప్పుడది శ్రీ సాయీ నిలయంగా త్రివేణీ యూనిట్ వారందరికీ బస అయింది. "తూర్పుకు వెళ్ళడం

జి. వి. జి. పే జీ

అంటే పురోగమనం అనికదా పెద్దలంటారు? మా చిత్రం పేరు 'తూర్పు వెళ్ళే రైలు'. ఎడబాటు కలిగిన ప్రేయసీప్రియులకు సందేశం అందించే సాధనంగా ఉపయోగింపబడుతుంది ఈ చిత్రంలో రైలు. తమిళంలో వంద రోజులకు పైగా హౌస్‌ఫుల్ కలెక్షన్లతో నడిచి, త్వరలో రజతోత్సవం జరుపుకోబోతూన్న 'కిళక్కే పోగుం రైల్' ఆధారంగా తయారౌతూన్న ఈ చిత్రంలో ఓ గ్రామంలోని అమాయక ప్రేమికులు— పెద్దరికాలకు, మూఢ విశ్వాసాలకు బలియై ఎలా విడిపోయేదీ, చివరికి ఎలా ఎదురీది ఏకమయ్యేదీ హృదయాలకు హత్తుకునేలా చిత్రీకరిస్తున్నారు డైరెక్టర్ బాపు. ఆ గ్రామానికి ఉప్పెన వస్తే, ఓ కన్నెపిల్ల నగ్నంగా నడిరేయిలో కాగడాను చేతబట్టి ఆ ఊరి చుట్టూ ప్రదక్షిణం చేస్తే, ఆ అరిష్టం తొలగిపోతుందని అక్కడి ప్రాచీన ఆచారం. నాయిక అలా చేయవలసివస్తుంది. అది తెలిసి నాయకుని మనసు తల్లడిల్లిపోతుంది... మరో హృదయాలను కదిలించే సంఘటన... ఆ ఊళ్ళో ఎవరైనా తప్పు చేస్తే, వాళ్ళ తలగొరిగి, సున్నపుబొట్లు పెట్టి, గాడిదమీద ఊరేగించడం ఆచారం. ఒక సందర్భంలో హీరోకు అతని తండ్రి అయిన మంగలే తల గొరిగించవలసివస్తుంది. ఇలాంటి మరపురాని సన్నివేశాలెన్నో ఉన్నాయి," అని వివరించారు పేర్రాజు. ఆయన స్టీమ్‌లాంచ్ మీద విహారయాత్రలో వినిపించిన ఈ చిత్రంలోని ఏడు పాటలు ఎంతో మధురంగా ఉన్నాయి. ఆరుద్ర, జాలాది సాహిత్యంతో పోటీపడ్డట్టుగా ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం సంగీతం కూర్చారు. ఆయనతోపాటు సుశీల, శైలజ మళ్ళీ మళ్ళీ వినాలనిపించేంతటి శ్రావ్యంగా గానం చేశారు. రంగస్థలానుభవంగల జ్యోతి అనే అమ్మాయి ఈ చిత్రంలో నాయిక. ఆమె సరసన ఫిలిమ్ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ పొందిన మోహన్ నాయకుడు. ఇంకా సుమంగళి, ధనశ్రీ, సాక్షి రంగారావు, కాకరాల, రాళ్ళపల్లి, విక్రమ్‌బాబు, ప్రసాదరావు, గణేశ్వరరావు నటిస్తున్నారు. ఎమ్మియల్ సంభాషణలకర్త. ఇషాన్ ఆర్య ఛాయా గ్రాహకుడు. శిల్పం, కూర్పు, నృత్యాలను కళాకార్, రామచంద్రయ్య, రాజా—శేషు నిర్వహిస్తున్నారు. "ఈ ఏడు మూడు చిత్రాలను తీయాలని ఉంది," అని తెలియజేశారు నిర్మాత, పాత్రికేయులకు వీడ్కోలు ఇస్తూ.

RADEUS/PB/M-1



మాజా మేలైన జీవనానికి-

ప్రపంచంలోని పెద్ద పట్టణాలలో
మీరు వాడే తరహాకి చెందిన
రుచిగలది-స్ట్రాబెర్రీ, పైనాపిల్
మరియు ఆరంజ్ రుచులలో!
చల్లటి నీటిలో కలుపండి.
వెంటనే మీకొక రుచికరమైన పానీయం తయారవుతుంది.

సుఫ్లే-లస్సీ, కాక్‌టెయిల్
మొదలైన వాటితో బాగా
కలిసి పోతుంది.



మాజా అతి మేలైనది. మాజా మీరెప్పుడిచ్చినా, ఇచ్చే ప్రతి ఒక్కసారి అదివక ప్రత్యేక సందర్భమనిపిస్తుంది మీ పిల్లలు, అతిధులు దాని పండ్ల రుచిని ఇష్టపడతారు. మాజా పోషకారి-దానిలో విటమిన్ ఎ సి. & డి మరియు క్యాల్షియం ఉన్నవి. ఒక గ్లాసు మాజా పెద్దలకు ప్రతి రోజు కావలసిన 75% విటమిన్ సి ఇస్తుంది. నేడే మీ ఇంట్లో ఒక మాజా సీసా ఉంచండి.

మాజా — మీకు మరియు మీ అతిధులకు.
జీవితంలో మంచి వస్తువులు మాత్రమే
వాడే అలవాటు గల వారికి

FREE! Write for Maaza Recipe Book which tells you all about the many delicacies you can prepare with Maaza, to Parle Beverages Pvt. Ltd., MID Department, Western Express Highway, Chakala, Andheri (E), Bombay 400 093


మా అమ్మ తన సింగర్ సూయింగ్ మెషీన్‌పైనే
మా బట్టలన్నీ కుట్టి ఎంతో పొదుపుచేసింది.
మా పిల్లలు పెరుగు తున్నారు గనక
ఇప్పుడు నేనూ సింగర్ వారి మెరిట్ ద్వారా
పొదుపు చెస్తున్నాను.



మెరిట్*
సూయింగ్ మెషీన్

–ఒక జీవితకాలమంతా మన్నే నాణ్యతగలది.

...ప్రతీ మిషను ఖచ్చితంగా పనిచేసేందుకుగాను సింగర్ వారు చేసే తనిఖీలు, జీవిత కాలమంతా మన్నేందుకుగాను వారు అందజేసే సేవా సౌకర్యం అందుకు కారణాలు.



ఎక్కువ మంది ప్రజలు సింగర్‌నే ఎన్నుకోడానికి ఇవి కొన్ని కారణాలు:

అనుభవం

సింగర్ వారు ప్రపంచంలో మొదటి సారిగా వాణిజ్య కుట్టు మిషన్లు అమ్మకం ప్రారంభించారు. అంటే 125 సంవత్సరాల అనుభవం అన్నమాట. నేడు భారతదేశంలో అత్యంత పాతవైన కుట్టు మిషన్లు సింగర్ మెషీన్లే. వాటిలో కొన్నిటిని మీరు చూసే ఉంటారు.

విస్తృత శ్రేణి

విస్తృత శ్రేణిలో గల ఎన్నో కుట్టు మిషన్ల నుండి మీరు ఎన్నిక చేసుకోవచ్చు. ప్రతి వారి అవసరాలకు అనువైన అందుబాటులో ఉండే మోడల్స్ ఉంటాయి.

పథకాలు

సింగర్ వారు అనువుగా ఉండే వాయిదాలలో కొనుగోలు పథకాలను ప్రవేశ పెడుతూ ఉంటారు గనక ఒక్కసారిగా మీరు సొమ్ము చెల్లించ లేకపోతే సులభ వాయిదాలలో చెల్లించవచ్చు.

పొదుపు



మీ ఇంట్లో వారందరి బట్టల్ని మీరే కుడితే ఎంత పొదుపు చేయగలరో ఆలోచించండి. బట్టల్ని కుట్టేందుకు ఈ రోజుల్లో ఎంత ఖర్చవుతుందో చూస్తే చాలు, ఈ కుట్టు మిషన్ ఖరీదును అదే రెండేళ్ళలోగానే మీరు చెల్లించెయ్యవచ్చు అని మీకే అనిపించి తీరుతుంది.

షాపులు

సింగర్ వారికి దేశమంతటా డీలర్లున్నారు గనక మీ ఇంటికి బాగా దగ్గరలో సింగర్ షాపు ఉంటుంది లేక డీలర్ ఉంటాడు.

సేవా సౌకర్యం

సింగర్ వారి కుట్టు మిషను చిరకాలం మన్నేదిగా రూపొందించబడుతుంది. విస్తృతంగా గల సింగర్ షాపుల వలన మీ కుట్టు మిషన్ ఎల్లప్పుడూ మంచి స్థితిలో ఉంచేటట్లు చూసేందుకు నిపుణులైన వారి సేవాసౌకర్యం ఉంటుంది. జీవిత కాలమంతా మీరు సేవను పొందవచ్చును.

నిమిషానికి 1000 కుట్లు

నిమిషానికి 1000 కుట్లు కుడుతుందని తేలిన కుట్టు మిషన్ మెరిట్. మెరిట్ సూయింగ్ మెషీన్‌లో అమర్చబడే ప్రతి భాగాన్ని సింగర్ వారు కఠినంగా పరీక్షిస్తారు. ప్రతి మిషన్ ఖచ్చితంగా పనిచేసేలా తయారుచేయబడుతుంది... జీవిత కాలమంతా మన్నేలా.



ఎప్పుడూ కుట్టు దాటిపడదు మెరిట్, ఒక్క కుట్టూ దాటి పోకుండా, ఆగకుండా 4000 గంటల పాటు నడవాలని సింగర్ వారి అంచనా. నాణ్యత గురించి ఇలా శ్రద్ధ తీసుకుంటారు గనకనే సింగర్ వారికి ప్రపంచ విఖ్యాతి.

సింగర్ నుండి
మెరిట్ సూయింగ్ మెషీన్

కుడుతూ పొదుపు చేసేందుకు మదుపు

* సింగర్ కంపెనీ ట్రేడ్‌మార్క్.

CHAITRA-SM-274 TEL

మరికొన్ని కొత్త చిత్రాలు

సరోజినీ ఆర్ట్స్ కృష్ణ హీరోగా విజయ నిర్మల స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో "మోసిరమ్మం టే కొప్పి వస్తా," అనే వర్ణ చిత్రాన్ని డాక్టర్ ఎ ఎ కె. రెడ్డి, డాక్టర్ టి వి ఎం రెడ్డి, డాక్టర్ ఎస్ డి అహమద్, డాక్టర్ నటేశన్, ఎం ఎ అజీజ్ నిర్మిస్తారు మే నెలలో పాటలు రికార్డు చేయబడతాయి

రామ చిత్ర 'కరుణామయుడు' విజయ చందర్ హీరోగా బాపు దర్శకత్వంలో ఆర్. డి రెడ్డి, శ్రీమతి జయలక్ష్మి నిర్మించే వర్ణ చిత్రానికి ముళ్ళపూడి వెంకటరమణ రచయిత మహదేవన్ సంగీత దర్శకుడు

రాధా చిత్ర జూన్ జూలై మాసాలలో విదేశ పర్యటానంతరం హీరో విజయచందర్ నిర్మించే వర్ణ చిత్రానికి బాపు దర్శకుడు ముళ్ళపూడి వెంకటరమణ రచయిత

అనిల్ ప్రొడక్షన్స్ ప్రముఖ దర్శక నిర్మాత తాతినేని ప్రకాశరావు ఆయన తనయుడు

పై వారమే
బాసు ఛటర్జీ తో
ఇంటర్వ్యూ

* జి. వి. జి. పేజీ *

టి ఎల్ ఎ ప్రసాద్ దర్శకత్వంలో రెండు వర్ణ చిత్రాలు నిర్మిస్తారు ఏప్రిల్ 19 నుంచి 21 వరకు మద్రాసులో, ఏప్రిల్ 24 నుంచి మే 19 వరకు విజయవాడ సమీపంలోని ఇందుపల్లి గ్రామంలో ఒకే షెడ్యూల్‌లో తయారయ్యే "కుడి ఎడమైతే" చిత్రానికి దాసరి నారాయణరావు కథ, దాసం గోపాలకృష్ణ మాటలు రాశారు నూతన్ ప్రసాద్, జయలక్ష్మి, హరిప్రసాద్ ఆదిగాగలవారుంటారు జూలై 20 నుంచి ఎన్ టి ఆర్, జయప్రద, సత్యనారాయణ మున్నగువారితో నిర్మించే చిత్రం సెప్టెంబర్‌కు పూర్తవుతుంది ఈ చిత్రం ఎక్కువభాగం గోవాలో తయారవుతుంది కథ మహేంద్రన్ మాటలు జంధ్యాల పై రెండు చిత్రాలకూ సంగీతం రమేష్‌నాయుడు ఛాయ పి దేవరాజ్ శిల్పం తోట కూర్పు కణ్ణన్ సహకార దర్శకులు యు ఎస్ వి పాణి, వి ప్రసాద్

అప్సర ఆర్ట్స్ ఎన్ ఎస్ మూర్తి సమర్పణలో నాశిరాజు ప్రకాశం నిర్మించే "బొమ్మల కొలువు" వర్ణ చిత్రానికి మార్చి 26న "పూనకం పూనిందోయమ్మ" అనే ఆత్రేయ గీతాన్ని ఎస్ రాజేశ్వరరావు సంగీతంలో సుశీల, బాలు గానం చేయగా రికార్డు చేయబడింది

చంద్రమోహన్, జగ్గయ్య, కవిత, జయమాలిని ముఖ్య నటవర్గం బొల్లిముంత సంభాషణలు భాస్కరరావు ఛాయ, కళాధర్ శిల్పం, మోహన్ కూర్పు, వెంకటేశ్వరరావు కృష్ణారావు సహకార దర్శకత్వం నెఱపే ఈ చిత్రానికి కొమ్మినేని దర్శకుడు

గ్రహణం విడిచింది

లోగడ "వింత కథ" చిత్రానికి ప్రతిభావంతంగా దర్శకత్వం నెఱపిన వి ఎస్ బోసుబాబును చాలాకాలం తర్వాత మళ్ళీ బిజీ అయిపోయారేమని నేనడిగిన ప్రశ్నకు "నా కొత్త చిత్రం పేరే మీ ప్రశ్నకు జవాబు," అన్నారు ఆయన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో "గ్రహణం విడిచింది" అనే వర్ణ చిత్రాన్ని కల్యాణచక్రవర్తి పిక్చర్స్ పతాకంలో హైదరాబాద్ వాస్తవ్యులు జి ఆర్ నాగేశ్వరరావు నిర్మిస్తారు మురళీమోహన్, నూతన్‌ప్రసాద్, గోకిన రామారావు, పి ఎల్ నారాయణ, రాళ్ళపల్లి, కవిత, కొత్త నటులు విజయశంకర్, వి వి చందర్ పాత్రధారులు దాసం గోపాలకృష్ణ రచయిత రమేష్‌నాయుడు సంగీతం, వి ఎస్ ఆర్ స్వామి ఛాయ, కళాధర్ శిల్పం, అంకిరెడ్డి కూర్పు తెర వెనుక హంగులు ఏప్రిల్‌లో పాటల రికార్డింగ్, జూన్ జూలైలలో షూటింగ్ జరుగుతాయి

బాలచందర్ చిత్ర తరంగిణి

"మరో చరిత్ర" చిత్రానికి ఆంధ్ర ప్రేక్షకులు ఇచ్చిన ప్రోత్సాహంతో డైరెక్టర్ కె. బాలచందర్ తన తెలుగు, తమిళ చిత్ర నిర్మాతలందరి చేతా తెలుగు చిత్రాలు తీయించి, వరుసగా విడుదల చేయించడానికి సన్నాహాలు చేస్తున్నారు.

"ఇది కథ కాదు": చక్కటి పాటలు, జీవితానికి అద్దంపట్టే — కదిలించే కథ వుండీ కూడా "ఇది కథ కాదు" అనిపించే దృశ్యకావ్యానికి భారత్ ఫిలిమ్స్ టి. విశ్వేశ్వరరావు నిర్మాత జయసుధ, కమలహాసన్, శరత్‌బాబు, చిరంజీవి ముఖ్య భూమికలు నిర్వహించారు. ఇదే సంస్థ అక్టోబర్ నెలలో పీలేరు, చింతపల్లి, జైపూర్ వగైరా ప్రదేశాలలో నిర్మించే చిత్రంలో కృష్ణంరాజు, జయసుధ నాయకా నాయికలు. ఈ చిత్రం తమిళంలోనూ తయారౌతుంది. కృష్ణంరాజు తమిళ చిత్రంలోనే కాక బాలచందర్ దర్శకత్వంలో నటించడమూ ఇదే తొలిసారి.

రంజిత్ ఆర్ట్స్: కామారి రంజిత్‌కుమార్ నిర్మించే వర్ణ చిత్రానికి మార్చి 29 న "ఎప్పుడో ఏదో చూసి" అనే సుశీల, బాలు పాడిన ఆత్రేయ గీతం ధ్వనిముద్రిక చేయబడింది. నాగార్జునసాగర్ పరిసరాలలో పూర్తిగా ఔట్‌డోర్‌లో మే నుంచి షూటింగ్ జరుగుతుంది. ఆడది అబలకాదు; ఆదిశక్తి — అని నిరూపించే గ్రామీణ కథావస్తువు గల ఈ ప్రతీకార చిత్రం తమిళంలోనూ తయారవుతుంది.

"అందమైన అనుభవం": ప్రేమాలయా వారి ఈ చిత్రం ఒక పాటల పందిరి. సన్నివేశాలలో మాటలకన్నా పాటలకే ప్రాధాన్యత ఇచ్చి, సింగపూర్, మలేషియాలలో ఆర్. వెంకట్రామన్ నిర్మించిన సంగీత ప్రధానమైన తొలి తెలుగు చిత్రం. కమలహాసన్, జయప్రద, రజనీకాంత్, మిత్రులతో పాటు ఒక టాప్ హీరోయిన్ కూడా ఈ చిత్రంలో కనిపిస్తుంది. ఇదే సంస్థ పాశ్చాత్య దేశాలలో నిర్మించే తొలి తెలుగు చిత్రం "పడమటిగాలి". జూన్ 10 నుంచి జూలై 15 వరకు లండన్, రోమ్, ఫ్రాన్స్, జర్మనీ, స్విట్జర్లాండ్, మాంచెస్టర్‌లలో ఒకే షెడ్యూల్‌లో పూర్తవుతుంది. కమలహాసన్, శ్రీదేవి ప్రధాన పాత్రధారులు. ఈ చిత్రానికి మార్చి 30 న ఆత్రేయ రాసిన "ఐ లవ్ ఇండియా మోర్ దెన్ యు డియర్", "ఐ లవ్ యు మై డియర్, ఫర్ యు లవ్ ఇండియా" అనే యుగళగీతం (సుశీల, బాలు) రికార్డ్ చేయబడింది. తూరుపు కొండల నునుపును చూపే వినోదాత్మకమైన ప్రేమ కథ ఇది.

"గుప్పెడు మనసు": కళాకేంద్రా వారి చిత్రం. పిడికిలిమించని హృదయంలో కడలిని మించిన ఆశలు పెంచుకునే సామాన్య మానవుడి తాత్కాలికమైన ఉద్రేకానికి ఫలితాన్ని చూపించే ప్రయోజనాత్మకమైన చిత్రం. సుప్రసిద్ధ తమిళ నటి సుజాతతోపాటు సరిత, శ్యామల, శరత్‌బాబు, నారాయణరావు, రమణమూర్తి ప్రభృతులేకాక రచయిత గణేశ్‌పాత్రో ఒక విచిత్రమైన పాత్రలో కనిపించడం మరో విశేషం. ఇదే సంస్థ నిర్మిస్తున్న మరో చిత్రం "మనిషికి మరోవైపు" హాస్యరస ప్రధానమై, చక్కటి సందేశం గల సంగీతవల్లరి. లోగడ "బొమ్మా-బొరుసు" చిత్రానికి దర్శకత్వం నెరపిన బాలచందర్ ఈ చిత్రంలో మనిషిలోని బొమ్మను, బొరుసును చూపిస్తారు. రజనీకాంత్ ద్విపాత్రాభినయం అదనపు ఆకర్షణ.

పై చిత్రాలకు తెర వెనుక కృషీవలుడు: కె. బాలచందర్ తెలుగులో దర్శకత్వం వహిస్తున్న చిత్రాలన్నిటికీ స్క్రీన్‌ప్లేతోపాటు కథలు కూడా (ఒకటి రెండు తప్ప) ఆయనే రాశారు. గణేశ్‌పాత్రో మాటల రచయిత. ఆత్రేయ పాటలు రాశారు. ఎం. ఎస్. విశ్వనాథం సంగీత దర్శకుడు. ఛాయ, కూర్పులను లోకనాథ్, కిట్టూ నిర్వహిస్తున్నారు.

"ఇదో చరిత్ర" కె. బాలచందర్ దర్శకత్వంలో ఆర్. వి. గురుపాద నిర్మిస్తున్న చిత్రంలో రజనీకాంత్, సరిత ముఖ్య పాత్రలలోనూ, కమలహాసన్ గెస్ట్ పాత్రలోనూ కనిపిస్తారు. ఆరుద్ర రచయిత విజయభాస్కర్ సంగీత దర్శకుడు. కూర్పు: సంజీవి. కాలగర్భంలో కలిసిపోయిన చరిత్రహీనులలోని కొందరి చీకటి చరిత్రే ఈ చిత్ర ఇతివృత్తం.



'ముత్తయిదువ'లో కృష్ణ, జయచిత్ర.

దక్షిణ భారత చలనచిత్ర చరిత్రను మార్చిన కె. బాలచందర్ తెలుగువారిపై చూపిస్తున్న ఈ మమకారానికి, తెలుగు భాషపై గల అభిమానానికి తెలుగువారు గర్వించక తప్పదు.



'కెప్టెన్ కృష్ణ'లో జ్యోతిలక్ష్మి.

విజయ

కొందరు కొత్త నటీనటులను పరిచయం చేస్తూంటే, కొత్త దర్శకులను పరిచయం చేసే ఘనత విజయబాపినీడుకు దక్కింది. "కొత్త దర్శకుని నియమించుకున్నప్పుడు కొత్త నటీనటులు కాక అనుభవజ్ఞులైన తారలను ఎన్నుకుంటేనే — మేము రూపొందించిన కథను కొత్త దర్శకుడు ఏకాగ్రతతో సెల్యులాయిడ్‌పై మలచడానికి వీలవుతుంది," అన్నారు విజయబాపినీడు. ఆయన నేతృత్వంలో మాగంటి రవీంద్రనాథ్ చౌదరి నిర్మించిన శ్యాంప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ తాజా చిత్రం "విజయ"కు దుర్గానాగేశ్వరరావు దర్శకుడు. సుదర్శన్ థియేటర్‌లో ప్రొజెక్షన్ చూశాక "మీ 'బొమ్మరిల్లు' చిత్రంలోనూ, ఈ 'విజయ' చిత్రంలోనూ తమిళ నటుడు రాజన్‌బాబు (మురళిరాజన్) ఉండడానికి ప్రత్యేక కారణమేమైనా ఉందా?" అని అడిగాను. 'బొమ్మరిల్లు' చిత్రంలో రాజన్‌బాబుకు ఉన్నవి తక్కువ సీన్‌లయినా — ఆడియన్స్ నించి మంచి రెస్పాన్స్ వచ్చింది. అతను తెరమీద కనిపిస్తే చాలు—జనం ఈలలు వేసేవారు. మరో విషయం — మురళిరాజన్ ఏ భాషా చిత్రానికైనా ఏడువేల రూపాయలకన్నా ఎక్కువ పారితోషికం పుచ్చుకోడు. అది ఆయన ఫిక్స్‌డ్ రేటు. అసలు తమిళ చిత్రాల మార్కెట్ మన మార్కెట్‌కన్నా పెద్దది. సింహళం, మలేషియాలాంటి చోట్లకు విస్తరించి ఉన్నా—తమిళ నటీనటులు పుచ్చుకునే పారితోషికం మన తెలుగు నటీనటులు పుచ్చుకునే పారితోషికంలో సగంకన్నా తక్కువే. మనవాళ్ళు ఒక్క పిక్చర్ సక్సెస్ అయితే చాలు అమాంతంగా రేటు పెంచేస్తారు. తమిళ నటీనటులు అలా కాదు," అన్నారు విజయబాపినీడు. 'విజయ' చిత్రంలో మురళీమోహన్, సరిత, మోహన్‌బాబు, రావు



'అందాల రాశి'లో రతి, రాజకుమార్

*** జి. వి. జి. పేజీ ***

గోపాలరావు, అల్లు రామలింగయ్య, నూతన్‌ప్రసాద్, రాజన్‌బాబు, చిట్టిబాబు, రమాప్రభ, విజయలలిత, హలం, ఛాయాదేవి, అనిత, పండరీబాయి పాత్రధారులు. జంధ్యాల సంభాషణలకర్త. చక్రవర్తి సంగీత దర్శకుడు. జి.కె.రాము ఛాయాగ్రాహకుడు. కూర్పు, శిల్పం, సహకార దర్శకత్వాలను కె.సత్యం, మాదవనేని కళాధర్, రమణమూర్తి నిర్వహించారు.

ముత్తయిదువలో అపవాదు

రవిని సత్యం తన గదిలోకి బరబరా లాక్కొచ్చి, పెయింటింగ్ మీదున్న తెర తొలగించాడు. అందులో సత్యం ముఖంమీద రంగుపోసి వుంది. 'ఏరా, ఏమిటిది? నన్నవమానించడానికా, నామీద మీకున్న అసహ్యాన్ని నిరూపించడానికా?" గద్దించాడు సత్యం.

'అన్నయ్యా! నువ్వూ, వదినా కలిసిమెలిసి అన్యోన్యంగా వుండాలన్న అభిమానంతో యెంతో కష్టపడి మీ ఇద్దరి బొమ్మలూ ప్రక్కప్రక్కనే వేశాను. కాని, బొమ్మలో కూడా మీ పక్కన వుండటం ఆమెకిష్టంలేదని నేనెన్నడూ అనుకోలేదన్నయ్యా!" అన్నాడు రవి.

"ఛీ! నోర్ముయ్! మర్యాదగా ఇక్కడ్నించి వెళ్ళిపో! వెళ్ళవా? సరే. నేనే వెళ్తాను."

"అన్నయ్యా! వద్దన్నయ్యా వద్దు. ఇది కేవలం ఇల్లు మాత్రమే కాదు, పవిత్రమైన దేవాలయం. నువ్వొక ఆరాధ్యదైవానివి. ఆరాధించేవాళ్ళు అనేకమంది రావచ్చు, పోవచ్చు కాని, దేవాలయాన్ని దేవుడు విడిచిపెట్టి పోకూడదన్నయ్యా! నేనే వెళ్తాను. కాని, నువ్వేసిన రంగు మాత్రం నా గుండెల్ని యెప్పుడూ దహిస్తూనే వుంటుంది. వస్తానన్నయ్యా! నిజం రుజువైననాడే మళ్ళా మీకు కనిపిస్తాను," అని వెళ్ళిపోతూన్న రవి వంకే నిశ్చేష్టుడై చూస్తూ నిలుచుండిపోయాడు సత్యం.

కృష్ణ, రంగనాథ్, బాలయ్య, కాంతారావు, పద్మనాభం, త్యాగరాజు, రామ్మోహన్, జయచిత్ర, విజయలక్ష్మి, రమాప్రభ, జయమాలిని, చంద్రమోహన్ (గెస్ట్) ప్రభృతులతో ఎ.సి.త్రిలోక్‌చందర్ దర్శకత్వంలో జి.వెంకటరత్నం నిర్మించిన ప్రసన్నలక్ష్మి పిక్చర్స్ "ముత్తయిదువ" వర్ణ చిత్రానికి లక్ష్మాచార్య రచయిత. మహదేవన్ సంగీత దర్శకుడు. సహదర్శకుడు పి.బ్రహ్మానందరావు. సహకార దర్శకుడు కృష్ణమోహన్.



'ఒక చల్లని రాత్రి'లో చంద్రమోహన్, మాధవి.

జి. ఏ. జి. పేజీ

డైరెక్టర్ కె. రాఘవేంద్రరావు
కొత్త చిత్రాలు

"సింహబలుడు" స్కోప్ కలర్ చిత్రం అనంతరం ఎన్. టి. ఆర్. తో డాక్టర్ డి. వి. ఎస్. రాజు సమర్పించే తిరుపతి ప్రొడక్షన్స్ "కలియుగ రాముడు" సాంఘిక వర్ణ చిత్రానికి డి. వి. నరసరాజు రచన చేస్తున్నారు. నిర్మాత : డి. శ్రీరంగరాజు. నిర్మాణ నిర్వహణ : డి. బలరామరాజు.

కె. కృష్ణమోహనరావు నిర్మాతగా కోటగిరి గోపాలరావు సమర్పించే విజయ క్రియేషన్స్ వర్ణ చిత్రంలో కృష్ణ, జయప్రద నాయకానాయికలు.

కె. ముఖర్జీ నిర్మించే ఠాగూర్ ఆర్ట్స్ వర్ణ చిత్రంలో మురళీమోహన్ హీరో. చక్రవర్తి సంగీత దర్శకుడు.

సినిమా

హాస్య నటుడుగా
రాణిస్తున్న విదూషకుడు

తెలుగు చిత్రాలలో హాస్యానికి ఒక ప్రత్యేకతను తెచ్చే ప్రయత్నంలో సారథి కృతకృత్యులవుతున్నారని, ఆయన రాణించిన పాత్రలు తెలుపుతున్నాయి.

"భక్త కన్నప్ప"తో కాశిగా ప్రేక్షకుల మెప్పును బడసిన సారథి... "జగన్మోహిని" చిత్ర విదూషకుడుగా మరింత ప్రసిద్ధి పొందారు.

హాస్యరసాన్ని పోషించడం తేలికయిన విషయం కాదు. తను నవ్వకుండా... డెలివరీతో... అభినయ పాటవంతో ప్రేక్షకుడిని నవ్వించగల సమర్థత ఎవరికి వుంటుందో... అతడే నిజమైన హాస్య నటుడు. స్థిరంగా కొన్నేళ్లపాటు నిలబడే విదూషకుడు.

సారథి నటజీవితం ప్రారంభమై 18 ఏండ్లు దాటినా... వైభవ జీవితం యిటీవలే స్టార్ట్ అయ్యింది.

సారథిని ముఖాముఖీ చూస్తే... గంభీరంగా, సెజర్యుడు మనిషే అనేడి భావం కలుగుతుంది. ముఖానికి రంగు పూసిన తరువాత... తెరపై కనిపించే సారథి గిన్నిత్తుగా నవ్విస్తాడు.

ఈ స్థాయికి రావడానికి రెండు దశాబ్దాలు పట్టినా... యిప్పుడు అనుభవిస్తున్న దశ సారథికి మానసిక ఆనందాన్ని కలిగిస్తున్నది.

ప్రస్తుతం సారథి నటిస్తున్న చిత్రాలలో, హాస్యనటుడుగానేగాక, కామెడీ విలన్‌గా కూడా పాత్ర పోషణ చేస్తున్నట్లు తెలిసింది.

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్, సురేష్ ప్రొడక్షన్స్, డి. వి. ఎస్. ప్రొడక్షన్స్, విఠల్ ప్రొడక్షన్స్, నవశక్తి పిక్చర్స్, ఎస్. వి. ఎస్. ఫిలింస్, శశి మూవీస్, హేమా ఆర్ట్స్, విజయలక్ష్మి క్రియేషన్స్, జయకృష్ణ మూవీస్, గోపీకృష్ణ మూవీస్ — ఇవిగాక, మరో అయిదు చిత్రాలలో సారథిని ప్రధాన హాస్యనటుడుగా ఎంపిక చేసినట్లు తెలిసింది.

అనుకరించడం అంటే సారథికి అలర్జీ. పాత్ర స్వభావాన్నిబట్టి, దర్శకుడు యిచ్చే సూచనకు అనుగుణంగా తన ధోరణిలో నటించడం తన సిద్ధాంతమని సారథి తెలిపారు.

స్వర్గీయ రేలంగి, రమణారెడ్డిగార్లను యిన్స్పిరేషన్‌గా తీసుకుని...తన పద్ధతిలో పాత్రను పోషించడానికి సారథి ప్రయత్నిస్తున్నట్లు... ఆయన నటించిన పాత్రలు నిరూపించాయి.

శ్రీయుతులు కృష్ణంరాజు, బాపు, విఠలాచార్య, విశ్వనాథ్, రాఘవేంద్రరావు, ప్రత్యగాత్మ, హేమాంబరధరరావు, కొమ్మినేని వంటి ప్రముఖుల చేయూత తన నేటి స్థితికి కారణం, అంటారు సారథి.

శ్రీ దాసరి దర్శకత్వంలో తనకు అవకాశం లభిస్తుందన్న ఆశాభావాన్ని సారథి వెల్లడించారు.

మాధవీ చిత్ర
మొదటి చిత్రం మొదలైంది

ప్రముఖ నటుడు శ్రీ గిరిబాబు ఓ చక్కటి కుటుంబ కథను వ్రాశారు. ఆ కథను ప్రముఖ దర్శకుడు శ్రీ కె. వాసుకు వినిపించారు. వాసుగారికి నచ్చింది. గిరిబాబుగారి కథ చిత్రరూపం దాల్చింది. మార్చి 31వ తేదీ విజయా గార్డెన్స్‌లో ఈ చిత్రానికి సంబంధించిన సాంగ్ రికార్డింగ్ జరిగింది. ఆ రోజు మూడు పాటలను రికార్డు చేశారు సంగీత దర్శకుడు శ్రీ చక్రవర్తి. సుశీల, బాలు ఒకటి (నాగభైరవ వ్రాశారు), సుశీల, ఆనంద్ మరొకటి, బాలు ఇంకొకటి పాడారు.

ఏప్రిల్ ఆరు నుంచి మే ఆరు వరకు జరిగే ఒకే ఒక షెడ్యూల్‌తో చిత్రం పూర్తవుతుంది. ఈ షూటింగ్ శ్రీ గిరిబాబు స్వగ్రామం రావినూతలలో జరుగుతుంది.


మాధవీ చిత్ర పతాకం క్రింద శ్రీమతి వై. శ్రీదేవి నిర్మిస్తున్న ఈ ఫామిలీ సెంటిమెంటల్ చిత్రంలో శారద, శ్రీధర్ ఒక జంటగా, గిరిబాబు, గీత మరొక జంటగా, ప్రసాద్‌బాబు, కవిత ఇంకొక జంటగా నటిస్తున్నారు. విలన్‌గా దాం. రంగారావు, అమ్మగా నిర్మల నటిస్తున్నారు.

శ్రీ గిరిబాబు కథకు సంభాషణలు శ్రీ జంధ్యాల, స్వరాలు శ్రీ చక్రవర్తి, ఛాయాగ్రహణం శ్రీ వెంకట్, కళ శ్రీ యం. రంగారావు, కూర్పు శ్రీ కందస్వామి, సహకార దర్శకత్వం శ్రీ యన్. రామచంద్రరావు, నిర్మాణ వ్యవహారాలు శ్రీ శ్రీనివాస్ సమకూరుస్తున్నారు.

'అల్లావుద్దీన్ అద్భుతదీపం'లో జయశ్రీ. టి.



సినిమా



'సన్నాయి అప్పన్న'లో శోభన్‌బాబు, చలం.

సౌందర్‌రాజన్ కోరిక

తమిళ చిత్రరంగంలో తిరుగులేని గాయకుడిగా ప్రసిద్ధి గాంచిన టి. యం. సౌందర్‌రాజన్‌కు తెలుగు పాటలు పాడాలని చాలా ఆశగా వున్నదట. ఇటీవల దేవర్ ఫిలిమ్స్ "అమ్మ ఎవరికైనా అమ్మే" చిత్రం రికార్డింగ్ జరుగుతుండగా, అరవంలో ఆ చిత్రానికని ఒక పాట పాడడానికి వచ్చిన టి. యం. యస్. దర్శకుడు శ్రీ ఆర్. త్యాగరాజన్‌తో ఇలా చెప్పారు. "తెలుగువాళ్ళు వచ్చి అరవంలో పాడగాలేంది, నేను తెలుగులో పాడకూడదా? ఇదివరకు చాలా తెలుగు పాటలు పాడాను. అందరూ నా స్వరాన్ని మెచ్చుకునేవారే కానీ, నాన్ను ఇచ్చుకునేవారే కన్పడడంలేదు. ఒక మధుర స్వరాన్ని వుపయోగించుకునేందుకు సందేహం ఎందుకో నా కర్థంకావడంలేదు" అన్నారు. టి. యం. యస్. చెప్పిందాంట్లో నిజం లేకపోలేదు. తమిళంలో కొన్ని పాటలు (కష్టమైనవి) పాడాలంటే వారే పాడాలి. మరొకరు పాడలేరు. పాడినా మెప్పించ లేరనేది సత్యం. ఇప్పుడు తమిళంలోనే ఆ గళాన్ని వుపయోగించుకునేవారు తక్కువయ్యారు. ఇక తెలుగులో అంటే ఏం చెప్పగలం? అరవ ఘంటసాల టి. యం. యస్. కోరిక అతిత్వరలో నెరవేరాలని ఆశిద్దాం.

'ఇది కథ కాదు'లో జయసుధ, శరత్‌బాబు.



శోభన్ చిత్రమాలిక

ప్రజా దర్శకుడు శ్రీ దాసరి నారాయణరావు దర్శకత్వంలో యువచిత్ర నిర్మిస్తున్న వర్ణ చిత్రంలో శ్రీ శోభన్ పాత్ర కొత్త పుంతలు త్రొక్కింది. శ్రీ కె. నరసింహానాయుడ సమర్పణలో శ్రీ కె. మురారి నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్రీ శోభన్‌కు జంటగా తమిళ సుజాత, కొత్తలంక పద్మ నటిస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ ఇటీవలె రాజమండ్రికి సమీపంలో ప్రారంభమైంది.


శ్రీ విక్టరీ మధుసూదనరావు దర్శకత్వంలో అంజలీ పిక్చర్స్ నిర్మిస్తున్న "చండీప్రియ" నవలలో నాయక పాత్రను పోషిస్తున్నారు శ్రీ శోభన్. శ్రీ ఆదినారాయణరావు నిర్మిస్తున్న ఈ చిత్రంలో వారి సరసన జయప్రద నటిస్తూంది. ఈ చిత్రం రికార్డింగ్ ముహూర్తం ఉగాదినాడు జరిగింది.

యూస్సీ ఎంటర్‌ప్రైజెస్ శ్రీ దాసరి నారాయణరావు దర్శకత్వంలో నిర్మించే "సిరిపురంలో సిన్నోడు"లో శ్రీ కుమారస్వామి ఫిలింస్ శ్రీ రాజాచంద్ర దర్శకత్వంలో నిర్మించే చిత్రంలో, అన్నపూర్ణ సినీ ఎంటర్‌ప్రైజెస్ పతాకం క్రింద శ్రీ క్రాంతికుమార్ శ్రీ కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో నిర్మించే చిత్రంలో, రాజా ఆర్ట్స్ ఎంటర్‌ప్రైజెస్ నిర్మించే చిత్రంలో శ్రీ శోభన్ వెరైటీ పాత్రలను పోషిస్తున్నారు.

ప్రముఖ నటుడు శ్రీ ప్రభాకరరెడ్డి వ్రాసిన "కార్తీకదీపం" చిత్రంలో, సమతా ఫిలింస్ "జూదగాడు" చిత్రంలో, సురేష్ రామానాయుడు గారి "మండేగుండెలు" చిత్రంలో, వైవిధ్యం వున్న పాత్రలను పోషిస్తున్నారు శ్రీ శోభన్‌బాబు. పై మూడు చిత్రాలు పూర్తికావచ్చాయి.

అజాత శత్రువు

సినీమా రంగంలో అజాత శత్రువులు (శత్రువులే లేనివారు) చాలా కొద్దిమందే వున్నారు. అలాంటివారిలో శ్రీ చటర్జీ ఒకరు. ఆడంబరంలేని ఆణిముత్యం శ్రీ చటర్జీ. నిర్మలమైన నవ్వు, నిష్కపటమైన నడవడిక ఈ రెండింటికి ప్రత్యక్ష నిదర్శనమే శ్రీ చటర్జీ. శ్రీ శోభన్‌బాబుతోనే చిత్రాలు తియ్యాలి అన్న దృఢనిశ్చయంతో వున్న నిర్మాతల్లో ముందుగా శ్రీ చటర్జీ పేరునే చెప్పుకోవాలి. మంచున్న మనిషి కనుకనే వారి "మల్లెపూవు" గుభాళించింది. సంఘీభావానికి శ్రీ చటర్జీ దగ్గరి బంధువు అనడానికి వారి బ్యానరు "సమత" ఒక చక్కటి నిదర్శనం. ప్రస్తుతం శ్రీ చటర్జీ శ్రీ విక్టరీ మధుసూదనరావు దర్శకత్వంలో శ్రీ శోభన్‌తో "జూదగాడు" చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం కొంత షూటింగ్ ఇటీవల కేరళలో జరిగింది. "ఏప్రిల్, మే నెలల్లో జరిగే వర్క్‌తో చిత్రం పూర్తవుతుంది" అన్నారు శ్రీ చటర్జీ. "జూదగాడు" చిత్ర నాయకుడు శ్రీ శోభన్ అయితే, నాయిక పాత్రను జయసుధ ధరిస్తూంది. "జేబుదొంగ" తెచ్చిన కీర్తి, కనకం మళ్ళీ "జూదగాడు" తెస్తుందనే నమ్మకం ఈ కళానికి వుంది.


Add more
to your life
Nova Cola
DRINK
Nova Cola
Drink
Nova Cola*
*Artificially flavoured

కలిసొచ్చిన కాంబినేషన్ !

శ్రీ అక్కినేని, శ్రీ విక్టరీ కలిసి పనిచేసిన చిత్రాలు (90 శాతం వరకు) విజయాన్ని సాధించాయి. శ్రీ నాగేశ్వరరావు నటించిన ఎక్కువ చిత్రాలను డైరెక్టు చేసినదికూడ శ్రీ మధుసూదనరావే. ఈ కాంబినేషన్‌లో వెలువడిన చిత్రాలన్నీ విజయాన్ని చవిచూడడానికి కారణం ... ఇద్దరిలో వున్న అండర్‌స్టాండింగే.

''అండమాన్ అమ్మాయి''! విక్టరీ ... అక్కినేని కలిసి పనిచేసిన మరో మంచి చిత్రమే వినస్ కంబైన్స్ వారి ''అండమాన్ అమ్మాయి'' కలర్ చిత్రం.

ఈ చిత్రాన్ని చూస్తుంటే ... చక్కటి అనుభూతి కలుగుతుంది. చిత్రం ఆద్యంతం



'సుద్దుల కొడుకు'లో అక్కినేని, గుమ్మడి

ఆసక్తికరంగా, మధురమనోహరంగా రావడానికి కథకన్నా కథనం ప్రాబల్యం వహించింది అని చెప్పాలి.

అండమాన్ అందాలతోబాటు, బలీయమైన కుటుంబ గాథ ''అండమాన్ అమ్మాయి'' చిత్ర విజయానికి ప్రధాన కారణం అవుతుంది.

తతిమ్మా చిత్రాలలోవలె గాక ... యీ చిత్రంలోని ప్రతి పాటకు సన్నివేశబలం వుంది. పాటలు ఎంత మధురంగా వున్నాయో, ఆచార్య ఆత్రేయ రచించిన మాటలు అంత భావగర్భితంగా వుండడం ... యిటీవలి చిత్రాలలో కానరాని విశేషం.

''అండమాన్ అమ్మాయి'' వర్ణ చిత్రంలో ప్రస్తుమార్కు లొచ్చేది శ్రీ అక్కినేనికే. ఎందుకంటే ... ఆయన మనసుకు నచ్చిన పాత్రను పోషించారుగనుక. ప్రేక్షకులు ఎలాంటి అక్కినేనిని ఆశిస్తారో, అలాంటి పాత్రను పోషించారుగనుక.

దర్శకుడు మధుసూదనరావుకు ''నెంబర్

సినిమా

వన్'' స్థానం, అగ్రనటి వాణిశ్రీకి ప్రథమ స్థానం యివ్వాలి.

''అండమాన్ అమ్మాయి'' వర్ణ చిత్రానికి మహదేవన్ సంగీతాన్ని, ఆచార్య ఆత్రేయ రచనను, బాలకృష్ణ ఛాయాగ్రహణాన్ని, జి. వి. సుబ్బారావు శిల్పాన్ని నిర్వహించారు.

శ్రీ టి. గోవిందరాజన్ నిర్మించిన, శ్రీ టి. వి. కె. శాస్త్రి సహనిర్మాతగా వ్యవహరించిన ''అండమాన్ అమ్మాయి'' చిత్రానికి నవయుగ పంపిణీదారులు.

ఈ చిత్రంలో చంద్రమోహన్, లక్ష్మిశ్రీ, ప్రభాకరరెడ్డి, అల్లురామలింగయ్య, రమాప్రభ సహాయ పాత్రధారులు.

''కలిసొచ్చిన కాంబినేషన్''గా ''అక్కినేని... విక్టరీ''ని ప్రేక్షకులు మరోసారి ఋజువుచేస్తారు.

అందరితో పనిచేస్తున్న ''విక్టరీ''

తెలుగు చలనచిత్ర రంగంలో దర్శకశాఖలో ''స్టడీ'' మార్కెట్ వున్నది ఎవరికో తెలుసా ? శ్రీ మధుసూదనరావుకే.

దాదాపు రెండు దశాబ్దాల అనుభవాన్ని గడించిన శ్రీ విక్టరీ యిప్పటికీ అగ్రశ్రేణి దర్శకుడుగా ప్రకాశించడం... గమనార్హం.

ఈ సంవత్సరం విక్టరీ అందరితో పని చెయ్యడం మరో విశేషం.

శ్రీ ఎన్టీఆర్‌తో నిర్మాత శ్రీ ఆర్. గోపాల్ (లక్ష్మివిష్ణు ప్రొడక్షన్స్) తలపెట్టిన ''సూపర్‌మాన్'' చిత్రాన్ని, శ్రీ అక్కినేనితో ''అండమాన్ అమ్మాయి'' చిత్రాన్ని, శ్రీ శోభన్‌తో సమత ఆర్ట్సు ''జూదగాడు'', అంజలి పిక్చర్స్ ''చండీప్రియ'' చిత్రాలను, శ్రీ కృష్ణంరాజుతో ''అదాలత్'' తెలుగు చిత్రాన్ని, నిర్మాత శ్రీ విజయకుమార్ జయసుధ...మురళీమోహన్‌తో నిర్మిస్తున్న చిత్రాన్ని... విక్టరీ చేస్తున్నారు.

ఇది విన్నారా ?

★ ఫటాఫట్ జయలక్ష్మికి భయంకరమైన సన్నివేశాలను తెరమీద చూడటమంటే చాలా భయమట. అలాంటి సన్నివేశాలు తెరమీద వచ్చినపుడు కళ్లు మూసుకోవడం, చెవులు మూసుకోవడం చేస్తుందట. సూదులంటే చాలా చాలా భయం జయలక్ష్మికి.


★ నటి సీమ ఫొటోగ్రాఫర్లు ఫొటో తీయడానికి ముందు ఎన్ని ఫొటోలు కావాలని తెల్సుకుంటుందట ఆ నెంబర్ వరకు కెమెరా ముందు నిలుస్తుందట. చెప్పినదానికన్నా ఒకటి ఎక్కువగా తీసుకోవాలన్నా ఒప్పుకోదట. పాలసీ మంచిదే. లెట్ హర్ ఫాలో ది సేమ్.

★ ''జగన్మోహిని'' కాస్ట్యూమ్స్ అంటే తనకు చాలా ఇష్టమని చెప్పింది జయమాలిని. ''జగన్మోహిని'' చిత్రం రిలీజ్ కాకముందు ఈ ప్రశ్న అడిగివుంటే ఇదే మాట చెప్పేదా జయమాలిని ? ఏమో ! సందేహమే.

★ ఇటీవల రఘు ఫిలింస్ (బెంగుళూరు) వారు ''శివరంజని'' శతదినోత్సవాన్ని బెంగుళూరులో ఘనంగా జరిపి, ఆ చిత్ర నిర్మాత, దర్శక, కథకుడు శ్రీ దాసరి నారాయణరావును, ఆ చిత్రంలో నటించిన నటీనటులను, ఆ చిత్రానికి పనిచేసిన సాంకేతిక నిపుణులను తగు రీతిని సత్కరించారు. ''శివరంజని'' చిత్రం 26 థియేటర్లలో విడుదలై, 14 థియేటర్లలో శతదినోత్సవం జరుపుకున్నది. ఇది కర్నాటక చలనచిత్ర రంగంలో ఒక రికార్డు. ప్రజా దర్శకుడు శ్రీ దాసరి నారాయణరావు మొదటి చిత్రం ''తాత–మనవడు'' శతదినోత్సవం జరుపుకుందిక్కడ. అదే నారాయణరావుగారి 25వ చిత్రం ''శివరంజని'' కూడా వైభవోత్సవాన్ని జరుపుకుందిక్కడ.

★ ''కరుణామయుడు''గా కోట్లమంది ప్రజల మన్ననలను అందుకున్న శ్రీ విజయచందర్ తన ''కరుణామయుడు'' చిత్ర శతదినోత్సవ సంబరాన్ని పాత్రికేయుల మధ్య హామ్స్‌గ్రోవ్ హోటల్లో ఏప్రిల్ 1న జరిపారు. కళావాచస్పతి శ్రీ జగ్గయ్య అధ్యక్షత వహించిన ఈ సభలో శ్రీ విజయచందర్ నిర్మాతగా తన కష్టాలను, నటుడిగా తన అనుభవాలను పాత్రికేయులకు ప్రస్ఫుటపరచారు. చంద్రుడికో నూలుపోగులా జర్నలిస్ట్సు అసోసియేషన్‌కు రు. 3000/– చెక్కు నిచ్చారు. శ్రీ జగ్గయ్య విజయచందర్ సాహసాన్ని సహనాన్ని ప్రశంసించారు. శ్రీ కాగడా శర్మ మాట్లాడుతూ ''మీ విగ్రహానికి తగిన పాత్రను ఎన్నుకుని, ఆ తర్వాత నిర్మాణంలోకి దిగండి. తొందరపడి నిర్ణయాలు తీసుకోకండి. విజయచందర్ ఆ పాత్రలో మళ్లీ జీవించాడు అనే మంచి పేరును నిలబెట్టుకునే విధంగా పాత్రను ఎన్నుకోండి'' అని విజయచందర్‌నుద్దేశించి అన్నారు.

— శ్రీనివాస్ ★


విజయవంతంగా
ప్రదర్శింపబడుతోంది!
మారుతీ ప్రొడక్షన్స్
శివకేశవులు
కలర్
నిర్మాత
అడుసుమిల్లి లక్ష్మీకుమార్
దర్శకత్వం
జి.సి.శేఖర్
మాటలు: సత్యానంద్
సంగీతం: చక్రవర్తి
DIMPLE

వారఫలం

11-5-1979 శుక్రవారం మొదలు 17-5-1979 గురువారం వరకు

మేషం : రావలసిన డబ్బు అందుతుంది. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. వారం మధ్యలో మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. వృత్తిలో చికాకులు ఏర్పడతాయి. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. స్త్రీలకు—వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. అనవసరమైన వ్యయం జరుగుతుంది.

వృషభం : మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. మీ ఆలోచనలు ఫలిస్తాయి. వారం ఆఖరులో చేజిక్కినఅవకాశాలు కూడా జారిపోవచ్చును. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. దైవకార్యాలు నెరవేరతాయి.

మిథునం : సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వృత్తిలో పోటీవారి పోటీ పెరుగుతుంది. అనవసరమైన సందేహాలు కలుగుతాయి. ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. స్త్రీలకు—కుటుంబవ్యవహారాలు బాగుంటాయి. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

కర్కాటకం : మీకార్యక్రమాలు అడావుడిగా ఉంటాయి. దైవకార్యాలు నెరవేరతాయి. వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం ఆఖరులో మీ అంచనాలు తారుమారు కాగలవు. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. బంధుమిత్రులను కలుసుకొంటారు.

సింహం : అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. సజ్జనసాంగత్యం లభిస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. ఆర్థిక వ్యవహారాల్లో మోసపోవడానికి అవకాశం. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. స్త్రీలకు—సేవారంగంలో గౌరవం లభిస్తుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

కన్య : మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. రావలసిన డబ్బు అందుతుంది. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. మీ కార్యక్రమాలు మరుసటివారానికి వాయిదా పడతాయి. వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. నూతన విషయాలను తెలుసుకొంటారు.

తుల : వృత్తిలో ఆదాయం బాగుంటుంది. పోటీవారిలో గౌరవం లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. ప్రయోజనకరమైన పరిచయాలు ఏర్పడతాయి. వ్యాపారంలో పోటీవారిపోటీ తగ్గుతుంది. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృశ్చికం : ప్రతికూలమైన వార్తలను వింటారు. సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం మధ్యలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.


ధనుస్సు : వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. రావలసిన డబ్బు అందుతుంది. వారం మధ్యలో అధిక వ్యయం జరుగుతుంది. మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. వారం ఆఖరులో మీ కార్యక్రమాలు బాగుంటాయి. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. నూతన విషయాలను తెలుసుకొంటారు.

మకరం : స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. పోటీవారిలో గౌరవం లభిస్తుంది. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వారం ఆఖరులో ఫలితంలేని శ్రమ కలుగుతుంది. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

కుంభం : వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. మిత్రులకు సహాయం చేస్తారు. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులనుకలుసుకొంటారు. అన్ని వ్యవహారాల్లోను గౌరవం బాగుంటుంది. సాహసిక వ్యవహారాలు లాభించగలవు. స్త్రీలకు—వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

మీనం : సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం మధ్యలో మీకార్యక్రమాలుబాగుంటాయి. రావలసిన డబ్బు అందదు. అధికారుల వలనజరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. బంధుమిత్రులను కలుసుకొంటారు.

— మహేష్


మిరమిట్లు గొల్పే తెలుపు
చూడగానే
అందరి నోట ఒకే మాట...
ఇది తప్పక
డెట్
డిటర్జెంట్
బిళ్ళ వుతుకే
Supreme
det
detergent washing cake
Shilpi DM 35A/78 Tel

హైదరాబాదు నోట్‌బుక్

సరస్వతీ విద్యాపీఠం సాంస్కృతిక విభాగము

సరస్వతీ విద్యాపీఠం (వెంకటరమణ నగర్) సాంస్కృతిక విభాగం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విద్యాశాఖ కార్యదర్శి శ్రీ మామిడిపూడి గోపాలకృష్ణన్ తమ ప్రసంగంలో భారతీయ సంస్కృతికి, సంస్కృత ప్రచారానికి - పాటుపడే సంస్థలు ఇంకా ఎన్నో రావాలని, అలాటి వాటికి ప్రభుత్వం కొంత సహాయం చేయగలదని అన్నారు. ఈ ప్రారంభోత్సవం మార్చి 31వ తేదీ సాయంకాలం గాంధిభవన్ ఆడిటోరియంలో జరిగింది. అధ్యక్షత వహించిన ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ సి. నారాయణరెడ్డి సరస్వతీ విద్యాలయం కృషిని ప్రశంసించారు. ఈ సందర్భంలో ఏర్పాటు చేసిన కూచిపూడి భామాకలాపాన్ని ఆయన ప్రశంసిస్తూ, కూచిపూడి నాట్యం తెలుగువారు గర్వించదగిన నాట్యమని, కుమారి శోభానాయుడు నిజంగా కూచిపూడికి శోభ అని పొగిడారు. ఈ సందర్భంలో కూచిపూడి భామాకలాపం ప్రదర్శించిన మద్రాసు కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్ శ్రీ వెంపటి చినసత్యం ప్రసంగిస్తూ, కూచిపూడి నాట్యకళ అపారసముద్రం వంటిదని, ఆంధ్ర ప్రభుత్వం సహాయం చేస్తే తమ అకాడమీ, హైదరాబాదులో కూచిపూడి శిక్షణ తరగతులు ప్రారంభిస్తామని అన్నారు. సమావేశం ప్రారంభంలో సరస్వతి విద్యాభవన్ నిర్వాహకులు శ్రీ సుబ్రహ్మణ్యం స్వాగతం చెప్పారు. సంస్కృత ప్రచార సంయోజకుడు శ్రీ బి. శ్రీనివాసశర్మ కృతజ్ఞత చెప్పారు. పిదప జరిగిన భామా కలాపంలో కుమారి శోభానాయుడు అద్భుతంగా అభినయించారు. కృష్ణపాత్రను కుమారి హేమా చౌదరి, మాధవిగా శ్రీ మోహన్, చెలికత్తెలుగా కుమారి జయ, కుమారి బాల అభినయించారు. శోభానాయుడు సహజసుందరం, సిగ్గాయనమ్మ, ఎందుబోతివి?, ని వయినకములాలు మున్నగు గీతాల అభినయంలోను, రేఖ వ్రాయడంలోను, కృష్ణుడు వచ్చినప్పుడు పరకుచేయక గర్వాలాడడంలోను ఆమె చూపిన హావభావ విలాసాలు అసదృశాలు. శ్రీ మోహన్ మాధవి పాత్రను చక్కగా పోషించారు. ఆచార్యత్వం శ్రీ వెంపటి సత్యం నిర్వహించారు. శ్రీయుతులు సంగీతరావు వీణ, గోవిందరాజన్ మృదంగం, నాగరాజన్ వేణువు, ఎ. ఎస్. రావు ఫిడేలు, ఎం. ఆర్. నరసింహన్ ఘటం, పి. గోపాల పురుషగాత్రం, ముఖ్యంగా శ్రీమతి పి. కనకదుర్గ పాటలు ప్రదర్శనకు విశేషశోభను కలిగించాయి. చివరన సరస్వతీ విద్యాపరిషత్తు అధ్యక్షులు శ్రీ జి. పుల్లారెడ్డి శ్రీ వెంపటి చినసత్యాన్ని, భామాకలాపంలో పాల్గొన్న నటీనటులను, తక్కిన వారిని మెమెంటోలతో సత్కరించారు.

శ్రీమతి సంగం లక్ష్మీబాయి అస్వస్థత :

ప్రఖ్యాత సంఘ సేవకురాలు, మాజీ పార్లమెంటు సభ్యురాలు మాజీ ఉప విద్యామంత్రిణి, స్వాతంత్ర్య యోధురాలు శ్రీమతి సంగం లక్ష్మీబాయి పుట్టకురుపు వ్యాధితో క్యాన్సర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. లక్ష్మీబాయి త్యాగమూర్తి. చిన్ననాడే తెలంగాణా నుంచి గుంటూరు వెళ్ళి శారదా నికేతన్‌లో చేరి సంస్కృతం, చిత్రకళ మున్నగునవి అభ్యసించారు. స్వాతంత్ర్యోద్యమంలో చేరి కారాగారవాస శిక్ష అనుభవించారు. పిదప మద్రాసులోని లలిత కళాశాలలో ఐదేళ్ల పాటు చిత్రకళాభ్యాసం చేశారు. కొంత కాలం హైదరాబాదులో చిత్రకళోపాధ్యాయినిగా ఉండి సంఘ సేవలో దూకారు. కొంతకాలం మాడపాటి హనుమంతరావు ఉన్నత పాఠశాల విద్యార్థినీ వసతి గృహం గౌరవ వార్డెనుగా ఉన్నారు. శ్రీ బూర్గుల రామకృష్ణారావు కుమార్తె ఇందిర పేరుతో ఇందిరా సేవా సదన్ అనే సంస్థను అనాథ బాలబాలికల కోసం స్థాపించారు. దానిని ఇంతవరకూ నిర్వహిస్తున్నారు "నా సంస్థ శారదా నికేతంలో చదివినవారు శారదా నికేతనంవంటి సంస్థను నిర్వహించి, దేశ సేవ చేయాలి" అని శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణగారు అనే మాటలను సార్థకం చేసిన ఉత్తమ శిష్య శ్రీమతి సంగం లక్ష్మీబాయి ఆమె. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి లోక్ సభకు ఏకగ్రీవంగా ఎన్నికయి 15 సంవత్సరాలు వరుసగా సేవచేశారు. బూర్గుల రామకృష్ణారావు మంత్రివర్గంలో విద్యాశాఖ ఉపమంత్రిణిగా పనిచేశారు. ఇందిరా సేవాసదనానికి తమ లక్షల ఆస్తిని విరాళమివ్వడమే గాక, లక్షల విరాళాలు సేకరించి, అది స్వయంపోషకంగా ఉండడానికి ప్రయత్నించడమే కాక, ఒక హైస్కూలును కూడా నిర్వహించేటట్లు చేశారు. అనారోగ్యం ఎక్కువకావడంవల్ల జిల్లా పరిషత్ మాజీ చెయిర్మన్ శ్రీ మామిడి భోజరెడ్డి అధ్యక్షులుగా ఇందిరా సేవ సదనానికి ఒక నిర్వాహక సంఘం ఏర్పాటుచేశారు. లక్ష్మీబాయి రచయిత్రి కూడా. తమ అనుభవాలు, పరిచయాలు ఆధారంగా పెక్కు శబ్ద చిత్రాలు వ్రాసి పుస్తక రూపంగా ప్రచురించారు. ఆమెకు ఆరోగ్యం చేకూరాలని ఆమె హితచింతకులందరూ భగవంతుని ప్రార్థిస్తున్నారు.


ప్రభుత్వ కార్యాలయాల పని వేళలు :


ఇక మీద రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు వారానికి ఐదు రోజులే పనిచేస్తాయి. వారాంతంలో అంటే శుక్రవారం సాయంకాలం నుంచి సోమవారం ఉదయంవరకు ఉద్యోగులు యాత్రలు, వినోద యాత్రలు చేయవచ్చు. పాశ్చాత్య దేశాలలోని "వీక్ ఎండ్ కల్ట్" అనుసరణగా. పనిగంటలు కూడా ఉదయం 9 గంటల నుంచి సాయంకాలం 4.30 వరకు. ప్రతివారికీ మాపసికోల్లాసం అవసరం. గనుక, ఈ మార్పువల్ల ప్రభుత్వోద్యోగులు సాయంకాలాలలోను, వారం చివర హాయిగా ఉంటూ హుషారుగా పనిచేయగలరని, కార్యనిపుణత పెరుగగలదని, విదేశాలలో తీరిక ఎక్కువగా ఉండడంవల్ల ప్రజలు జీవితాలను ఉల్లాసంగా గడుపుతున్నారని ముఖ్య మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి అన్నారు. నిజమే తీరిక మంచివాడిని సమయం సవ్యంగా వినియోగించుకొనేటట్లు చేస్తుంది.

ఉపశ్రుతి :

"ఎవరో క్రైస్తవులు మళ్లీ హిందూమతం స్వీకరించారట. ఏమి జరుగుతుందావుని మళ్లీ వచ్చారు? మీ అభిప్రాయమేమిటి!" అనడిగారు ఒకరు నన్ను. "మతం కేవలం మనస్సుకు సంబంధించినది. ఎన్ని మతాలు మారినా వివాహాది సాంఘిక బంధాలు సవ్యంగా కొనసాగే ఆగ్నేయాసియా దేశాలు చూస్తే నాకు చాల ఆనందంగా ఉంటుంది" అన్నారు ఆగ్నేయాసియా పర్యటించి వచ్చిన ఒక పెద్దమనిషి.

—తిరుమల రామచంద్ర ●




మహిళలకై మరో పొదుపు పథకం!
మహిళా గ్రూప్ నెం-2.
మీ పొదుపు వరుసగా 7 నెలలు!
అనగా మొత్తం రూ. 150/- మాత్రమే!
మీ గెలుపు వరుసగా 70 నెలలు!!
మొత్తం బహుమతులు:
రూ. 8.06.000
శాఖలు: • సుల్తాన్ బజార్, హైదరాబాద్.
• యల్లమ్మగుట్ట, నిజామాబాద్. • గాంధీనగర్, విజయవాడ.
• నెహ్రూరోడ్, కర్నూలు. • పొదర్తి బిల్డింగ్స్, గుంటూరు
• ఏలూరు • విజయనగరం • ఖమ్మం • బందరు
• గుడివాడ • కొత్తగూడెం • నంద్యాల • మహబూబ్‌నగర్ • అనంతపురం
• కామారెడ్డి • నిర్మల్ • ఇంకా ఇండియా అంతటా బ్రాంచిలు, ఏజెంట్లు.
గోదావరి
సేవింగ్ సిండికేట్
H.O. రాజమండ్రి.
DIMPLE DESIGNERS

డాక్టరు సలహాలు

వి. బి. ఆర్. – రాజమండ్రి

ఎలుకలు చేతివేళ్ళ చివళ్ళ మటుకే ఎందుకు కొరుకుతాయి? అలా కొరకటమువల్ల ఏమైనా ప్రమాదము వున్నదా?

చేతివేళ్ళ చివళ్ళు వాటికి బాగా రుచిగా ఉంటాయేమో! అయినా చేతివేళ్ళు కొరికేదాకా ఎలా చూస్తూ వూరుకుంటారు?

ఎలుకలు ఏ భాగంలో కరచినా, వెంటనే టెటనస్ టాక్సాయిడ్ ఇంజక్షను వేయించుకోవాలి. కరచిన భాగాన్ని బాగా డెట్టాల్ నీటితో శుభ్రపరచి, ఫ్యూరాసిన్ పౌడర్ మొదలయిన మందులు వేసి, కట్టు కట్టాలి.

ఎస్ కె ఆర్ – గుంటూరు

తలయందు తెల్లని పొట్టువంటి పదార్థము రేగుచున్నది. తలంటు పోసుకున్న తర్వాత రెండు రోజులు ఏమీ వుండదు. ఊరిలో పేలు లేవు. స్పాంజి దిండు వాడినందువల్ల ఇలా పొట్టు వస్తుందా?

దీనినే డాండ్రఫ్ అని అంటారు. ఈ రోగం ఒక ఫంగస్ వలన ఏర్పడుతుంది.

దీనికీ స్పాంజి దిండుకీ సంబంధంలేదు. కానీ, ఈ రోగం ఉన్నవారు వారి దిండ్లగలీబులని బాగా వేడి నీళ్ళలో ఉడికించి శుభ్రపరచవలసి ఉంటుంది. అలాగే వారు వాడిన దువ్వెనని వేరేగా ఉంచాలి.

గ్రైసోఫిన్ మాత్రలను రోజుకి ఆరువంతున వరుసగా 20 రోజులపాటు అంటే మొత్తం 120 మాత్రలు వాడవలసి వుంటుంది.

ఒకసారి ఈ రోగం తగ్గినతర్వాత తిరిగి రాకుండా పైన చెప్పిన జాగ్రత్తలు తీసుకోవాలి.

ఏ. ఆర్. బి సత్తెనపల్లి

నాకు రెండు సంవత్సరముల నుండి విరోచనము సరిగ్గా అవట్లేదు. డాక్టరు సలహాపై మందులు వాడినా ఈదోషం పోలేదు విరోచనము అయినా రక్తంపడుతోంది. 5, 6 నెలనుండి విరోచనము అయ్యేటప్పుడు అడ్డంగా కొన్ని ముక్కలులాంటివి వస్తున్నాయి.

ముందుగా మీరు మల పరీక్ష చేయించుకోవాలి. దాని ఫలితములను వైద్యులకి చూపించాలి. తర్వాత పైల్స్ ఉన్నదీ, లేనిదీ శస్త్రచికిత్స చేసే వైద్యుల వద్దకి వెళ్ళి ఆసన ద్వారాన్ని ఒకగొట్టం (ప్రోక్టోస్కోప్) ద్వారా పరిశీలింపజేయాలి.

వీటికి చికిత్స పరీక్ష చేసిన ఫలితాలను బట్టి ఉంటుంది.

ఐ. ఎస్ ఆర్ – నాగార్జునసాగర్

మా పాపవయస్సు 10 సం.లు. 3 సం.ల నుండి మూత్రము పోయుచున్నప్పుడు మంట అనేది. నెలకు ఒకసారి రాత్రిపూట ఎక్కువగా వస్తుంటుంది. సూదులలో పొడిచినట్లు నొప్పిగా వుంటుంది. పగలు మాత్రము ఎక్కువ వుండదు.

మీ పాప మూత్రాన్ని లేబరేటరీలో పరీక్ష చేయించాలి. "కల్చర్ అండ్ సెన్సిటివిటీ" అనే టెస్ట్ చేయించవలసి ఉంటుంది.

ఇందులో ఏవిధమైన లోపమూ లేకపోతే శస్త్ర వైద్యుల సలహాపై, మూత్రపిండములు, మూత్రనాళము, మూత్రాశయము (కె. యు. బి ఏరియా) ఎక్స్‌రే తీయించి చూడవలసి ఉంటుంది.

పుట్టుకతో మూత్ర నాళములలోను, మూత్రాశయంలోను సూక్ష్మక్రిములు చేరటం వల్ల పై లక్షణాలు కనబడే అవకాశం ఉన్నది.

ఇ. ఎస్ – ఖాజీపేట

మా వదినగారికి వయస్సు 30 సం.లు 2సం.ల క్రితం సాధారణముగానే ప్రసవించినది. ప్రసవించిన 12 రోజులకి బాలింత జబ్బు వచ్చినది. హాస్పిటల్‌లో చేర్చినాము. ఒకనెలరోజులు హాస్పిటల్‌లో వుండి వచ్చినది. ఎడమకాలు, ఎడమచెయ్యి పడిపోయినాయి. ఇప్పుడు కాలు కొంచము బాగానే వున్నది. ఈడ్చినట్లుగా నడుస్తుంది. కాని చెయ్యిమాత్రము అలానే వున్నది. అసలు బాగవుతుందా ?

దీనికి ఫిజియోథెరపీ చాలా అవసరం. కండరాలు, దీర్ఘకాలం పనిచేయకపోవటం వలన వాటి స్వాభావిక పనితనాన్ని కోల్పోయే అవకాశం ఉన్నది. అందువల్ల ఈ కండరాలకి తగిన పని కల్పించటమే ఫిజియోథెరపీ లక్ష్యం. కొన్నిరోజులపాటు పెద్ద ఆస్పత్రులలో గల ఫిజియోథెరపీ డిపార్టుమెంటులలో ఎలా ఎక్సర్‌సైజులు చెయ్యాలో తెలుసుకొని, తర్వాత ఆ ప్రకారం ఇంటివద్దనే చేయటానికి వీలుపరచుకోవచ్చును. ఇదొక్కటే పై రోగానికి నివారణా మార్గం.

కె బి ఆర్ – డిగ్‌బోయ్

నాభార్య వయస్సు 30 సం.లు. మూడు సంవత్సరముల క్రిందట ముగ్గురు పిల్లలు పుట్టిన తరువాత వేసక్టమీ ఆపరేషన్ చేయించితిమి ఇద్దరు పిల్లలు చనిపోయినకారణమున మళ్ళీ ఆపరేషన్ ద్వారా పిల్లలు కోరుకుంటున్న మా ఆశ నెరవేరుతుందా? రీఆపరేషన్ చేసినా పిల్లలు పుట్టరనేది వాస్తవమా?

మీ ఆశ "రీకెనలైజేషన్" అనే శస్త్రచికిత్స ద్వారా నెరవేరే అవకాశం తప్పకఉన్నది. మీకు వేసెక్టమీ చేసిన ఆస్పత్రిలో ఉన్న వైద్యులకి ఈ విషయం తెలియచేయండి. వారు మీకు తప్పక సహాయపడుతారు.

ఏ ఆపరేషన్ చేసినా పిల్లలు పుట్టరనేది వాస్తవం కాదు.


డి. పి. – తుని

నాకు 20 సం.లు. 3 సం.ల క్రితం ఒకరితో సంబంధంవల్ల శ్వేత వసుపురంగులో డిస్చార్జి అవుతున్నది. నాకు తొలిసారి బాబుపుట్టి 7 రోజులు బ్రతికి చనిపోయినాడు. ఇప్పుడు నాకు 9 మాసము. నేను తీసుకోవలసిన జాగ్రత్తలు ఏమిటి? ఈ డిస్చార్జికి బాబు పోవటానికి ఏమైనా సంబంధమున్నదా?

రక్తపరీక్ష చేయించుకొని, లేడీ డాక్టర్ వద్ద పది రోజుల కొకసారి గర్భంలోని శిశువుని పరీక్ష చేయించుకోవటం అవసరం. డెలివరీకి మంచి వసతులు ఉన్న చికిత్సా కేంద్రాలలో చేరి నిపుణులైన వైద్యుల సహాయం పొందటం వల్ల మీ భయం పోతుంది.

మీకు ఉన్న లక్షణానికీ బాబు పోవటానికి పెద్ద సంబంధం లేదనిపిస్తున్నది.

—డా॥ కె. వెంకటేశ్వరరావు



ఫాలాక్షుని డైరీ

ఎక్స్-రేకి వింగుడం

సౌదీఅరేబియా నుంచి భారతదేశం తిరిగివస్తున్న సత్యవ్వమ్మ గాపు అనే ఆవిడ బొంబాయి విమానాశ్రయంలోని ఎక్స్‌రేనే హడిలి పోయేలా చేసిందట. సెక్యూరిటీ వారు ఆమెను క్షుణ్ణంగా వెదికితే ఆమె శరీరం మీదా, చేతిసంచీలోనూ కలిసి 63 వేల రూపాయల బంగారం దొరికిందట. బంగారాన్ని గానీ, ఏళ్లోనూ గాని దాచ్చు చీర లో పెట్టి ఒంటికట్టుకుంటే ఎక్స్‌రేకు కూడా దొరకదని ఆవిడ వివరించిందట. ఆవిడో పవ్వుట— అయితే మాత్రం ఇంటెలిజెన్సువారు ఒప్పుకోవాలి.

శరీరంలో విద్యుత్తు !

ఇటలీకి చెందిన ఒక పద్నెనిమిదేళ్లమ్మాయి రాత్రి పడుకోబోయేముందు దేవుని ప్రార్థన చేసుకుంటున్నప్పుడామె చుట్టూ వయొలెట్ రంగు వెలుగు వచ్చేదట. ఇది చూసి ఆమె తలిదండ్రులు ఆమె మాటలేదో దైవాంశ సంభూత అనుకొని ఆశ్చర్యపడి, ఎందుకైనా మంచిదని డాక్టరుకు చూపిస్తే, పరీక్షచేసిన డాక్టరు ఆశ్చర్యపడి ఆపిల్ల ఒంట్లో మోతాదుకు మించి విద్యుత్తు ప్రవహిస్తోందనీ, రాత్రి పడుకునేటప్పుడు నైలాను బట్టలు ధరించడం వల్ల చీకట్లో విద్యుత్తు బహిర్గతమవుతోందనీ చెప్పాడట. అమెరికాకు చెందిన ఎల్సారూఫర్స్ అనే అమ్మాయి చేతిని ఎంతసేపు నీటిలో పెట్టినా, తిరిగేదికాదట. పైగా ఆ అమ్మాయి ఎవరినైనా ముట్టుకున్నా అది ఆగిపోయేదట. చివరి కామె దగ్గర్లో ఉన్న వారి వాచీలు కూడా తిరిగేవి కాదట. ఆమె వోసారి వాచీ షాపులోకి వెళ్తే అన్ని వాచీలూ కొయ్యబారిపోయాయట. అంటే ఏమిటో అపాపిల్లను డాక్టర్లు పరీక్షచేస్తే ఆమె విద్యుత్తు మోతాదు మించిపోయిందనీ, అది రోజురోజూ పెరుగుతోందనీ తేలిందట.

ఆవులింతల్లో ఆరోగ్యం

బాగా నోరుజాపి, కొండ నాలిక్కనపించేలా ఆవులించడం శరీరానికి చాలామంచిదట. ఈ ఆవులింతటం శరీరానికి ఒకరకమైన వ్యాయామం అట. ఒకవేళ పదేపదే నోరు తెగిలాగో, ముక్కు విరిగిపోయేలాగో శక్తివంచన లేకుండా ఆవులించు.

ప్రభుత్వం ఎలా ఉంది ?

[illegible] కొలువుంటున్న జయప్రకాష్ నారాయణను చూడవచ్చిన కేంద్ర ప్రభుత్వానికి చెందిన కార్మికశాఖామంత్రి మోహన్‌ధారియాను కుశల ప్రశ్నలడుగుతూ "మీ ప్రభుత్వమెలావున్నది" అని వాకబు చేశారట జయప్రకాశ్‌నారాయణ్. అదే నా ప్రశ్నలో న్యాయమున్నది.

అపర శంకరుడు

రాయపూరుకు చెందిన డెబ్బయ్యేళ్ళ బాప్కా రావనే అతనికి పామువిషం ఎక్కకపోవడమే గాక, అతని విషం అతన్ని కరచిన పామునే ఎక్కి క్షణాల మీద ఆపాము విలవిలా తన్నుకుని, మెలితిరిగి చచ్చిపోతుందట. అతనింట్లో వందల కొలదీ పాములుంటాయట. ఆపాముల మధ్య శంకరుడిలా అతను వుంటాడట. ఇంతకూ అతనెంత [illegible] సంపాదించాడో తెలియదు.

పోలీసు కుక్కని దొంగిలించిన ఘనుడు ?!

దొంగలను పసిగట్టడానికి, వాసన పట్టి పోలీసులకు పట్టివ్వడానికి హైదరాబాదుకు చెందిన అంబర్ పేట పోలీసుస్టేషనుకు చెందిన రెండు సంవత్సరాల వయస్సున్న ఆల్సేషియన్ "మిక్కీ" అనే పోలీసు కుక్కను ఎవరో ఎత్తుకుపోయారట. ఫన్నీ... పోలీసులేం చేశారు! సెక్షన్ 380, 457 ఐ. పి. సి. ప్రకారం దొంగతనం కేసు రిజిస్టరు చేశారట. గుడ్!

అగ్గిపెట్టె తెచ్చిన తంటా

చిత్తూరులో మార్చి 28వ తేదీన ఎట్టప్పను వో కిళ్లీ షాపువద్ద నిలబడిన ఒకతన్ని సిగరెట్టు వెలిగించుకోడానికి అగ్గిపెట్టె అడిగాడట. అగ్గిపెట్టె ఇవ్వకుండా వుండడమే గాక అలపెట్టెటో తగనిమాట అన్నాడట. దాంతో మాటామాటా పెరిగి కేశాకేశి, ముష్టాముష్టి, షర్టాషర్టీ పోట్లాటె మొదలయిందట. అంతగా వున్నట్లుండి అగ్గిపెట్టె అడిగినాతను వెళ్ళిపోయి [illegible] తిరిగొచ్చి తనతో తెచ్చుకున్న [illegible] వెటకారం చేసినాతని పొట్టలోనూ, ముఖం మీదా పొడిచి చంపేశాడట.


బెంగుళూరు రైల్వేస్టేషన్‌లో

దొంగల బెడద !

బెంగుళూరు రైల్వేస్టేషనులో దొంగలబాధ పడలేక, వారిని నాపలేకనా అన్నట్లు పోలీసులో కొత్త పథకం ఏర్పాటు చేశారట. లౌడ్‌స్పీకర్లో దొంగలున్నారు జాగ్రత్త. మీ సామానులు భద్రం. ఎర్రబట్టలు లని పోలీసులు తిరుగుతూ ప్రయాణీకులను హెచ్చరిస్తున్నారట. గుడ్ ఐడియా!

అంతా మన ఖర్మే !

నేను రాజ్యం ఏలుతున్నా గానీ పద్దెనిమిది నెలలలో రాజ ద్రోహం, ప్రజా ద్రోహం వంటి నేరాలు ఆరోపింపబడి నాలుగు వందల యాభై మంది పురి తీయబడ్డారు. వారంతా మనుష్యులు కాదా? ఒట్టి ఒక్కదేనా మనిషి అన్నారట పాకిస్తాన్ జియా వుల్హక్



ఫాలాక్షుని డైరీ

ఎక్స్-రేకి విరుగుడు

సౌదీఅరేబియా నుంచి భారతదేశం తిరిగివస్తున్న బ్రుంయ్యమ్మ దావూద్ అనే ఆవిడ బొంబాయి విమానాశ్రయంలోని ఎక్స్‌రేనే హడలి పోయేలా చేసిందట. సెక్యూరిటీ వారు ఆమెను క్షుణ్ణంగా వెదికితే ఆమె శరీరం మీదా, చేతిసంచిలోనూ కలిసి 83 వేల రూపాయల బంగారం దొరికిందట. బంగారాన్ని గానీ, ఏలోహాన్ని గానీ కార్బన్ పేపర్లో పెట్టి ఒంటికట్టుకుంటే ఎక్స్‌రేకు కూడా పట్టుబడదని ఆవిడ వివరించిందట. అదో పద్ధతి— అయితే మాత్రం ఇంటలిజెన్సువారు ఒప్పుకోవాలి.

శరీరంలో విద్యుత్తు !

ఇటలీకి చెందిన ఒక పద్దెనిమిదేళ్ళమ్మాయి రాత్రి పడుకోబోయేముందు దేవుని ప్రార్థన చేస్తున్నప్పుడామె ఒంట్లోంచి వయొలెట్ రంగు వెలుగు వచ్చేదట. ఇది చూసి ఆమె తల్లిదండ్రులు ఆమె మాతురేదో దైవాంశ సంభూత అనుకొని అబ్బురపడి, ఎందుకైనా మంచిదని డాక్టరుకు చూపితే, పరీక్షచేసిన డాక్టరు ఆశ్చర్యపడి ఆపిల్ల ఒంట్లో మోతాదుకు మించి విద్యుత్తు ప్రవహిస్తోందనీ, రాత్రి పడుకునేటపుడు నైలాను బట్టలు ధరించడం వల్ల చీకట్లో విద్యుత్తు ఆకాశంలో ప్రకాశిస్తోందనీ చెప్పాడట. అమెరికాకు చెందిన ఎల్లాబ్యాగర్స్ అనే అమ్మాయి చేతికి ఎంతమంచి వాచీ పెట్టినా, తిరిగేదికాదట. పైగా రాత్రాళ్ళ ఆ అమ్మాయి ఎవరివాచీ ముట్టుకున్నా అది ఆగిపోయేదట. చివరికామె దగ్గర్లో ఉన్న వారి వాచీలు కూడా తిరిగేవి కావట. ఆమె ఏనాడో వాచీ షాపులోకి వెళ్తే అన్ని వాచీలూ కొయ్యబారిపోయాయట. అసలిది ఏమిటా అని ఆపిల్లను డాక్టర్లు పరీక్షచేస్తే ఆమె "విద్యుత్తు మోతాదు మించిపోతున్నదనీ, అది రోజురోజుకీ పెరుగుతోందనీ తేలిందట.

ఆవులింతల్లో ఆరోగ్యం

బాగా నోరుబాపి, కొండ నాలిక్కనిపించేలా ఆవులించడం శరీరానికి చాలామంచిదట. ఈ ఆవులించటం శరీరానికి ఒకరకమైన వ్యాయామం అట. ఒకవేళ దవడ నోరు పగిలేలాగో, ముక్కు విరిగిపోయేలాగో శక్తివంచన లేకుండా ఆవులించు.

ప్రభుత్వం ఎలా ఉంది ?

ఆసుపత్రిలో కోలుకుంటున్న జయప్రకాష్ నారాయణను చూడవచ్చిన కేంద్ర ప్రభుత్వానికి చెందిన వాణిజ్యశాఖామంత్రి మోహన్‌ధారియాను కుశల ప్రశ్నలడుగుతూ "మీ ప్రభుత్వమెలావున్నది" అని వాకబు చేశారట జయప్రకాష్‌నారాయణ్. అసలా ప్రశ్నలో న్యాయమున్నది.

అపర శంకరుడు

రాయపూరుకు చెందిన డెబ్బయ్యేళ్ళ బాప్కురావనే అతనికి పాములంటే ఎక్కడలేని మక్కువట. ఇప్పటివరకు అతన్ని కరచిన పాముకి ఎక్కి క్షణాల మీద ఆపాము విలవిలా తన్నుకుని, మెలితిరిగి చచ్చిపోతాయట. అతనింట్లో వందల కొలదీ పాములుంటాయట. ఆపాముల మధ్య శంకరుడిలా అతను వుంటాడట. ఇంతకూ అతనేం నోము పట్టి యింత శక్తి సంపాదించాడో మరి.

పోలీసు కుక్కని దొంగిలించిన ఘనుడు ?!

దొంగలను పసిగట్టడానికి, వాసన పట్టి పోలీసులకు పట్టివ్వడానికి హైదరాబాదుకు చెందిన అంబర్‌పేట పోలీసుస్టేషనుకు చెందిన రెండు సంవత్సరాల వయస్సున్న ఆల్సేషియన్ "మిక్కీ" అనే పోలీసు కుక్కను ఎవరో ఎత్తుకుపోయారట. ఇప్పుడు . . . పోలీసులేం చేశారు! సెక్షన్ 380, 457 ఐ.పి.సి. ప్రకారం దొంగతనం కేసు రిజిస్టరు చేశారట. గుడ్!

అగ్గిపెట్టె తెచ్చిన తంటా


చిత్తూరులో మార్చి 28వ తేదీన ఎట్టయిలు వో కిల్లీ షాపువద్ద నిలబడిన ఒకతన్ని పెండ్యాడు సిగరెట్టు వెలిగించుకోడానికి అగ్గిపెట్టె అడిగాడట. అగ్గిపెట్టె యివ్వకుండా వుండడమే గాక అతడేదో తగనిమాట అన్నాడట. దాంతో మాటామాటా పెరిగి కేకలేసి, ముష్టాముష్టి, పిడిగుద్దులు హోరాహోరి సాగిందట. అంతగా పోరుపడిన అగ్గిపెట్టె అడిగినాతను ఇంటికి వెళ్లిపోయి కత్తి తీసుకొని తిరిగొచ్చి అతనితో తెచ్చుకున్న కత్తితో తనని వెటకారం చేసినాతని పొట్టలోనూ, ముఖం మీదా పొడిచి చంపేశాడట.

బెంగుళూరు రైల్వేస్టేషన్లో దొంగల బెడద !

బెంగుళూరు రైల్వేస్టేషనులో దొంగలబాధ పడలేక, వారిని నాపలేకా అక్కడి పోలీసులో కొత్తవిధం ఉపాయం పెట్టారట. లౌడ్‌స్పీకర్లో దొంగలున్నారు జాగ్రత్త, సామానులు భద్రం. పర్సు జాగ్రత్త అని పోలీసులు తిరుగుతూ ప్రయాణీకులను హెచ్చరిస్తున్నారట. గుడ్డయిడియా!

అంతా మన ఖర్మే !

మేము రాజ్యం ఏలుతున్న యీ పద్దెనిమిది నెలలలో రాజద్రోహం, ప్రజాద్రోహం వంటి నేరాలారోపింపబడి నాలుగు వందల యాభై మంది వురి తీయబడ్డారు. వారంతా మనుష్యులు కారా? భుట్టో ఒక్కడేనా మనిషి అన్నారట పాకిస్తాన్ జియా ఉల్‌హక్.







కరుణ

"అయితే నిన్ను తీసుకొచ్చిన వాళ్ళేమయ్యారు ?" అడిగేడు.

"వాళ్ళుంటే నాకీ పరిస్థితి ఎందుకొస్తుందిరా ? — నిన్న కొండ మీది నుండి దిగాము. ఇక్కడ స్టేషన్లో నన్ను దిగబెట్టి వాళ్ళంతా అలిమేలు మంగాపురం వెళ్ళారు. ఇంతవరకు తిరిగిరాలేదు."

"మరి వాళ్ళతో నువ్వు కూడా వెళ్ళలేకపోయావా."

"వాళ్ళతో తీసివెళ్ళమనే అడిగేను నాయనా. విసుక్కున్నారు. నా మూలంగా వాళ్ళ టైం వృధా అవుతోందట. అంచేత నన్నిక్కడే వదిలేసి వెళ్ళారు. నా యోగం అంతే అనుకొన్నాను. ఇంతవరకు రాలేదు వాళ్ళు. నేరుగా యింటికి వెళ్ళిపోయుంటారు" నిట్టూర్చింది అవ్వ.

"అయ్యోపాపం. మరి నువ్వెలా వెళ్తావిప్పుడు ?" అడిగేడు.

"అదే తెలియటంలేదు."

"ఏక్కడికెళ్ళాలన్నావు, నెల్లూరా ?"

"ఆఁ."

"అయితే కొద్దిసేపట్లో రైలుంది. టిక్కెట్టు కొనుక్కో."

"టిక్కెట్టు కొంటానికి డబ్బులేదు. తలకింద మూట పెట్టుకొని పడుకొంటే రాత్రి ఏవరో కాజేశారు బాబూ. ఒక చీర, దుప్పటి, కొంతడబ్బు, మొత్తంపోయింది." బాధతో అన్నది. జాలితో కరిగిపోయాడతను.

"మరి యిప్పుడెలా వెళ్తావు రైల్లో ?"

అవ్వ సమాధానం చెప్పలేదు. నిస్సహాయంగా చూస్తోంది. క్షణం ఆలోచించి ఓ నిర్ణయానికి వచ్చాడతను. లేచాడు.

"నువ్విక్కడే వుండవ్వా. టిక్కెట్టు తీసుకొచ్చి నిన్ను రైలెక్కిస్తాను. కొంచెం ఆలస్యమైనా యిక్కడే కూర్చో నేనొచ్చేంత వరకూ." అన్నాడు.

"డబ్బు ఏక్కడి నుంచి తెస్తావు బాబూ ?" అడిగింది అనుమానంగా.

"ఏవేదో చేస్తాను. నువ్వుమాత్రం యిక్కడే కూర్చొని వుండు."

కౌంటరు దగ్గరికెళ్ళాడు. నెల్లూరుకి టిక్కెట్టు ఏంతవుతుందో తెలుసుకొన్నాడు. నేరుగా స్టేషను మాస్టరు రూంలోకి వెళ్ళాడు. ఆయనేదో పనిలో వున్నాడు.

క రు ణ

రెండు నిమిషాలు ఆగేక సార్" అని పిలిచేడు నెమ్మదిగా.

"ఏంరా చందూ ఏం కావాలి?" అడిగేడు స్టేషన్ మాస్టరు

"ఒక ముసలవ్వ సార్ కొండమీది కొచ్చిందట. వెంట తీసుకొచ్చిన వాళ్ళు వదిలేసి వెళ్ళిపోయారు. డబ్బులు మూట కట్టుకొంటే ఎవరో కొట్టేశారు నెల్లూరు వెళ్ళాలట సార్. పాపం కళ్ళు కనబడవు. కర్ర పట్టుకొని నడుస్తోంది. నేనే తీసుకొచ్చి ప్లాట్‌ఫారం మీద బెంచీమీద కూర్చోబెట్టాను..." ఆగేడు సందేహిస్తూ

"అయితే ఏమిటి చెప్పు"

"డబ్బులు వసూలుచేసి టిక్కెట్టు తీసి నెల్లూరు పంపిస్తాను సార్" అన్నాడు నెమ్మదిగా స్టేషను మాస్టరు ఆశ్చర్యంతో చూసేడు వాడివైపు చందూకి పదిహేనేళ్ళుంటాయి. అనాథ. తొమ్మిదో తరగతి చదువుతున్నాడు ప్రతి రాత్రీ పొద్దుపోయేంత వరకూ ప్లాట్‌ఫారం మీద ఆఖరి లైటు స్తంభం క్రింద కూర్చొని చదువుకొంటాడు. స్టేషన్లో పనిచేసే ఉద్యోగులు, హైస్కూలు టీచర్లు వాడికి పుస్తకాలు, బట్టల సహాయం జరిగుండేది. ఎప్పుడూ ఎవరికో ఒకరికి ఏదో సాయం చేస్తూనే వుంటాడు.

"సార్" అన్నాడు చందూ.

"ఏమిటి?" అడిగేడాయన

"మీరు ఒక పావలా యివ్వండి సార్. మిగతాది ప్యాసింజర్సు మంచి ధర్మం వసూలు చేస్తాను" అన్నాడు. వెంటనే స్టేషను మాస్టరు జేబులో చెయ్యి పెట్టి అర్ధరూపాయి తీసి యిచ్చాడు.

'థాంక్స్ సార్" అని చెప్పి బయటికి వచ్చేడు చందు హుషారుగా ఏడింటి ప్యాసింజరు. కొంతసేపు జనంలోకి వెళ్ళి అవ్వ కథ చెప్తూ చేతులు చాచేడు. ఇచ్చిన వాళ్ళు ఐదు పది పైసలు యిచ్చేరు లేనివాళ్ళు లేదపొమ్మన్నారు. కొంతమంది కసురుకొన్నారు.

"ఏదో వంకపెట్టి, దొంగ కూలివాళ్ళు చేసుకొని బతుక్కూడదూ అడుక్కు తినక పోతే" అంటున్నారు కొందరు.

"ఇలాంటివాళ్ళ నందర్నీ పట్టుకొని కట్టగట్టి గాలేయాలి వీళ్ళంతా దేశానికి పెద్ద లయబిలిటీ" అంటున్నాడో దేశోద్ధారకుడు.

"అసలు రైల్వేవాళ్ళననాలి వీళ్ళందర్నీ యిక్కడ విచ్చలవిడిగా తిప్పుతున్నందుకు" అన్నాడు మరొకడు.

పేదరికంనిర్మూలనగురించీ, పని దొంగల ఏరివేత గురించీ మాట్లాడుతున్నాడు

కరుణ

ఒకాయన. అంతా వింటూ తన పనిలో తాను వున్నాడు చందూ. తొందరగా వసూలు చెయ్యాలి. ట్రైను లైను మీదికొచ్చింది తోచినవాళ్ళు యిస్తున్నారు. రెండు గుప్పిళ్ళు చిల్లరతో నిండిపోయాయి. అన్నీ అయిదు, పది పైసల బిళ్ళలే. సరిపోతుందో లేదో ?

ఇంతలో ఏదో రైలొచ్చింది. జనం దిగేరు వందలమంది దిగేరు. దిగుతూ 'ఏడుకొండలవాడా, వెంకటరమణా గోవిందా' అంటూ అరుస్తున్నారు. సామాన్లు దించు కొంటున్నారు. హడావిడిగా సర్దుకొంటు న్నారు. పిల్లల్ని చూసుకొంటున్నారు. కేక లేస్తున్నారు. నడుస్తున్నారు – రైలెక్కటానికి వరదలమంది కదుల్తున్నారు. అంతా జన సముద్రం. హడావిడి. గందరగోళం.

రెండుచేతుల్లో డబ్బులు పట్టుకొని తొందరగా నడుస్తున్నాడు చందూ కొంటరు వైపుకి. వచ్చేవాళ్ళూ, పోయే వాళ్ళూ అడ్డు వస్తున్నారు. తోసుకొని వెళ్తున్నాడు వుత్సాహంగా.

ఉన్నట్టుండి అతని భుజమ్మీద ఎవరిదో బలమైన చెయ్యి పడింది. వెనక్కిలాగింది. ఆగిపోయాడు.

"జేబుకొట్టి పారిపోతావురా దొంగ వెధవా?" అంటూ చాచి లెంపకాయ కొట్టేడతను. చందూ కళ్ళు బైర్లు కమ్మాయి. నోట్లోంచి మాట రాలేదు. మరోదెబ్బ తగిలింది. జనం చుట్టూ మూగారు పది చేతులు వచ్చాయి వంటిమీద చేతుల్లోంచి డబ్బులు కిందపడి పోయాయి. పైసలు దొర్లిపోయాయి చెల్లాచెదురుగా. పెదవి చిట్లి నెత్తురు కారుతోంది. చొక్కా చిరిగిపోయింది చుట్టూ చేరినవాళ్ళు తలోకమాట మాట్లాడతున్నారు.

"డబ్బెక్కడ దాచావు చెప్పరా దొంగ రాస్కెల్. ప్రాణం తీస్తాను." అంటున్నాడతను చొక్కా గుంజుతూ. చందూ కళ్ళలోంచి నీళ్ళు కారుతున్నాయి వొళ్ళు వొణికిపోతోంది.

"పలకవేంరా" అంటూ మరోటి అంటించాడతను.

"... నేను,... దొంగను కాదు సార్" అన్నాడు చందూ ఏడుపుని బలవంతంగా ఆపుకొంటూ– అతని చూపంతా నేలమీద చెల్లాచెదురుగా పడిపోయిన డబ్బు పైనే వుంది.

"దొంగని. కాకపోతే దొరవిరా నువ్వు, దొంగ లం..." చెయ్యెత్తాడు విసురుగా

అప్పటికి రైల్వే పోర్టర్లు నలుగురొచ్చారక్కడికి. దెబ్బలు తింటున్నది చందూ! జనాన్ని తోసుకు ముందుకు వచ్చారు.

"ఏం జరిగిందయ్యా. వాణ్ణెందుకు కొట్టేస్తున్నారు?" అడిగేరు అడ్డం వెళ్ళి.

"నా జేబు కొట్టాడు. ఆయి దొంగలు" అన్నాడు ఆక్రోశిస్తూ.

"వీడా? ఎవరివయ్యా నువ్వు ఎక్కడో పోగొట్టుకొని యిక్కడికొచ్చి వీణ్ణి కొడ్తున్నావు; భలే మొనగాడివే. ఇక్కడుండే పిల్లగాడు .. ఏందిరా చందూ. యీ డబ్బులేంది. దెబ్బలు తినటమేంది ? వెళ్ళు. వెళ్ళు." అంటూ జనం బారినుండి రక్షించేరు.

"వీళ్ళూ, ఆ దొంగ ముండాకొడుకూ– అందరూ ఒకటే..." అంటున్నారు జనం.


కళ్ళనీళ్ళు తుడుచుకొని, బాధ పెట్టి

పెదవిని లెక్క చేయకుండా, కిందపడిన డబ్బులు త్వరత్వరగా ఏరుకోటంలో నిమగ్నమవుతున్నాడు. ఎవరో కొట్టిన దెబ్బలు, ఇట్టిన తిట్లు, చేసిన అవమానం వాణ్ని బాధించటంలేదు- డబ్బులు తీసి కెళ్ళి, టిక్కెట్టు కొని అవ్వని రైలెక్కించాలి. ఆలస్యం లేదు. ఆ తొందరలో మిగతా వేమి అతని మనస్సు కెక్కటం లేదు. కొన్ని డబ్బులు జారిపోయాయి. కొన్నిటి నెవరో తీసుకొన్నారు. తొందర తొందరగా చేతికి దొరికిన వాటిని తీసుకొని జనాన్ని తోసుకొంటూ పరిగెత్తాడు అవ్వవున్న చోటికి. ఆమె లేచి నిలబడి వుంది.

"బాబూ... ఆ రైలు నెల్లూరు వెళ్తుందా?" అనడుగుతోంది పక్కనున్న వాళ్ళని. అవునంటున్నారు వాళ్ళు.

"పాపం. ఆ పిల్లవాడెక్కడికెళ్ళాడో" అంటూ గొణుక్కుంటోంది. రైలు తప్పిపోతుందేమోనని ఆదుర్దా పడుతోంది.

డబ్బులు లెక్క పెట్టాడు చందూ. నెల్లూరు చార్జీకి రూపాయిన్నర తరుగు



అవిద్యాప్యుపకారాయ

అవిద్య అంటే మాయ. ఈ ప్రపంచమంతా మాయ అనీ, అందులో పడకుండా తప్పించుకొనుటకు కర్మ రాహిత్యమే తగిన ఉపాయమనీ విజ్ఞులు చెప్తారు. కర్మలు కూడా మానవునికి ఉపకారం చేస్తాయనీ, మాయతో సంబంధం ఉన్నప్పటికీ వాటిని విడువకూడదనీ పయి ఆర్యోక్తికి అభిప్రాయం. అందువల్లనే వర్ణాశ్రమ ధర్మాలు ఏర్పడ్డాయి. చదువు పూర్తి అయాక గృహస్థాశ్రమం స్వీకరించవలసినదే! లేకపోతే ఎన్నో అనర్థాలు కలుగుతాయి.

విజ్ఞుడైన రుచి అనే ముని ముక్తిమార్గం అన్వేషిస్తూ కర్మ బంధాలనుండి తప్పించుకొనుటకు వివాహం మానివేసి తీవ్రంగా తపస్సుచేయ పూనుకున్నాడు. తపస్సమాధిలో ఎన్నో యేండ్లు గడిచిపోయాయి. ముసలితనంకూడా వచ్చింది. అప్పుడతని పితృదేవతలు ప్రత్యక్షమై "నాయనా! నీవు వివాహం చేసుకోకుండా తపస్సులో మునిగిపోవడం ధర్మం కాదు. గృహస్థాశ్రమం స్వీకరిస్తే పితృఋణం నుంచి విముక్తుడవు కాగలవు భోగాలతో పాటు ముక్తికూడా దానివల్లనే లభిస్తుంది విహిత ధర్మాలను, కర్మలను విడువకూడదు. ఇకనైనా వివాహంచేసుకో. పుత్ర సంతానం పొందు. పుత్రులు లేకుండా మరణిస్తే నీకు అధోగతి తప్పదు. నీ పితరులకు పతనమున్నూ తప్పదు; నీవు వివాహంచేసుకుంటే మాకు ఎంతో తృప్తి కలుగుతుంది" అని బోధించారు. అప్పుడు రుచి "కర్మమార్గం అవిద్యారూపమైనదని వేదాలే ఘోషిస్తున్నాయి. అట్టి అవిద్యలో మీరు నన్నెందుకు ప్రవేశపెడతారు?" అని ప్రశ్నించాడు.

అంత పితృ దేవతలు "నాయనా! కర్మ అవిద్యారూపమనుట సత్యమే: విద్యను పొందడానికి ఆ విద్య కారణం. పైకిపోయేమెట్టు వంటిది. విహిత కర్మలను ఆచరించకపోవడం మహాపాపం. దానివల్ల ముక్తి కలుగదు. అనాశక్తితో చేసిన కర్మవల్ల బంధం కలుగదు. అవిద్య ఉచిత ప్రయోగంవల్ల ఉపకారాన్నే కలిగిస్తుంది. చూడు – విషం ప్రాణాన్ని హరించేదే! పోతున్న ప్రాణాలను నిలపడానికిన్నీ ఆ విషమే ఉపయోగిస్తుంది. తగిన రీతిని వాడుకొనడంలో ఉంది, ప్రయోజనం. మన ప్రాధారమైన జలాన్నిచ్చేవాపీ కూపతటాక నదుల్లో బలవంతాన దూకితే ప్రాణాలు పోతాయి. అది వాటి తప్పా? విహిత కర్మలు అవిద్యకు చెందినవైనా, వాటిని ఆచరించవలసిందే! గృహస్థాశ్రమం కాదని బ్రహ్మచర్యం నుంచి కప్పదాటు వెయ్యడం ఏంత మాత్రం ఉచితమైనది కాదు. నీవు వివాహం చేసుకుని, సంతానం పొందకపోతే నీతోపాటు మాకున్నూ అధోగతి కలుగుతుంది" అని వివరంగా తెలియజేశారు.

తర్వాత రుచి వారి మాట ప్రకారం మాలిని అనే కన్యను వివాహమాడి రౌచ్యుడనే పుత్రుని పొంది పితృఋణ విముక్తుడైనాడు. ఆ రౌచ్యుడే ఒక మన్వంతరానికి అధిపతి అయాడు.

పడింది. ఇంకెవర్నీ అడిగే టైం లేదు. గార్డు విజిల్ వేస్తున్నాడు. రైలు కదలటానికి సిద్ధంగా వుంది.

ఎలా ? ఎలా ?

"అవ్వా...అవ్వా-రా. రైలెక్కిస్తాను." చెయ్యి పట్టుకొన్నాడు.

"మా నాయనే వచ్చావా. ఇంతసేపూ ఎక్కడికెళ్ళావోనని తోచకుండా వున్నది. టిక్కెట్టు తెచ్చావా... పద..." అంటూ ఆనందంతో, అదుర్దాతో కిర్రుబిక్కిరై పోతోంది. చందూ వెంట త్వర త్వర గా నడిచింది.

నేరుగా గార్డుపెట్టెదగ్గరికి తీసుకెళ్ళి, చెయ్యి పట్టుకొని రైలెక్కించాడు. గార్డు వచ్చి ఏమిట్రాయిది. ఎవరీముసల్ది?

కరుణ

"దించెయ్ దించెయ్" అన్నాడు పచ్చజెండా వూపుతూ.


"సార్ నెల్లూరట సార్. వాళ్ళ వాళ్ళు వదిలేసి వెళ్ళిపోయారు పాపం. డబ్బులు లేకపోతే నేనే ప్యాసింజర్ల దగ్గర అడుక్కొని తెచ్చాను సార్..." అన్నాడు ప్రాధేయపడుతూ. అప్పుడు గుర్తుకొచ్చింది గార్డ్ కి, అయిదు నిమిషాల క్రితం చూసిన సంఘటన – చందూకి జరిగిన అవమానం. అవ్వకోసం వసూలుచేసిన డబ్బులు ప్లాట్ ఫారమ్మీద చెల్లాచెదురుగా పడిపోవటం– నిస్సహాయంగా తన్నులుతింటుంటే పోర్టర్లు వచ్చి రక్షించటం...

"సార్, ఇంకా రూపాయన్నర తరుగు పడిందిసార్. మీరు ధర్మంచేసి ఈ అవ్వని నెల్లూరులో దించండి సార్." అన్నాడు కళ్ళలో నీళ్ళు నింపుకొని. రెండు గుప్పెళ్ళ డబ్బులు గార్డ్ కాళ్ళదగ్గర కుప్పగాపోసేడు, కరుణాపూరితమైనకళ్ళతో జాలిగా చూసేడు, స్థాణువైపోయాడు గార్డు. అతని చేతిలో పచ్చజెండా నిశ్చలంగా వుండిపోయింది.

వినబడీవినబడకుండా గొణుగుతో ఆశీర్వదిస్తోంది అవ్వ. "నూరేళ్ళు బ్రతకరా తండ్రీ..." అంటోంది. కళ్ళు కృతజ్ఞతతో నిండిపోయాయి.

ఖేదమోదాల కలితమైన వేదాంతిలా సాగిపోయింది రైలు. కళ్లనిండా ఆనంద భాష్పాలతో నిలబడిపోయాడు చందూ.

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna.


ప్రపంచమంతా మీదే!
అవును! 'విపుల' చేతిలో ఉంటే మీరు ఏ తీరాన ఉన్నా సరే మలయమారుత సౌరభాల్ని ఆస్వాదిస్తూనే సునాయాసంగా అన్ని తీరాల్నీ చుట్టి రాగలరు. తీరాల్ని దాటి దేశాల ఎల్లల్ని అధిగమించి అక్కడి ప్రజలను అత్యంత సన్నిహితంగా దర్శించి రాగలరు. కాలు కదుపనవసరం లేకుండానే మీ చేత ప్రపంచ ప్రదక్షిణం చేయిస్తుంది 'విపుల' మాస పత్రిక.
ఈ అవకాశాన్ని తెలుగు పాఠకులకు మాత్రమే అందుబాటులోకి తెచ్చిన వివిధ భాషల విశిష్ట కథల వేదిక 'విపుల'. అందరికీ అందుబాటులో కేవలం 125 పైసలకే రంగుల ఆఫ్‌సెట్ ముద్రణలో 132 పేజీలతో వెలువడుతోంది 'విపుల'.
కథలు గాక అదనంగా ఎన్నో కార్టూన్లు, జోకులు విచిత్ర విశ్వవిజ్ఞానం కూడా అందించే 'విపుల' తెలుగు పాఠకులకు ఒక అపూర్వ కానుక.
విపుల
విశ్వకథావిపంచి

Regd. No. H/VJ-41 ANDHRA SACHITRA VARA PATRIKA

